APTEL/2008/28200

## బతుకమ్మ కుంటను పరిశీలించిన హైడ్రా కమిషనర్

అంబర్ పేట : అంబర్ పేట నియోజక వర్గం పరిధిలోని బతుకమ్మ కుంట ను హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఈరోజు సందర్శించారు. మహిళలు బతుకమ్మ ఆడుకునేలా కుంట ను పునరుద్ధరించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి. హనుమంతరావు కమిషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే ఐదు ఎకరాలు ఉన్న బతుకమ్మ కుంట ఆక్రమణలకు గురై రెండు ఎకరాలు మిగిలిందని చెప్పారు. కబ్జాకు గురైన బతుకమ్మ కుంట ను పరిరక్షించాలని ఆయన కు చెప్పారు. ఆక్రమణలో ఉన్న ఇండ్లకు ఎలాంటి నష్టం జరగకుండా కేవలం పుంతను పరిరక్షించి వచ్చే దసరా నాటికి మహిళలు బతుకమ్మ ఆడేలా చర్యలు తీసుకోవాలని రంగనాథ్ ను కోరారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ మొదట బతుకమ్మ కుంట స్థలాన్ని సర్వే చేయించి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.




# తెలంగాణ ఫోకస్

తెలుగు దినపత్రిక

ప్రజల తెలంగాణ ప్రతిబింబం


## ఏసీబీ అధికారులకే చుక్కలు చూపించిన స్ఫూర్తి రెడ్డి

హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లా మణికొండ జల మండలి మేనేజర్ స్ఫూర్తి రెడ్డి ఏసీబీ అధికారులకు చుక్కలు చూపించారు. కొత్త నల్లా కనెక్షన్ కోసం రూ. 30 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ ఈమెను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. అయితే విచారణ కోసం తాను ఉంటున్న ఇల్లు అడ్రస్ చెప్పకుండా రెండు గంటల పాటు ఏసీబీ అధికారులను తప్పుదోవపట్టించారు స్ఫూర్తి రెడ్డి. చివరకు సరైన అడ్రస్ చెప్పడంతో పుప్పాల గూడలో ఆమె ఇంట్లో అవినీతి నిరోధక శాఖ అధికారుల సోదాలు చేస్తున్నారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సివరేజ్ బోర్డు డివిజన్-18 మణికొండ మేనేజర్‌గా స్ఫూర్తిరెడ్డి విధులు నిర్వహిస్తున్నారు. అయితే మణికొండ మున్సిపాలిటీ నెక్నాంపూర్ వెంకటేశ్వర కాలనీకి చెందిన బొమ్మ ఉపేంద్రనాథ్‌రెడ్డి కొత్తగా నిర్మించుకున్న భవనానికి కొత్త నీటి కనెక్షన్‌లు తీసుకునేందుకు అధికారులను కలిశాడు.


సంపుటి: 16 సంచిక : 99 కరీంనగర్ గురువారం, ఆగష్టు 22, 2024 ఎడిటర్ : బోనగిరి నర్సింగ్ పేజీలు : 8 రూ. 2 రూపాయిలు


# ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం భూ సేకరణకు ఆదేశాలు

## అలైన్మెంట్లో మార్పులకు రేవంత్ రెడ్డి సూచన




హైదరాబాద్, ఆగస్టు 21 : రీజినల్ రింగు రోడ్డు పనుల్లో పురోగతిపై కలెక్టర్లు ఏం చేస్తున్నారు, రోజువారీ సమీక్ష చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. భూ సేకరణ, ఇతర విషయాలపై ఎప్పటికప్పుడు అప్డేట్ సమాచారం తనకు అందజేయాలని రేవంత్ సూచించారు. ఆర్ఆర్ఆర్ ప్రగతిపై రాష్ట్ర సచివాలయంలో రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో భూ సేకరణ, పనులకు సంబంధించిన వివరాలను సీఎంకు అధికారులు తెలిపారు. భూ సేకరణ వేగం పెరగాలని, ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలోని విషయంలో రోజు వారీగా ఏం చేశారు, ఏం పురోగతి సాధించారో ప్రతి రోజు సాయంత్రానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలపాలని ఆదేశించారు. దక్షిణ భాగంలో భూ సేకరణ ప్రక్రియ ప్రారంభం, ఇతర విషయాలపై సైతం కలెక్టర్లు ప్రతి రోజు సీఎస్ కు వివరాలు అందజేయాలన్నారు. భూ సేకరణ పారదర్శకంగా జరగాలన్నారు. సీఎస్తో పాటు మౌలిక వసతులు, ప్రాజెక్టుల సలహాదారు శ్రీనివాసరాజు, సీఎం ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, సంబంధిత జిల్లాల కలెక్టర్లు, ఆర్ అండ్ బీ ఉన్నతాధికారులతో వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేయాలన్నారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర, దక్షిణ భాగాలపై ఎప్పటికప్పుడు పనుల పురోగతిని అందులో అప్డేట్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఒక సమీక్షకు తరువాతి సమీక్ష సమావేశానికి మధ్య కాలంలో పనుల్లో పురోగతి తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం సంగారెడ్డి- ఆమన్గల్- షాద్ నగర్- చౌటుప్పల్ (మొత్తం 189.20 కి.మీ.) మార్గానికి సంబంధించి భూ సేకరణ ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి కలెక్టర్లు, అధికారులను ఆదేశించారు. ఉత్తర భాగంలో ఇప్పటికే భూ సేకరణ చాలా వరకు పూర్తయిందన్నారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగంలో రోడ్డు విషయంలో ఏవైనా సాంకేతిక, ఇతర సమస్యలుంటే కేంద్రంతో చర్చించి, పనుల విషయంలో ముందుకు సాగాలని రేవంత్ సూచించారు. ఆర్ఆర్ఆర్ మొత్తం మ్యాప్ను గూగుల్ మ్యాప్ లో సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం ప్రతిపాదిత అలైన్మెంట్లో కొన్ని మార్పులు చేయాలని సూచించారు. భవిష్యత్ అవసరాలే ప్రాతిపదికగా అలైన్మెంట్ ఉండాలన్నారు. తాను సూచించిన మార్పులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో పర్యటించి సమగ్ర నివేదిక రూపొందించి, అందజేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఫ్యూచర్ సిటీకి సంబంధించి రేడియల్ రోడ్ల నిర్మాణంపైనా అధికారులకు రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. రహదారుల నిర్మాణానికి ముందే ఎక్కడెక్కడ అవి ప్రధాన రోడ్లకు అనుసంధానం కావాల్నారు. సిగ్నల్, ఇతర సమస్యలు లేకుండా సాఫీగా ప్రయాణం సాగేలా నిర్మాణాలు ఉండాలని సూచించారు. రేడియల్ రోడ్లు, ఓఆర్ఆర్ , ఆర్ఆర్ఆర్ ల అనుసంధానానికి అనువుగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఫ్యూచర్ సిటీలో ఏర్పాటుకానున్న పరిశ్రమలు, సంస్థలకు ఉపయోగపడేలా చూడాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ఆర్ అండ్ బీ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన, సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం పాల్గొన్నారు.

# ఫాం హౌస్ రాజకీయాలు..



హైదరాబాద్, ఆగస్టు 21 : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులకు ఫాం ఫౌస్‌లు ఉన్నాయని, తనకు ఏ ఫాం హౌస్ లేదని మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. స్నేహితుడి ఫాం హౌస్ లీజుకు తీసుకుని నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెప్పారు. తెలంగాణలో నిబంధనలు పాటించకుండా కట్టిన ఫాం హౌస్ లపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. ఈ క్రమంలో తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తన పేరు మీద ఏ ఫాం హౌస్ లేదని, తనకు అసలు ఫాం హౌస్ లేదని క్లారిటీ ఇచ్చారు.తన స్నేహితుడి వద్ద లీజుకు తీసుకున్న ఫాం హౌస్ నిర్వహిస్తున్నట్లు కేటీఆర్ చెప్పారు. ఒకవేళ ఆ ఫాం హౌస్ కనుక ఈబఒ, ఃబీటటవతీ జీనీనివ లో ఉన్నట్లయితే ఫ్రెండ్ కు చెప్పి, ప్రభుత్వం తీసుకునే చర్యలకు సహకరించాలని కోరతానన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహా పలువురు కాంగ్రెస్ నేతలకు ఫాం హౌస్ లు ఉన్నాయని కేటీఆర్ ఆరోపించారు. కేవీపీ, మహేందర్ రెడ్డి సహా పలువురు కాంగ్రెస్ నేతలకు ఫాం హౌస్ లు ఉన్నాయని.. అవసరమైతే అవి ఎక్కడ ఉన్నాయో చూపిస్తాయన్నారు. జన్వాడతో ఇతర ఫాం హౌస్ లపై అక్కడే కూర్చుని అన్ని వివరాలు పరిశీలించి, చర్యలు తీసుకుందామా అంటూ సవాల్ విసిరారు.జన్వాడ ఫామ్ హౌస్‌ను హైడ్రా కూల్చివేస్తుందనే కథనాలపై కేటీఆర్ స్పందించారు. తన స్నేహితుడికి ఓ ఫాం హౌస్ ఉంటే తాను ఏడెనిమిదేళ్ల లీజుకు తీసుకున్నట్లు వెల్లడించారు. ఆ ఫాం హౌస్ బఫర్ జోన్‌లో ఉంటే కనుక తాను స్వయంగా వెళ్లి తన మిత్రుడితో మాట్లాడి... దగ్గర ఉండి మరీ కూలగొట్టించి వస్తానని కేటీఆర్ స్పష్టం చేశారు. అయితే అందరికీ ఒకే న్యాయం ఉండాలని, ఆ ఫామ్ హౌస్ కూల్చివేసిన తర్వాత.. నేరుగా వచ్చి మంత్రులు, కాంగ్రెస్ నేతలు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలో కట్టిన నిర్మాణాలను కూడా కూల్చివేయాలని ఛాలెంజ్ చేశారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సుఖేందర్ రెడ్డి, మధుయాష్కీ, కేవీపీ రామచంద్రరావు, పట్నం మహేందర్ రెడ్డిలకు సంబంధించిన నిర్మాణాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయని ఆరోపించారు. అక్రమ నిర్మాణాలపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటే తమకు ఏ ఇబ్బంది లేదన్నారు. పలువురు కాంగ్రెస్ నేతల ఫాం హౌస్ లు నిబంధనలకు విరుద్ధంగా ఎఫ్‌టీఎల్ పరిధిలోనే ఉన్నాయని.. తెలంగాణ ప్రభుత్వం వాటిని కూల్చివేయాలని డిమాండ్ చేశారు.

# విదేశీ పర్యటనకు ప్రధాని మోదీ

## పోలాండ్, ఉక్రెయిన్‌లో మూడు రోజుల పర్యటన!



న్యూఢిల్లీ, ఆగస్టు 21 : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనకు సిద్ధమవుతున్నారు. పోలాండ్, ఉక్రెయిన్ దేశాల్లో పర్యటించనున్నారు. బుధ, గురువారాల్లో పోలాండ్‌లో ప్రధాని బస చేయనున్నారు. భారత్, పోలాండ్ మధ్య దౌత్య సంబంధాలకు 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రధాని ఈ పర్యటనకు వెళుతున్నారు. మధ్య ఐరోపాలో భారత్ కు కీలక ఆర్థిక భాగస్వామిగా పోలాండ్ ఉంది. ఇరు దేశాల భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు పోలాండ్ అధ్యక్షుడు, ప్రధానులతో మోదీ సమావేశం కాబోతున్నారు. అనంతరం పోలాండ్‌లో ఉన్న ప్రవాస భారతీయులను ప్రధాని కలవబోతున్నారు. వారితో కలిసి ఓ సమావేశంలో పాల్గొనబోతున్నారు. కాగా, భారత ప్రధాని పోలాండ్‌లో పర్యటిస్తుండడం గత 45 ఏళ్లలో ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు, స్వేచ్ఛా వాణిజ్యం గురించి చర్చలు జరగబోతున్నట్టు తెలుస్తోంది. రెండు రోజుల పోలాండ్ పర్యటన అనంతరం 23వ తేదీన మోదీ ఉక్రెయిన్ వెళ్లబోతున్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్స్కీ ఆహ్వానం మేరకు ప్రధాని అక్కడకు వెళ్లనున్నారు. ఉక్రెయిన్‌లో పర్యటిస్తున్న తొలి భారత ప్రధాని మోదీ కావడం గమనార్హం. భారత్- ఉక్రెయిన్ ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతం చేసే దిశగా ప్రధాని పర్యటన ఉండబోతోంది. రెండేళ్లుగా కొనసాగుతున్న ఉక్రెయిన్ వివాదానికి శాంతియుత పరిష్కారంపై ఆలోచనలు పంచుకునే అవకాశం కోసం తాను ఎదురుచూస్తున్నానని ఈ సందర్భంగా ప్రధాని పేర్కొన్నారు. ఉక్రెయిన్ లో శాంతి, స్థిరత్వం త్వరగా తిరిగి రావాలని ఆశించారు. తన విదేశీ పర్యటన రెండు దేశాలతో విస్తృతమైన పరిచయాలకు ఉపయోగపడుతుందని, రాబోయే సంవత్సరాల్లో బలమైన మరింత శక్తివంతమైన సంబంధాలు నెలకొల్పడానికి సహాయపడుతుందని విశ్వసిస్తున్నా అని ప్రధాని ఓ ప్రకటన విడుదల చేశారు.

# మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ఇందిరా మహిళా శక్తి


## 165 మహిళా సంఘాలకు 20.67 కోట్ల బ్యాంక్ లింకెజ్ యూనిట్ల పంపిణీ

## 13.95 కోట్లతో 7 ప్యాకేజీలలో అభివృద్ధి పనులు



మంథని : మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం రూపొందించిందని, మహిళలు వ్యాపారాలలో రాణించి గొప్పగా ఎదగాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆకాంక్షించారు. బుధవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథనిలోనే అభివృద్ధి పనుల శంకుస్థాపన, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు 24 లక్షల 50 వేల రూపాయలతో మంథని పట్టణంలో పారిశుధ్య నిర్వహణకు కొనుగోలు చేసిన 3 స్వచ్ఛ ఆటో లను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ అభివృద్ధిలో మంథని పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. టి.యూ.ఎఫ్.ఐ.డి.సి క్రింద 13 కోట్ల 95 లక్షల రూపాయలతో 7 ప్యాకేజీలలో మంథని పట్టణంలోని ప్రతి వార్డుకు సిసి రోడ్లు, సిసి డ్రైయిన్లు కల్పించేలా శంకుస్థాపన చేసుకున్నామని, ఈ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. మంథని పట్టణంలో నూతన పురపాలక భవనం, సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం మొదలగు అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు దిశగా ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు గృహావసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ వంటి పలు పథకాలను అమలు చేశామని తెలిపారు.మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం రూపొందించిందని, వచ్చే 5 సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల బ్యాంకు రుణాలు అందజేసి మహిళలచే వివిధ వ్యాపార వాణిజ్య యూనిట్ల స్థాపనకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో పావుల వడ్డీ పథకాన్ని ప్రారంభించి స్వ శక్తి మహిళా సంఘాల సభ్యులను లక్షాధికారులను చేశామని మంత్రి గుర్తు చేశారు. మహిళలచే 12 రకాల వాణిజ్య వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు అవకాశాలు గుర్తించామని, మార్కెట్ లో డిమాండ్ ప్రకారం వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.మంథని ప్రాంతంలో 40 లక్షల వ్యయంతో 25 మహిళా సంఘాలచే మైక్రో ఎంటర్ప్రైజెస్ ఏర్పాటు చేశామని అన్నారు.

# జార్ఖండ్‌లో మరో సంచలనం - చంపాయ్ సోరెన్ కొత్త పార్టీ..?



జార్ఖండ్ : జార్ఖండ్ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, జార్ఖండ్ ముక్తి మోర్చా సీనియర్ నాయకుడు చంపాయ్ సోరెన్ ఢిల్లీ నుండి సెరైకెలాలోని తన ఇంటికి చేరుకున్నారు. గత కొద్ది రోజులుగా ఆయన జేఎంఎంను వీడి భారతీయ జనతా పార్టీలో చేరబోతున్నట్లు విపరీతమైన ప్రచారం జరిగింది. ఈ కారణంగానే ఆయన ఢిల్లీకి వెళ్లారని.. ఆయన వెంట పలువురు ఎమ్మెల్యేలు సైతం ఢిల్లీకి వెళ్లారనే ప్రచారం సాగింది. ఈ క్రమంలో జార్ఖండ్ ప్రభుత్వంలో చీలిక ఏర్పడే అవకాశం ఉందని అంతా అంచనా వేశారు. కానీ ఢిల్లీ నుంచి తిరిగొచ్చిన చంపాయ్ మాత్రం సమాధానం డిఫరెంట్‌గా చెప్పారు. తన మనవడి కళ్లద్దాలు బాగు చేయించడానికి ఢిల్లీ వెళ్లానని మీడియా ప్రతినిధులకు బదులిచ్చారు. దీంతో అంతా అవక్కాయ్యారు. వాస్తవానికి జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికలకు మరికొన్ని నెలలు మాత్రమే సమయం ఉంది. దీంతో అక్కడి రాజకీయ పరిణామాలు వేగంగా మారిపోతున్నాయి. భూకుంభకోణంలో హేమంత్ సోరెన్ అరెస్ట్ అవగా ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన చంపాయ్ సోరెన్.. ఇప్పుడు ఆ పదవిని వదులుకోవాల్సి వచ్చింది. హేమంత్‌కు బెయిల్ రావడం, తిరిగి ఆయన ముఖ్యమంత్రి అవడంతో చంపాయ్ సోరెన్, ఆయన అనుచర ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారట. ఈ క్రమంలోనే.. తాజాగా చంపాయ్ సోరెన్ తన ఎక్స్ ప్రొఫైల్ నుంచి జేఎంఎం పేరును తొలగించడం.. ఆ వెంటనే ఢిల్లీకి వెళ్లడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. చంపాయ్ సోరెన్ బీజేపీలో చేరడం దాదాపు ఖాయం అని అంతా భావించారు. కానీ, ఈ విషయంలో చంపాయ్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదట. వ్యక్తిగత పనుల కోసం తాను ఢిల్లీకి వెళ్లానని చంపాయ్ చెప్పుకొచ్చారు. తన కూతురు, మనవడు ఢిల్లీలో ఉన్నారని.. వారి కోసమే ఢిల్లీకి వెళ్లానన్నారు. అంతేకాదు.. మనవడి కళ్లద్దాలు పగిలిపోయాయని.. వాటిని బాగు చేయించేందుకు ఢిల్లీ వెళ్లానని కూడా చెప్పుకొచ్చాడు. ఈ మాటే ఇప్పుడు మరింత అనుమానాలను రేకెత్తిస్తోంది. కళ్లద్దాలు బాగుచేయించేందుకు ఢిల్లీకి వెళ్లారా? అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తాను చాలా అవమానాలు భరించానని చెప్పిన చంపాయ్.. ఇప్పుడు జేఎంఎంలోనే కొనసాగుతారా? లేక బీజేపీలో చేరుతారా? అనేది సస్పెన్స్‌గా మారింది.

## శ్రీభక్తరామదాసు ఆడిటోరియాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి

# నేలకొండపల్లిని టూరిజం ప్లేస్‌గా అభివృద్ధి పరుస్తాం

ఖమ్మం : భక్త రామదాస ధ్యాన మందిర ఆడిటోరియాన్ని ప్రారంభించడం నాకు ఎంతో సంతోషంగా ఉందని రెవిన్యూ,గృహ నిర్మాణ ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో మూడు కోట్ల వ్యయంతో నిర్మించిన భక్త రామదాసు ధ్యాన మందిరంలోని ఆడిటోరియాన్ని ఆయన ప్రారంభించారు.ముందుగా మంత్రికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.ధ్యాన మందిరంలో ప్రత్యేక పూజలు అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. భక్తరామదాసు ఇక్కడే జన్మించారనీ ఆయన జన్మస్థలాన్ని యావత్ ప్రపంచానికి తెలియజేయాలన్నారు.నా చేతుల మీదుగా ఆడిటోరియం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు.మూడు కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టామన్నారు.ఇందులో ఉంటే ప్రశాంతత కనిపిస్తుందనీ ఇక్కడే ఉన్న బౌద్ధ స్థూపాన్ని పరిశీలించామన్నారు. నేలకొండపల్లిలోని బౌద్ధ స్థూపం ప్రపంచంలో మూడో అత్యంత పెద్దదన్నారు.నేలకొండపల్లిని టూరిజం ప్లేస్ గా అభివృద్ధి చేయాలన్నదే మా లక్ష్యమన్నారు.ప్రజలకు భక్తరామదాసు గురించి తెలియాలనే కోణంలో ధ్యాన మందిరాన్ని ఎలా అభివృద్ధి చేయాలో నిపుణులతో చర్చిస్తామన్నారు.భక్తరామదాసు ప్రజల శ్రేయస్సు కోసం పని చేశారని,మార్పు రావాలని తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నామన్నారు. రాములావారి కోసం భక్తరామదాసు ఎన్ని ఇబ్బందులు పడ్డాడో తెలుసు,తెలంగాణ రాష్ట్రంలో ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఇందిరమ్మ రాజ్యం పేదోళ్ల రాజ్యం అవుతుందన్నారు. భక్తరామదాసు ఈ ప్రభుత్వానికి ఆదర్శమన్నారు.

# తెలంగాణ నుండి ఫోకస్

తెలుగు దినపత్రిక

గురువారం, ఆగష్టు 22, 2024


## చట్టాలు మారితేనే న్యాయం

గతంలో నిర్భయ హత్యాచారం కేసు, మొన్నటికి మొన్న నాలుగేళ్ల చిన్నారిపై లైంగిక దాడి కేసు నుండి ఇపుడు హాస్పిటల్లో ఏకంగా ఒక ట్రెయినీ డాక్టర్‌పై ఘోర హత్యాచారం.. వరుసగా ఈ దారుణ ఘటనలు వింటుంటే ఒళ్ళు జలదరిస్తోంది. 2012 నుంచి అత్యాచారం కేసులు పెరుగుతున్నాయే గానీ, వాటి సంఖ్య తగ్గడంలేదు. ఈ అత్యాచారాలకు ముగింపు ఎప్పుడో .. ఎవరూ చెప్పలేకపోతున్నారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు మాత్రం ర్యాలీలు తీయడం, కొవ్వొత్తులు వెలిగించడం. అవి అరిపోయాక ఆ సంఘటన మరిచిపోవడం అలవాటు అయిపొయింది అందరికీ. కానీ రేపటి రోజు ఆ చిన్నారి స్థానంలో గానీ, నిర్భయ స్థానంలో గానీ మన పిల్లల్ని చూసే పరిస్థితి రాకూడదంటే సమాజంలో ఎటువంటి మార్పులు తీసుకు రావాలి అని ఆలోచించే సమయం ఇది.!అసలు లైంగికదాడి, హత్యాచారం వంటి దారుణ ఘటనలు జరగడానికి కారణాలు ఏంటో తెలుసుకుని వాటికి పరిష్కారం తెలుసుకుంటే సమాజంలో మార్పులు చూడవచ్చు. ఈ మధ్య కాలంలో టీవీల్లో, సినిమాల్లో ప్రకటనల్లో ఎక్కడ చూసినా, విన్నా ఒక మాటే చెపుతున్నారు. అమ్మాయిలకి ఎలాంటి బట్టలు వేసుకోవాలో చెప్పేకన్న మీ అబ్బాయిలకు చదువుతో పాటు సంస్కారం నేర్పండి అంటున్నారు. దాంతోపాటు మహిళలపై, చిన్న పిల్లలపై లైంగిక దాడులను అరికట్టాలంటే కఠినమైన చట్టాలు, విద్య విధానంలో మార్పు తేవాలి. కుటుంబ విలువలు నేర్పాలి. మన దేశంలో పేదరికం, అక్షరాస్యత పూర్తిగా నిర్మూలించడం అసాధ్యం. చదువుకున్న వాడికైతే సంస్కారం నేర్పగలము కానీ చదువుకున్నప్పటికీ మనసులో తప్పుడు ఆలోచనలు పెట్టుకున్న వాడికి, నాగరికత, సమాజం పట్ల బాధ్యత, భయం లేని వారికి ఎవరు నేర్పుతారు?సమాజాన్ని బాగుపరచటంలో మీ వంతు సహాయం లేకపోయినా పర్వాలేదు కానీ సమాజంలో జరుగుతున్న సంఘటనలకు మీరు కారణం కాకూడదు. మన సమాజంలో చిన్నతనం నుంచి రకరకాల కారణంగా కుటుంబ విలువలు, మాట్లాడే పద్ధతి తెలియకుండా, మంచీ చెడూ తెలియకుండా పెరిగిన ఎంతో మంది ఈ సమాజంలో మన మధ్యలో తిరుగుతున్నారు. చదువుకున్నా కూడా చిన్నప్పటి నుంచి వాళ్లకు జరిగిన చేదు అనుభవాల వల్ల కొందరిలో మానసికోన్మాదపు వ్యక్తిత్వం వస్తుంది. అలాంటి వాళ్లకు చదువుతో పని లేదు. అమ్మాయిలు ఎదుటి వారిలో కోరికలను ప్రేరేపించే దుస్తులు వేసుకుంటేనే అత్యాచారాలు జరుగుతాయని గ్యారంటీ ఎక్కడుంది? కోల్‌కతా మెడికల్ కాలేజీలో ఆ ట్రెయినీ డాక్టర్ ఎలాంటి రెచ్చగొట్టే దుస్తులు వేసుకుందని ముష్కరులు అంత దారుణ కృత్యానికి ఒడిగట్టారు మూడేళ్ల పసిపాపలు, 70 ఏళ్ల ముదుసలులు ఎవరిని రెచ్చగొడుతున్నారని వారిమీద పడుతున్నట్లో మరి.ప్రస్తుతం వున్న విద్యా వ్యవస్థలో మార్పు రావాలి. మనోవిజ్ఞానం అనే అంశాన్ని ఒక సబ్జెక్టుగా గుర్తించాలి. చిన్నప్పటి నుండే ప్రతీ స్టూడెంట్ మానసిక పరిస్థితిని గుర్తించడం, వారిలో మార్పు తీసుకురావడానికి ప్రయత్నాలు చేయాలి. ఒక హత్య కానీ, లైంగిక దాడి కానీ చేసిన వ్యక్తిని మెంటల్ హాస్పిటల్‌లో వుంచి కేస్ స్టడీ చేసి, తన మానసిక పరిస్థితికి కారణాలు కనుక్కుని ఆపై అతగాడికి జాప్యం లేకుండా కఠిన శిక్ష విధించాలి. అయితే కఠిన చట్టాలు విధించినంత మాత్రాన తప్పు చేయరనీ, లైంగిక దాడులు ఆగిపోతాయని అనుకోలేం. ఈ ఘటనపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారు తీరును సుప్రీం ధర్మాసనం తీవ్రంగా ఖండించింది. మెడికల్ ప్రిన్సిల్ తీరుపై కోర్టు అసహనం వ్యక్తం చేసింది. నేరాన్ని ఉదయాన్నే గుర్తించినట్లు తెలిసినా.. ప్రిన్సిపల్ ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని కోర్టు వ్యాఖ్యానించింది.ప్రిన్సిపల్ ప్రవర్తనపై అనుమాలు ఉన్నా.. అతడిని వెంటనే మరో కాలేజీకి ఎలా నియమించారని సీజేఐ జస్టిస్ డి.వై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ప్రశ్నించింది. ఇక ఎఫ్ఐఆర్ నమోదు కూడా ఆలస్యమైంది. మృతదేహాన్ని అంత్యక్రియలకు అప్పగించిన మూడు గంటల తర్వాత రాత్రి 11.45 గంటలకు ఎందుకు నమోదు చేయాల్సి వచ్చింది? ఆసుపత్రి అధికారులు, కోల్‌కతా పోలీసులు అప్పటిదాకా ఏం చేస్తున్నారు అంటూ ధర్మాసనం ప్రశ్నల వర్షం కురిపించింది.ఇక పలు మీడియా సంస్థల తీరుపై కూడా కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బాధితురాలి ఫొటో, పేరును ఎలా ప్రచురిస్తారంటూ ప్రశ్నించింది. అలాగే వ్యవస్థలో ఉన్న కొన్ని లోపలపై కూడా ధర్మాసం పలు కీలక ప్రశ్నలను సంధించింది. మహిళలు ఉద్యోగాలకు వెళ్లే పరిస్థితి లేకపోతే.. పనిచేసే ప్రదేశంలో భద్రత లేకపోతే వారికి మనం సమానత్వాన్ని నిరాకరిస్తున్నట్లేనని కోర్టు అభిప్రాయపడింది. ప్రస్తుత రోజుల్లో చాలా మంది యంగ్ డాక్టర్లు 36 గంటలు ఏకధాటిగా పనిచేస్తున్నారు. వారికి పని ప్రదేశంలో భద్రత కల్పించడం కోసం ఓ జాతీయ ప్రొటోకాల్‌ను రూపొందించడం అత్యవసరమని కోర్టు వెల్లడించింది. ఇందుకోసం వెంటే ఓ జాతీయ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇందులో హైదరాబాద్‌కు చెందిన ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నేషనల్ గ్యాస్ట్రాలజీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి, సర్జన్ వైస్ అడ్మిరల్ ఆరే సరిన్ తదితరులు సభ్యులుగా ఉంటారని ధర్మాసనం తెలిపింది. రెండు వారాల్లోపు మధ్యంతర నివేదిక సమర్పించాలని నేషనల్ టాస్క్‌ఫోర్స్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. మరోవైపు డాక్టర్ల విధుల బహిష్కరణతో చాలా మంది రోగులు ఇబ్బందిపడుతున్నారని, తక్షణమే తమ నిరసనలు విరమించాలని డాక్టర్లకు సుప్రీంకోర్టు విజ్ఞప్తి చేసింది. అనంతరం ఈ విచారణను సుప్రీంకోర్టు గురువారానికి వాయిదా వేసింది.దుబాయ్, అమెరికా లాంటి దేశాల్లో తప్పు చేయటానికి భయపడతారు కాబట్టి అక్కడ నేరాలు ఏవీ జరగవని చెప్పగలమా?మన దేశంలో మార్పు రావాలి అంటే చట్టాలు మారాలి, విద్యా వ్యవస్థ మారాలి. అందరికీ ఉచిత విద్య, అందరికీ క్రీడల్లో ఉచితంగా శిక్షణ ఇప్పిస్తే ఆరోగ్యమైన మనోవికాసంతో మన దేశం గర్వపడేలా ఒలింపిక్స్ లో గెలవగలుగుతారు. లేదా తప్పు దారుల్లో వెళ్లి ఇలాంటి హత్యాచారాలు చేస్తూనే వుంటారు. ఇలాంటి కేసు స్టడీలని మనోవిజ్ఞాన సబ్జెక్టులో చేర్చి ఒక ఉదాహరణగా చూపించాలి. ఎన్ని గవర్నమెంటులు మారినా ఇలాంటి మార్పులు చేయకపోతే, ఆ నేతలు సిగ్గుపడాల్సి ఉంది. ఇదంతా జరిగే వరకు అమ్మాయిలు కాస్త జాగ్రత్త. నలుగురితో కలిసి నడుద్దాం, ఒంటరి ప్రయాణాలు, ఒంటరిగా స్నికౌట్‌లు (లాంగ్ డ్రైవ్, నైట్ డ్రైవ్) చేసి తల్లితండ్రులకు కడుపు కోత మిగల్చకండి.

## కమీషన్ల కోసం కక్కుర్తి



మంచిర్యాల, ఆగస్టు 21: మంచిర్యాల జిల్లాలో ప్రైవేటు అంబులెన్స్ నిర్వాహకులు, డ్రైవర్ల ఆగడాలు రోజురోజుకూ మితిమీరి పోతున్నాయి. రోగుల ప్రాణాలు పోయినా సరే...తమ జేబులు నింపుకోవ డమే లక్ష్యంగా అందినకాడికి దండుకుంటున్నారు. జిల్లా కేంద్రంలో ఐదారుగురు ముఠాగా ఏర్పడి శవాల మీద పైసలేరుకునే స్థితికి చేరుకు న్నారు. రోగి దొరికితే చాలు రక్తం పీల్చే జలగల్లా నిలువు దోపిడీకి పాల్పడుతున్నారు. డాక్టర్ల సూచనలను పక్కనబెట్టి కరీంనగర్, హైద్రా బాద్ లాంటి దూర ప్రాంతాల్లోని తమకు తెలిసిన ఆస్పత్రులకు రోగులను తరలిస్తున్నారు. ట్రీట్‌మెంట్ మంచిగా ఉంటుందని నమ్మబలుకుతూ ఆస్పత్రుల వెంట తిప్పుతూ చివరికి ప్రాణాలు పోగొడుతున్నారు. అరగంట ముందుగా వచ్చి ఉంటే బతికేవాడన్న వైద్యుల మాటలు డ్రైవర్ల ఆగడాలకు అద్దం పడుతున్నాయి. జైపూర్ మండలం షెట్‌పల్లికి చెందిన ఓ యువకుడు కొద్ది రోజుల కింద రోడ్డు ప్రమాదంలో గాయపడగా, కొందరు అంబులెన్స్ డ్రైవర్లు కమీషన్ల కోసం ఆస్పత్రుల చుట్టూ తిప్పి కాలయాపన చేయడంతో బ్రెయిన్ డెడ్ అయి మృతి చెందిన సంఘటన జిల్లాలో సంచలనం సృష్టించింది. గ్రామానికి చెందిన రేవెల్లి శ్రీకాంత్ (35) మంచిర్యాలలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల 6న డ్యూటీ ముగించుకుని ఇంటికి వెళ్తూ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. తలకు బలమైన గాయం కావడంతో మంచిర్యాలలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించగా వైద్యులు కరీంనగర్‌లోని భద్రకాళికి ఆస్పత్రికి రెఫర్ చేశారు. అంబులెన్స్‌లో వెళ్తుండగా మార్గమధ్యలో ఐదుగురు డ్రైవర్లు అంబులెన్స్‌లో ఎక్కి పరిస్థితి సీరియస్‌గా ఉందని, అవయవదానం చేస్తే ఉపయోగకరంగా ఉంటుందంటూ కుటుంబ సభ్యులను ఒప్పించే ప్రయత్నం చేస్తూ కరీంనగర్‌లోని కెల్విన్ ఆస్పత్రికి తరలించేలా పట్టుబట్టారు. అక్కడ స్కానింగ్ లేకపోవడంతో మరో చోటుకు తరలించారు. దీంతో సమయాభావంతో శ్రీకాంత్ సీరియస్ పొజిషన్‌కు వెళ్లాడు. ఆస్పత్రి వైద్యులు హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్‌కు రెఫర్ చేశారు. యశోద హాస్పిటల్లో ట్రీట్మెంట్‌కు ఎక్కువ ఖర్చవుతుందని, కామినేని హాస్పిటల్లో తక్కువ ఖర్చుతో చేయిస్తామని చెప్పి అక్కడికి తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు రెండు రోజుల అనంతరం శ్రీకాంత్‌కు బ్రెయిన్ డెడ్ అయి మృతి చెందినట్లు ధ్రువీకరించారు. దీంతో అక్కడే అవయవదానం చేశారు. మంచిర్యాల వైద్యుల సూచన మేరకు కరీంనగర్‌లోని భద్రకాళి ఆస్పత్రికి తరలించి ఉంటే సకాలంలో చికిత్స అంది, బతికేవాడన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కేవలం కమీషన్ కోసం కరీంనగర్‌లో ఆస్పత్రుల చుట్టూ తిప్పడమేగాక హైద్రాబాద్ వరకు తరలించడంతో శ్రీకాంత్ కుటుంబ సభ్యులకు తీరని నష్టం వాటిల్లింది. ప్రైవేట్ హాస్పిటల్స్ ఇచ్చే కమీషన్లకు ఆశపడి రోగుల చావుకు కారణమైన పలు సంఘటనలు జిల్లా కేంద్రంలో ఉన్నాయి. అంబులెన్స్ డ్రైవర్లు, నిర్వాహకులు కమీషన్ల కోసం రోగులను తరలించే ఆనవాయితీ జిల్లాలో కొనసాగుతోంది. జిల్లా వ్యాప్తంగా 350 వరకు ప్రైవేటు అంబులెన్స్‌లు ఉండగా, ఒక్క జిల్లా కేంద్రంలోనే 110 ఉన్నాయి. వాటి ఓనర్లు, డ్రైవర్లు ప్రైవేటు ఆస్పత్రులతో సంబంధాలు ఏర్పాటు చేసుకొని కమీషన్ల దందా కొనసాగిస్తున్నారు. వైద్యులు రెఫర్ చేసిన చోటుకు కాకుండా రోగులను డ్రైవర్లు తమకు అనుకూలంగా ఉండే ఆస్పత్రులకు తరలిస్తూ రూ.30 వేల చొప్పున కమీషన్లు దండుకుంటున్నా రనే ప్రచారం జరుగుతోంది. రోగుల కుటుంబ సభ్యుల ఇష్టాయిష్టాలతో సంబంధం లేకుండా నేరుగా వారికి నచ్చిన ఆస్పత్రుల్లో జాయిన్ చేస్తూ అందినకాడికి దండుకుంటున్నారనే ప్రచారమూ ఉంది. శ్రీకాంత్ కుటుంబ సభ్యులను ఏమార్చిన అంబులెన్స్ డ్రైవర్ల ముఠాను రెండు రోజుల క్రితం పోలీసులు అరెస్టు చేశారు. ముఠా సభ్యులైన కిరణ్, నరేష్, శ్రావణ్ అలియాస్ నాని, సాయి, సాగర్‌లను మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు అరెస్టు చేశారు.

## పత్తాలేని ఫీజు రీయింబర్స్‌మెంట్



కరీంనగర్ : మూడేళ్ళుగా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలను విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆయా కళాశాలల యాజమాన్యాలు ఫీజు చెల్లించాలని విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నాయి. ప్రభుత్వం నుంచి ఫీజు నిధులు విడుదల కాగానే తిరిగి డబ్బు వాపసు ఇస్తామని అంటున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. జిల్లాలో 2021-22 నుంచి 2023-24 వరకు మూడు సంవత్సరాల్లో 171.13 కోట్ల రూపాయల బకాయిలు పేరుకుపోయాయి. బీసీ సంక్షేమ శాఖ ద్వారా బీసీ విద్యార్థులకు రావలసిన బకాయిలు 131.35 కోట్లు ఉన్నాయి. ఈ బకాయిలు ఇలా ఉండగానే కొత్తగా చేరుతున్న విద్యార్థులు మళ్లీ దరఖాస్తు చేసుకుంటున్నారు. బీసీ సంక్షేమ శాఖలోనే స్కాలర్‌షిప్ కోసం గత మూడేళ్లలో 1,35,000 మంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకోగా వీరికి 118.4 కోట్ల రూపాయలు బకాయిలు పడ్డాయి. ఈబీసీ కేటగిరీ కింద ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం 6,984 మంది దరఖాస్తు చేసుకోగా వీరికి 12.95 కోట్ల రూపాయలు మంజూరు కావలసి ఉంది. బీసీ విద్యార్థులకు 131.35 కోట్లు రావలసి ఉండగా, ఎస్సీ సంక్షేమశాఖలో దరఖాస్తు చేసుకున్న 11,075 మంది విద్యార్థులకు 30.28 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉన్నది. ఎస్టీ సంక్షేమ శాఖలో 4,700 మంది విద్యార్థులకు 7.5 కోట్లు, మైనార్టీ సంక్షేమశాఖలో ఐదు వేల మంది విద్యార్థులకు ఎనిమిది కోట్ల రూపాయల బకాయిలు ప్రభుత్వం చెల్లించాల్సి ఉన్నది. మూడేళ్ల బకాయిలు ఉన్నా రెండేళ్లకు సంబంధించిన బకాయిల్లో సగం శాతం నిధులు మాత్రమే ఆయా కళాశాలలకు విడుదల చేసినట్లు సమాచారం.

## పదునెక్కుతున్న మోదీ వ్యూహప్రతివ్యూహాలు

కంసుడిని కృష్ణుడు హతమార్చకపోతే కృష్ణుడిని హతమార్చేందుకు కంసుడు తన ప్రయత్నాలను మానుకునేవాడు కాదని భాగవతంలో దశమస్కంధం చదివిన వారికి అర్థమవుతుంది. రాజకీయాలు కూడా అదే విధంగా ఉంటాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తెలియనిది కాదు. లోక్‌సభలో బీజేపీ మెజారిటీ 240 సీట్లకు తగ్గిపోయినప్పటి నుంచీ కొంచెం వెనక్కు తగ్గినట్లు కనపడిన మోదీ స్వాతంత్ర్య పర్వదినం నుంచే తన ఆయుధాలు సంధించడం ప్రారంభించారు. దీనిని బట్టి ఆయన తన సహజ లక్షణాలు కోల్పోలేదన్న విషయం అర్థమవుతోంది. సార్వత్రక ఎన్నికల ఫలితాలు వెల్లడైన మరుసటి రోజు నుంచీ ఇండియా కూటమి తగ్గేదే లేదన్నట్లుగా కొదమసింహంలా దూకుడు ప్రదర్శిస్తూ మోదీ సేనను ఆత్మరక్షణలో పడేసేందుకు ప్రయత్నించడం ప్రారంభించింది. ఇటీవల ముగిసిన 18వ లోక్‌సభ తొలి సమావేశాల్లో రాహుల్ నేతృత్వంలో ఇండియా కూటమి అవకాశం దొరికినప్పుడల్లా ప్రభుత్వంపై దాడిని తీవ్రతరం చేసింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రసంగానికి అడుగడుగునా అడ్డుతగిలేందుకు రాహుల్ గాంధీ స్వయంగా సారథ్యం వహించారు. ఉభయ సభల్లోనూ ప్రతిపక్షాల వ్యవహార శైలితో అనేక సందర్భాల్లో సభాపతులు నిరాశా నిస్పృహలకు గురికాగా, అధికారపక్ష పెద్దలు చేష్టలుడిగిపోయారు. చివరకు శక్తి కూడదీసుకుని అనురాగ్ ఠాకూర్, నిర్మలా సీతారామన్‌తో పాటు ఒకరిద్దరు బీజేపీ నేతలు ప్రతిపక్షంపై విరుచుకుపడకపోతే, తొలి సమావేశాల్లో ప్రతిపక్షాలకు తిరుగులేకుండా పోయేది. నీట్ ప్రశ్నపత్రాల లీక్, కుల గణన, కనీస మద్దతు ధర, మణిపూర్‌తో పాటు అనేక అంశాలు ప్రతిపక్షాలకు ఆయుధాలయ్యాయి. వక్ఫ్ ఆస్తుల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వమే సంయుక్త పార్లమెంటరీ కమిటీకి నివేదించేందుకు ముందుకు రావడం మారిన పరిస్థితులకు నిదర్శనం. పార్లమెంట్ సమావేశాలు ముగిశాయో లేదో, ఆగస్టు 10న అదానీ స్టాక్ మార్కెట్ వ్యవహారంలో హిండెన్ బర్గ్ నివేదిక వెల్లడించిన తాజా అంశాలతో ప్రతిపక్షాలు మరింత రెచ్చిపోయాయి. అదానీ గ్రూప్ సంస్థలు తమ షేర్లను కృత్రిమంగా పెంచేందుకు ఉపయోగించిన విదేశీ నిధుల్లో సెబి చైర్మన్, ఆమె భర్తకు వాటాలు ఉన్నాయని వచ్చిన ఆరోపణల ఆధారంగా కాంగ్రెస్ దేశవ్యాప్త నిరసనలకు కాంగ్రెస్ పిలుపునిచ్చింది. ఈ ఆరోపణలపై జేపీసీ ఏర్పాటుకు డిమాండ్ చేసింది. అదే సమయంలో కులజనగణన. రిజర్వేషన్లపై కార్యాచరణ ప్రణాళికను ప్రకటించింది. మరో మూడు నెలల్లో జరగనున్న హర్యానా, మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికల నేపథ్యంలో ప్రతిపక్షాలు కమలనాథులను చీకాకు పెట్టేందుకు ఏ అవకాశాన్నీ వదులుకోకూడదని నిర్ణయించాయి. కాని మోదీని కూడా తక్కువ అంచనా వేయలేం. ఆగస్టు 15న ఎర్రకోట ప్రసంగంతో ఎదురుదాడి చేయాలని ఆయన నిర్ణయించుకున్నట్లు స్పష్టమవుతోంది. ఈ ప్రసంగంలో ఆయన రెండు కీలకాంశాలను ప్రకటించారు. అవినీతిపై తాను ప్రకటించిన యుద్ధాన్ని తీవ్రతరం చేస్తానని మోదీ చేసిన వ్యాఖ్యలు గత అయిదేళ్లుగా అనేకమంది ప్రతిపక్ష నేతలపై జరుగుతున్న ఏజెన్సీల చర్యలు ఆగిపోవన్న విషయం ధ్రువీకరిస్తున్నాయి. ఇక ఇంతకాలం కొనసాగిన మతతత్వ పౌర స్మృతి బదులు లౌకిక పౌర స్మృతి దిశగా చర్యలు తీసుకోవాల్సి ఉన్నదని మోదీ చేసిన ప్రకటన సంచలనం సృష్టించింది. ప్రతిపక్షాల కులజనగణన డిమాండ్‌ను అడ్డుకునేందుకు మోదీ ఈ ఆయుధాన్ని బయటకు తీసినట్లు కనబడుతోంది. అవినీతిని ఎంత మాత్రమూ సహించేది లేదని మోదీ స్వాతంత్ర్యదినోత్సవ ప్రసంగంలో ప్రకటించిన మరునాడే కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై మైసూరు భూమి కుంభకోణానికి సంబంధించి వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపేందుకు గవర్నర్ థావర్ చంద్ గెహ్లాత్ అవినీతి నిరోధక చట్టంలో బహుళ ప్రాచుర్యం పొందిన సెక్షన్ 17ఏ కింద అనుమతిని మంజూరు చేశారు. మైసూరులో సిద్ధరామయ్య సతీమణి పార్వతి ఆమె పేరున లేని భూమిని ప్రభుత్వానికి ఇచ్చినందుకు బదులుగా 14 స్థలాలు అక్రమంగా పొందారని ఆరోపణలు రాగా, ఈ నిర్ణయం తనది కాదని, బీజేపీ హయాంలోనే ఈ స్థలాలను కేటాయించారని సిద్ధరామయ్య వాదిస్తున్నారు. సిద్ధరామయ్య నిర్ణయం తీసుకోనప్పుడు ఆయనపై 17ఏ క్రింద ఎలా చర్య తీసుకుంటారన్న చర్చ జరుగుతున్నప్పటికీ కర్ణాటక గవర్నర్ నిర్ణయం దేశ వ్యాప్తంగా బీజేపీయేతర ముఖ్యమంత్రులను ఉలిక్కిపడేలా చేసిందనడంలో అతిశయోక్తి లేదు. ముఖ్యంగా ముగ్గురు కాంగ్రెస్ ముఖ్యమంత్రులు అప్రమత్తంగా ఉండేలా మోదీ చేయగలిగారనడంలో సందేహం లేదు. ఇప్పటికే జార?ండ్, ఢిల్లీ, పశ్చిమబెంగాల్, కేరళ, తమిళనాడు గవర్నర్లు ఆ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సంఘర్షణాయుత వైఖరిని అవలంబిస్తున్నారు. మోదీ ఎక్కడి నుంచైనా ఎదురుదాడి చేయగలరని సిద్ధరామయ్య వ్యవహారంతో ప్రతిపక్షాలకు అర్థమైంది. ఇదే సమయంలో కోల్‌కతాలో హత్యాచారానికి బలైన ఒక యువ డాక్టర్ విషాద ఉదంతాన్ని తనకు అనుకూలంగా మార్చుకునేందుకు బీజేపీ సహజంగానే విస్తృత యత్నాలు చేస్తోంది. రాజకీయాల్లో అదును చూసుకుని ఎదురు దాడులు చేయడం మాత్రమే కాదు, అవసరమైనప్పుడు వెనక్కు తగ్గడం కూడా అవసరం. కేంద్ర మంత్రిత్వ శాఖల్లో మధ్య స్థాయి పోస్టుల్లో సివిల్ సర్వీసు అధికారులను కాకుండా బయటి నుంచి వ్యక్తులను నియమించేందుకు యుపిఎస్‌సి ప్రకటన విడుదల చేసిన మూడు రోజుల్లోనే మోదీ సర్కార్ తన నిర్ణయాన్ని మార్చుకుంది. దాదాపు 45 జాయింట్ సెక్రటరీలు, డైరెక్టర్లు, డిప్యూటీ డైరెక్టర్లను నియమించేందుకు యుపిఎస్‌సి ప్రకటన చేసిన వెంటనే కాంగ్రెస్‌తో పాటు బీజేపీ మిత్రపక్షాలు కూడా విరుచుకుపడడం ఇందుకు కారణం. ఈ నిర్ణయం రాజ్యాంగం కల్పించిన దళితులు, ఓబీసీలు, ఆదివాసీల రిజర్వేషన్లకు వ్యతిరేకమని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ తీవ్రంగా విమర్శించారు. బయటి వ్యక్తులను నియమించడం యుపిఎస్‌సి పరీక్షలకు సిద్ధమవుతున్న ప్రతిభావంతులైన యువకుల హక్కులను దోపిడీ చేయడమేనని, అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం లభించకుండా చేసేందుకే ఈ నియామకాలు చేస్తున్నారని రాహుల్ ధ్వజమెత్తారు. ఎన్డీఏ మిత్రపక్షాలు జనతాదళ్ (యు), లోక్ జనశక్తి (రాంవిలాస్) కూడా ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకొమ్మని కోరాయి. దీనితో ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాజ్యాంగంలో పొందుపరిచిన సామాజిక న్యాయానికి అనుగుణంగా నియామకాలు జరగాలని అభిలషిస్తున్నందువల్ల బయటినుంచి వ్యక్తుల నియామకానికి సంబంధించి ప్రకటన వెనక్కు తీసుకోవాలని కేంద్రమంత్రి జితేందర్ సింగ్ యుపిఎస్‌సి చైర్మన్‌కు లేఖ రాశారు. మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత భూసేకరణ బిల్లు, సాగు చట్టాలు, డేటా సంరక్షణ బిల్లు, బ్రాడ్ కాస్ట్ బిల్లుతో పాటు పలు నిర్ణయాలను వెనక్కు తీసుకోవల్సి వచ్చింది. బయటి వ్యక్తులను నియమించాలన్న విషయాన్ని కాంగ్రెస్ హయాంలో కూడా పరిశీలించారని, మోదీ ప్రభుత్వ నిర్ణయం సరైనదేనని బీజేపీ ఐటీ సెల్ కన్వీనర్ అమిత్ మాలవీయ రాహుల్‌ను విమర్శించిన రెండు రోజులకే ఆ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవడం గమనార్హం. త్వరలో ఎన్నికలు జరగనున్న హర్యానాలో తమ విజయానికి ఓబీసీలు, దళితులపై పూర్తిగా ఆధారపడుతున్న బీజేపీ రాహుల్ విమర్శతో వెంటనే వెనక్కు తగ్గాల్సి వచ్చిందనడంలో సందేహం లేదు. దేశంలో మాత్రమే కాదు, మోదీ ప్రభుత్వం అంతర్జాతీయంగా సవాళ్లు ఎదుర్కోవల్సి వస్తున్నది. బంగ్లాదేశ్‌లో తిరుగుబాటు తర్వాత ఆ దేశ ప్రధానమంత్రి హసీనాకు ఆశ్రయం కల్పించడం భారత్‌కు సమస్యాత్మకంగా పరిణమించింది. ఆమెను ఏ దేశానికి పంపించాలో తెలియక మనం సతమతమవుతుండగా యుద్ధ నేరాల క్రింద ఆమెను విచారించేందుకు బంగ్లా తిరిగి పంపాలని ఆ దేశం నుంచి డిమాండ్ వస్తోంది. ఇక అమెరికాలో అత్యంత కీలకమైన నాటో శిఖరాగ్ర సమావేశం జరుగుతున్న సమయంలోనే మోదీ రష్యాలో రెండు రోజులు పర్యటించి పుతిన్‌ను కౌగలించుకోవడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. ఉక్రెయిన్‌పై రష్యా దాడి ప్రధానాంశంగా నాటో సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్న తరుణంలో మోదీ తన రష్యా పర్యటనను వాయిదా వేసుకోవాలని అమెరికా కోరినప్పటికీ ఆయన తన నిర్ణయాన్ని మార్చుకోలేదు. యుద్ధ సమయంలో వ్యూహాత్మక స్వతంత్రత అన్న మాటకు అర్థం లేదని భారత్‌లో అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టీ స్పష్టంగా ప్రకటించారు. భారతదేశ వ్యూహాత్మక స్వతంత్రతను తాము గౌరవిస్తామని, కాని సంక్షోభ సమయాల్లో భారత అమెరికాలు కలిసికట్టుగా, విశ్వాసపాత్రమైన స్నేహితులుగా వ్యవహరించాలని తెలుసుకోవాలని ఆయన ఒక రక్షణ సదస్సులో చెప్పారు. తమతో సంబంధ బాంధవ్యాలను అలుసుగా తీసుకోవద్దని ఆయన హెచ్చరించారు. రష్యా చైనాకు జూనియర్ భాగస్వామిగా మారుతోందని, ఆ దేశాన్ని విశ్వసనీయ భాగస్వామిగా తీసుకోవడం మంచిది కాదని అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జాక్ సల్లివాన్ కూడా స్పష్టం చేశారు. మోదీ పుతిన్‌ను గాఢంగా కౌగలించుకున్న దృశ్యాలు విడుదలైన తర్వాత ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ కూడా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పర్యటన శాంతి ప్రయత్నాలకు తీవ్ర విఘాతం కలిగించిందని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలోనే మోదీ తప్పనిసరై ఉక్రెయిన్‌తో పాటు రష్యాను బద్ధశత్రువుగా భావిస్తున్న పోలండ్‌కు కూడా వెళ్లి నాటో దేశాలను శాంతింపచేసే ప్రయత్నం చేశారు. "మీరెవరో, మీ శత్రువెవరో తెలిస్తే వంద యుద్ధాలు జరిగినా భయపడనక్కర్లేదు. మీ గురించి మాత్రమే తెలిసి మీ శత్రువు గురించి తెలియకపోతే, గెలుపుతో పాటు ఓటమికి కూడా సిద్ధంగా ఉండాలి. మీ గురించి కానీ, మీ శత్రువు గురించి కానీ ఏమీ తెలియకపోతే ప్రతి యుద్ధంలోనూ ఓడిపోవాల్సిందే" అని చైనా సైనిక వ్యూహకర్త సున్ సు 'ద ఆర్ట్ ఆఫ్ వార్'లో రాశారు. 13 సంవత్సరాలకు పైగా ముఖ్యమంత్రిగా, 10 సంవత్సరాలకు పైగా ప్రధానమంత్రిగా ఉన్న నరేంద్రమోదీకి ఈ విషయం బాగా తెలిసే ఉండవచ్చు.



# సెబ్ స్థానంలో మళ్లీ ఎక్సైజ్



**గుంటూరు :** ఏపీలో ఐదేళ్ల క్రితం సంపూర్ణ మద్య నిషేధం లక్ష్యంగా ఏర్పాటు చేసిన స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరోల ప్రహసనానికి రాష్ట్ర ప్రభుత్వం ముగింపు పలకాలని నిర్ణయించింది. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్, పోలీస్ శాఖల నుంచి సిబ్బందిని కలిపి స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరోను ఏర్పాటు చేశారు. మొదట్లో మద్యం అక్రమ రవాణా నియంత్రణ, నాటు సారా తయారీ నిరోధం, గంజాయి సాగు, రవాణాలను కట్టడి చేసే లక్ష్యంతో ఏర్పాటైన సెబ్‌ను తర్వాత ఇసుక, మట్టి అక్రమ తవ్వకాలు, రవాణాలకు కూడా విస్తరించారు. 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యం దుకాణాలపై ఆంక్షలు విధించింది. మద్యం విక్రయాలను కట్టడి చేసే పేరుతో ధరలను రెండు రెట్లు పెంచేశారు. ఆ తర్వాత కొత్త పాలసీ పేరుతో మద్యం దుకాణాల సంఖ్య తగ్గించి ధరలను భారీగా పెంచారు. పొరుగున ఉన్న తెలంగాణ, కర్ణాటక, తమిళనాడుతో పాటు గోవా నుంచి మద్యం పెద్ద ఎత్తున తరలి వస్తుండటంతో నియంత్రణ కోసం ప్రత్యేక వ్యవస్థను జగన్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మద్యనిషేధం లక్ష్యంతో ఆర్బాటంగా ఏర్పాటు చేసిన సెబ్ వల్ల వైసీపీ తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకుంది. 2021 కోవిడ్ సెకండ్ వేవ్ వరకు సెబ్ పెట్టిన కేసులతో వేలాది మంది కేసుల పాలయ్యారు. ఆంధ్రాలో మద్యం ధరలు భారీగా పెంచడంతో ఏపీ నుంచి తెలంగాణ జిల్లాలకు వెళ్లి మద్యాన్ని కొనుగోలు చేసేవారు. ఏపీలోని కృష్ణా, గుంటూరు జిల్లాలతో పాటు అటు రాయలసీమలో కూడా వేలాది మంది మద్యం కోసమే పొరుగు రాష్ట్రాలకు వెళ్లేవారు. రైళ్లు, బస్సులు, ద్విచక్ర వాహనాల్లో పెద్ద ఎత్తున మద్యం తరలించే వారు. వ్యక్తిగత వినియోగంతో పాటు బెల్టు షాపుల్లో విక్రయం కోసం ఇలా జిల్లాలు దాటే వారు. సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన సెబ్ చెక్‌పోస్టుల్లో పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపారు. ఇలా రెండేళ్లలో వేలాది మందిపై కేసులు నమోదులను చేశారు. ఏపీలో నాణ్యమైన మద్యం అందుబాటులో లేకపోవడం, తెలంగాణలో తక్కువ ధరకే ప్రముఖ బ్రాండ్లు విక్రయిస్తుండటంతో యువకులు తరచూ పొరుగు రాష్ట్రాలకు వెళ్లేవారు. జగన్ ప్రభుత్వంలో చేసిన తలాతోక లేని నిర్ణయాల్లో సెబ్ ఏర్పాటు ఒకటిగా చెప్పుకోవచ్చు. మద్యం నియంత్రణ, ధరల పెంపుతో పెద్ద ఎత్తున గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం పెరిగింది. గ్రామాల నుంచి పట్టణాల వరకు అన్ని ప్రాంతాల్లో విచ్చలవిడిగా మాదక ద్రవ్యాలు అందుబాటులోకి వచ్చేశాయి. గతంలో ఎక్సైజ్ శాఖ పరిధిలో ఉన్నపుడు మద్యం నియంత్రణ కొంతమేరకైనా జరిగేది. ధరలు తగ్గించకుండా సెబ్‌తో మద్యం రవాణా సాధ్యం కాదనే క్లారిటీ రావడంతో చివరకు జగన్ మద్యం ధరల్ని తగ్గించుకోవాల్సి వచ్చింది. అప్పటికే జనంలో జరగాల్సిన డామేజ్ జరిగిపోయింది. మద్యం ధరలతో ప్రజల్లో వైసీపీ తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకోవాల్సి వచ్చింది. ఆ తర్వాత ఇసుక, మట్టి తవ్వకాల పర్యవేక్షణ బాధ్యతల్ని కూడా సెబ్‌కు అప్పగించారు. మొత్తంగా ఈ యంత్రాంగం ప్రభుత్వ పెద్దల కనుసన్నల్లో మాత్రమే వ్యాపారాలు నడిచేలా సహకరించడానికి మాత్రమే ఉపయోగపడ్డాయని కొత్తగా ఏర్పాటైన ఎన్డీఏ ప్రభుత్వం గుర్తించింది. దీంతో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరోను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ నెల 28న జరిగే కేబినెట్ సమావేశంలో సెబ్ వ్యవస్థను రద్దు చేసే నిర్ణయానికి క్యాబినెట్‌లో ఆమోదం తెలుపుతారు. ఆ తర్వాత ఏపీ ఎక్సైజ్ చట్టంలో సవరణలతో ఆర్డినెన్స్ జారీ చేసి సెబ్‌ను రద్దు చేస్తారు. ఎక్సైజ్, సెబ్‌లో పనిచేస్తున్న సిబ్బందికి రాష్ట్ర స్థాయిలో బదిలీ ప్రక్రియ చేపట్టనున్నారు. సెప్టెంబర్ 5 నుంచి 15లోగా బదిలీలు పూర్తి చేసేలా ఎక్సైజ్ శాఖను పునర్వ్యవస్థీకరిస్తారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరోను రద్దుచేసిన తర్వాత ఎక్సైజ్ శాఖ ప్రధాన కార్యాలయంలో ఒక ఏసీ, ముగ్గురు జాయింట్ కమిషనర్లు ఉంటారు. మొత్తం 67 మందిని హెడ్ క్వార్టర్లో నియమిస్తారు. బేవరేజెస్ కార్పొరేషన్లో 36 మంది, డిస్టిలరీ విభాగంలో 302 మంది, జిల్లాల్లో 96 మంది, ఎక్సైజ్ స్టేషన్లలో మంది, అసిస్టెంట్ కమిషనర్ ఎన్ఫోర్స్మెంట్ బృందా ల్లో 295 మంది, టాస్క్ ఫోర్స్ బృందాల్లో 334 మందిని , చెక్ పోస్టుల్లో 313 మందిని, మద్యం డిపోల్లో 138 మంది చొప్పున సిబ్బంది నియమిస్తారు.

# కిలేడీ... మాయ లేడీ



**రాజమండ్రి :** ఆమె... వయసు మళ్లిన వారి ఇళ్లలో మాత్రమే పనిచేస్తుంది. వయోవృద్ధులకు చేదోడువాడోదుగా ఉంటుంది. అంతా తానై వృద్ధుల బాగోగులు చూసుకుంటుంది. తక్కువ కాలంలోనే ఇంట్లో మనిషిగా కలిసిపోతుంది. ఇదంతా నాణానికి ఒకవైపు. ఇంట్లో వాళ్లకు తనపై పూర్తిగా నమ్మకం కలిగాక తన అసలు రంగు బయటపెడుతుంది. మంచి టైం చూసుకుని ఇంట్లో వాళ్లకు ఆహారంలో మత్తు మందు కలిపి ఇస్తుంది. వాళ్లు మత్తులోకి జారుకున్నాక..క్షణాల్లోనే ఇల్లు గుల్ల చేస్తుంది. వృద్ధులను లక్ష్యంగా చేసుకుని చోరీలు చేస్తున్న ఈ కిలేడిపై ఇప్పటి వరకూ తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కాకినాడ జిల్లాల్లో 18 కేసులు నమోదు అయ్యారు. 10 కేసుల్లో నేరం రుజువయ్యి జైలు జీవితం కూడా గడిపింది. అయినా ఆమె తన తీరు మార్చుకోలేదు. జైలు నుంచి విడుదలయ్యాక మళ్లీ సీన్ రిపీట్. తాజాగా రాజమహేంద్రవరం పోలీసులకు చిక్కింది. ఈ కేసుపై డీఎస్పీ భవ్యకిషోర్ రాజమహేంద్రవరంలో సోమవారం మీడియాకు వివరాలు తెలిపారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంగర గ్రామానికి చెందిన నడిపల్లి సూర్యచంద్ర చక్ర జగదాంబ అలియాస్ బుజ్జికి పెళ్లి కాగా భర్త మృతి చెందాడు. ప్రస్తుతం ఆమె రాజమండ్రిలోని బొమ్మూరులో ఒంటరిగా నివసిస్తుంది. ఇంటి పని, వంట పని బాగా చేస్తానని వృద్ధులకు మాయమాటలు చెప్పి వారి ఇళ్లలో పనిమనిషిగా చేరుతుంది. కొన్నాళ్లు నమ్మకంగా పనిచేసి... అదును చూసుకుని ఇంటి యజమానులు తినే అన్నం, తాగే పానీయాల్లో మత్తు మందు కలిపి వాళ్లు నిద్రలోకి జారుకున్నాక, వారి ఒంటి మీద నగలతో పాటు ఇంట్లో బంగారం, డబ్బుతో దోచేస్తుంది. అక్కడి నుంచి చాకచక్యంగా పరారవుతుంది. ఇలా చోరీ చేసిన బంగారు నగలను బ్యాంకులు, ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల్లో తనఖా పెడుతుంది. తూర్పుగోదావరి, కాకినాడ, పశ్చిమగోదావరి జిల్లాలోని పలు పోలీసు స్టేషన్లలో బుజ్జిపై కేసులు ఉన్నాయి. ఈ తరహా చోరీలపై నిఘా పెట్టిన పోలీసులు ఈ నెల 18న కిలేడీ బుజ్జిని అరెస్టు చేశారు. పలు దొంగతనం కేసుల్లో జైలు శిక్ష అనుభవించిన బుజ్జి 2021లో బెయిల్ పై విడుదలైంది. జైలుకెళ్లి వచ్చినా తీరు మార్చుకోకుండా అదే తరహా చోరీలకు పాల్పడింది. తాజాగా ఆమెను అరెస్టు చేసిన రాజమహేంద్రవరం పోలీసులు...ఆరు కేసులకు సంబంధించిన 273.8 గ్రాముల బంగారాన్ని సీజ్ చేశారు. ఈ కేసు ఛేదనలో ప్రతిభ చూపిన పోలీసు సిబ్బందిని డీఎస్పీ భవ్య కిషోర్ అభినందించారు. చెడ్డీ గ్యాంగ్ ఈసారి ఏపీని టార్గెట్ చేసినట్లు కనిపిస్తుంది. ఇంతకు ముందు హైదరాబాద్ లో చోరీలు చేసిన చెడ్డీ గ్యాంగ్ ఇప్పుడు ఏపీలో సీసీ కెమెరాలకు చిక్కింది. తిరుపతి జిల్లా తిరుచానూరు పరిధిలో చెడ్డీ గ్యాంగ్ కలకలం రేపింది. హైవే పక్కనే ఉన్న కొత్తపాళెం లేఅవుట్‌లోని ఒక ఇంట్లో చెడ్డీ గ్యాంగ్ చోరీ చేసింది. గోడ దూకి ఇంట్లోకి ప్రవేశించిన దొంగలు మొత్తం దోచుకెళ్లారు. చోరీ దృశ్యాలు సీసీకెమెరాల్లో రికార్డు అయ్యాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు...దర్యాప్తు ముమ్మరం చేశారు. దొంగలు బనియన్లు, డ్రాయర్లు ధరించి మారణాయుధాలతో ఇంటిలోకి రావడంతో... చెడ్డీ గ్యాంగ్ అని పోలీసులు భావిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.


# అక్టోబరు 4 నుంచి బ్రహ్మోత్సవాలు

**తిరుమల :** తిరుమల శ్రీవారి ఆలయంలో అక్టోబర్ 4 నుంచి 12వ తేదీ వరకు నవహ్నిక సాలకట్ల బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నారు. అక్టోబర్ 3వ తేదీ సాయంత్రం అంకురార్పణతో వేడుకలు ప్రారంభం కానున్నాయి. బ్రహ్మోత్సవాల్లో ప్రతి రోజు ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 7 గంటల నుంచి 9 గంటల వరకు వాహన సేవలు ఉంటాయి. వాహన సేవల వివరాలు :4 అక్టోబర్ 2024: సాయంత్రం 5:45 నుంచి 6 గంటల వరకు ధ్వజారోహణం, రాత్రి 9 గంటలకు పెద్ద శేష వాహనం. 5 అక్టోబర్ 2024: ఉదయం 8 గంటలకు చిన్న శేష వాహనం, మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు స్నపనం, రాత్రి 7 గంటలకు హంస వాహనం సేవ ఉంటుంది. 6 అక్టోబర్ 2024: ఉదయం 8 గంటలకు సింహ వాహనం, మధ్యాహ్నం 1 గంటకు స్నపనం, రాత్రి 7 గంటలకు ముత్యపు పందిరి వాహనంలో శ్రీనివాసుడు ఊరేగనున్నాడు. 7 అక్టోబర్ 2024: ఉదయం 8 గంటలకు కల్పవృక్షం వాహనం, మధ్యాహ్నం 1 గంటకు స్నపనం, రాత్రి 7 గంటలకు సర్వ భూపాల వాహనంపై దర్శనమియ్యనున్నాడు. 8 అక్టోబర్ 2024: ఉదయం 8 గంటలకు మోహినీ అవతారం, సాయంత్రం 6:30 నుంచి రాత్రి 11:30 గంటల వరకు గరుడ వాహన సేవ ఉంటుంది. దీని కోసం




తిరుమల దేవస్థానం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. 9 అక్టోబర్ 2024: ఉదయం 8 గంటలకు హనుమంత వాహనం, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ రథం, రాత్రి 7 గంటలకు గజ వాహనంపై అభయం ఇవ్వనున్న శ్రీనివాసుడు. 10 అక్టోబర్ 2024: ఉదయం 8 గంటలకు సూర్యప్రభ వాహనం, రాత్రి 7 గంటలకు చంద్రప్రభ వాహనం ఉంటుంది. 11 అక్టోబర్ 2024: ఉదయం 7 గంటలకు రథోత్సవం, రాత్రి 7 గంటలకు అశ్వ వాహన సేవ ఉంటుంది. 12 అక్టోబర్ 2024: ఉదయం 6 నుంచి 9 వరకు చక్రస్నానం, రాత్రి 8:30 నుంచి 10:30 వరకు ద్వాజావరోహణంతో వేడుకలు ముగుస్తాయి.

# అధికారుల్లో దడ



**నెల్లూరు :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు దడ లేపుతున్నారు. ఆయన పర్యటనలు అంటేనే అధికారులు హడలెత్తిపోతున్నారు. ఎప్పుడు ఏ సమాచారం అడుగుతారో అన్న టెన్షన్ అధికారుల్లో ఉంది. 2014 లో ముఖ్యమంత్రి బాధ్యతలను చేపట్టిన చంద్రబాబుకు, ఇప్పటి చంద్రబాబుకు అసలు పొంతనే లేదు. పూర్తిగా వయొలెంట్ గా మారిపోయారు. ఆయన చెప్పినట్లుగానే 1995 నాటి ముఖ్యమంత్రిని నేడు చూస్తారంటూ వార్నింగ్ లు ఇస్తున్నారు. బీకేర్‌ఫుల్ అంటూ గట్టిగా హెచ్చరికలు జారీ చేస్తూ అధికారులు ఒళ్లు దగ్గరపెట్టుకుని పనిచేయాలంటూ చంద్రబాబు అంటుండటంతో వణికిపోతున్నారుచంద్రబాబు నాయుడు 1995లో ముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టినప్పుడు ఆయన దూకుడుగా వెళ్లారు. ఆకస్మిక తనిఖీలు చేశారు. అధికారులను నిద్ర పోనివ్వ లేదు. దీంతో పాటు సస్పెన్షన్లు కూడా నాడు ఎక్కువ చేశారు. నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదని ఆయన నాడు చెబుతూ వైద్యం, విద్యం వంటి అంశాలపై ప్రధానంగా దృష్టి పెట్టేవారు. అప్పట్లో చంద్రబాబు నాయుడు వస్తున్నారంటే గుండెపోటుకు గురైన అధికారులు కూడా అనేక మంది ఉన్నారంటే అతిశయోక్తి కాదు. ఆ తర్వాత ఆయన కొంత దూకుడు తగ్గించారు. 1999లో అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధిపైనే దృష్టి పెట్టడంతో కొంత అధికారులు మళ్లీ ఊపిరి పీల్చుకున్నారు. కానీ నాటి చంద్రబాబు నాయుడును అధికారులు గుర్తుకు తెచ్చుకుని మరీ భయపడిపోతున్నారు. అయితే నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్.. నేడు విడిపోయిన ఆంధ్రప్రదేశ్. తేడా లేకపోయినా ఒక విషయంలో మాత్రం కొంత అధికారులు క్లారిటీ ఇచ్చేందుకు అవస్థలు పడుతున్నారు. నాడు నిధులు పుష్కలంగా ఉండేవి. చెప్పిన పనులు వెంటనే చేసేవారు. ఇచ్చిన ఆదేశాలను వెంటనే అమలు చేసేవారు. కానీ ఇప్పుడు నిధులు లేవు. దీంతో డబ్బులు లేకుండా ఏం చేయాలని అధికారులు ప్రశ్నించే పరిస్థితికి వచ్చింది. అయినా ఆయనను నేరుగా ప్రశ్నించలేక మంత్రులు, ఎమ్మెల్యేలకు తమ గోడును చెప్పుకుంటున్నారు. చంద్రబాబు పాత ముఖ్యమంత్రిగా మారితే తప్పులేదు. కానీ అదే సమయంలో అధికారులు పనులు చేయలేకపోవడానికి గల కారణాలను కూడా ఆయన కనుక్కొని ఫైర్ అయితే బాగుంటుందని అంటున్నారు. నిన్న నెల్లూరు జిల్లాకు వెళ్లిన చంద్రబాబు అక్కడి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేయడంపై అధికార వర్గాల్లో చర్చ జరుగుతుంది. ప్రజల పన్ను సొమ్ముతో జీతాలు తీసుకుంటున్న అధికారులు, ఉద్యోగులు కనీసం సమస్యలను అడ్రెస్ చేయకుండా పట్టించుకోకుండా నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడాన్ని టీడీపీ నేతలు తప్పుపడుతున్నారు. చంద్రబాబు వార్నింగ్ ఇచ్చిన దాంట్లో తప్పేముందని, అధికారులు ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేస్తేనే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని అంటున్నారు. మొత్తం మీద చంద్రబాబు జిల్లాల పర్యటనకు వస్తున్నారంటే అధికారుల్లో దడ మొదలయింది.

# అన్న క్యాంటీన్లకు భారీగా విరాళాలు



**విజయవాడ :** పేదలకు ఆకలి తీర్చాలన్న మంచి ఉద్దేశంతో ఏపీలో మళ్లీ అన్న క్యాంటీన్లను పునఃప్రారంభించింది కూటమి ప్రభుత్వం. ఆగస్టు 15న గుడివాడలో సీఎం చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు. అక్కడే పేదలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి కూడా పాల్గొన్నారు. మరుసటి రోజు... రాష్ట్ర వ్యాప్తంగా మరో వంద అన్న క్యాంటీన్లను ప్రారంభించారు. మొత్తం 200 అన్న క్యాంటీన్లను ప్రారంభించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే.. తొలివిడతలో వంద వరకు అందుబాటులోకి తీసుకొచ్చారు. మిగిలినవి... త్వరలోనే ప్రారంభిస్తామన్నారు సీఎం చంద్రబాబు. అన్న క్యాంటీన్లలో ఒక మనిషికి ఒక రోజు భోజనం ఖర్చు 96 రూపాయలు అవుతుందని ప్రభుత్వం తెలిపింది. దీన్ని కేవలం 15 రూపాలయకే పేదలకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందిస్తోంది. మిగిలిన డబ్బును ప్రభుత్వమే భరిస్తోంది. అందుకోసమే... దాతలు ముందుకు రావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. పేదలకు తక్కువ ఖర్చుకే భోజనం అందించే ఈ మంచి పనులో భాగస్వాములు కావాలని... అన్న క్యాంటీన్లకు విరాళాలు అందించాలని కోరారు. చంద్రబాబు పిలుపుతో.... ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు కూడా తన స్థాయికి తగ్గట్టు విరాళాలు అందజేస్తున్నారు. మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు కోటి రూపాయలు విరాళం ఇచ్చారు. చెక్‌ను... మంత్రి నారా లోకేష్‌కు స్వయంగా అందజేశారు. గోకరాజు గంగరాజు చేయూతకు, ఉదారతకు ధన్యవాదాలు తెలిపారు లోకేష్. మెరుగైన ఆంధ్రప్రదేశ్‌కు బాటలు వేసేందుకు కలిసి వస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. టీడీపీ నేత శిష్టా లోహిత్ అన్న క్యాంటీన్లకు కోటి రూపాయల విరాళం ఇచ్చారు. లోహిత్ కూడా కోటి రూపాయల చెక్‌ను నారా లోకేష్‌కు అందించారు. ఇప్పటికే చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి కూడా కోటి రూపాయల విరాళం అందజేశారు. గుంటూరు మున్సిపల్ కమిషనర్ పులి శ్రీనివాసులు తన వంతుగా 25వేల రూపాయల విరాళం అందించారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ ప్రతి శుక్రవారం మధ్యాహ్నం తన నియోజకవర్గంలోని రెండు అన్న క్యాంటీన్లలో భోజనం ఖర్చు భరిస్తానంటూ ముందుకొచ్చారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు తన జీతం నుంచి 30వేల రూపయాలను అన్న క్యాంటీన్లకు విరాళంగా ఇస్తున్నట్టు ప్రకటించారు. అన్న క్యాంటీన్లకు విరాళాలు అందజేసి మెరుగైన ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు అందరూ సహకరించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. అన్న క్యాంటీన్ ట్రస్టుకు విరాళాలు కోరుతూ... ప్రత్యేకంగా బ్యాంకు ఖాతాను ప్రారంభించారు. ఎస్బీఐ అకౌంట్ నెంబర్ 37818165097, ఎఈఎఅ కోడ్: ాఃఎఔ0020541కు అందించాలన్నారు. వెబ్‌సైట్ ద్వారా కూడా విరాళాలు అందించవచ్చని చెప్పారు. అయితే... అన్న క్యాంటీన్ల విరాళాల కోసం ఒకే బ్యాంకు ఖాతా ఉండాలని ప్రభుత్వం భావించింది. విరాళాలు ఇవ్వదలచిన వారు.. ాఃఎ బ్యాంక్ అకౌంట్‌కు తోచినంత ఆర్థిక సాయం చేయొచ్చు. ప్రభుత్వానికి నేరుగా విరాళాలు అందించలేని వారు... ఆన్‌లైన్ ద్వారా... చెక్కుల రూపంలో జమ చేయొచ్చని చెప్పారు. ఇక.. ప్రజాప్రతినిధులు అన్న క్యాంటీన్లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. పేదలకు సక్రమంగా, నాణ్యమైన భోజనం అందుతుందా లేదా అని ఆరా తీస్తున్నారు. గుంటూరు జిల్లా పట్టాభిపురంలోని బస్టాండ్ దగ్గర ఉన్న అన్న క్యాంటీన్‌ను కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సందర్శించారు. పేదలకు స్వయంగా భోజనం వడ్డించారు. ఆ తర్వాత... పేదలతో కలిసి భో?జనం చేశారు. 20 రూపాయలకు కాఫీ, టీ కూడా రాని ఈ పరిస్థితుల్లో.. పేదలకు 5 రూపాయలకే మంచి భోజనం పెట్టడం మామూలు విషయం కాదన్నారు పెమ్మసాని. నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని పేదలకు అందిస్తున్నందుకు సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారాయన.

# ఎవరిని ఉంచాలి... ఎవరిని సాగనంపాలి

**శ్రీకాకుళం :** రాష్ట్రంలో టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సాధారణ ఉద్యోగుల బదిలీలకి తెరలేపింది. ఈ మేరకు 15 శాఖలలో బదిలీల కోసం మార్గదర్శకాలను జారీ చేసింది. ఇదే అదనుగా గత ప్రభుత్వంలో వైసీపీకి అనుకూలంగాపనిచేసిన పలువురుని సాగనంపేందుకు ప్రజా ప్రతినిధులు రంగం సిద్ధం చేస్తున్నారు. అలాగే తాము చెప్పినట్లుగా నడుచుకునే వారిని తీసుకువచ్చేందుకు కసరత్తు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ద్వితీయ, తృతీయ శ్రేణినాయకులు సైతం తమకు కావాల్సిన వారి పేర్లు పట్టుకుని వారినేతమ గ్రామాలలోను, మండలాలలో నియమించాలని ఎమ్మెల్యేలను కోరుతున్నారు. ఈ మేరకు సిఫార్సు లేఖలను తీసుకునేందుకుఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాల వద్ద క్యూ కడుతున్నారు. నేరుగా ఎమ్మెల్యేలతో పరిచయం లేని వారు వారి బంధువులు, వ్యక్తిగత సిబ్బంది, మిత్రులు ఇతరత్ర వారితో సంప్రదింపులు చేసి అనుకున్నస్థానాలను పొందేందుకు ఎవరికి వారుగా ప్రయత్నాలు చేస్తున్నారు. జీరో సర్వీసు నుంచి బదిలీకి అవకాశం కల్పించడంతో ఇదే అదనుగా గత పాలనలో ఇబ్బందులకి గురైన అధికారులు, సిబ్బంది ఇప్పుడులైమ్ లైట్ లోకి వచ్చేందుకు పావులు కదుపుతున్నారు. ఎమ్మెల్యేలుగా ఎన్నికైన నాయకులు ఇప్పటికే వారి టార్గెట్ మేరకు మండల స్థాయి అధికారులను మార్చేసారు. సిఫార్సు లేఖలు ఇచ్చి కోరుకున్న కొందరిని ఎస్ డిపిఓలు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, సిఐలు, ఎస్.ఐలుగా వారి ప్రాంతాలకి బదిలీ చేపించుకుంటారు. ఇప్పుడు సాధారణ ఉద్యోగుల బదిలీల వంతురానే వచ్చింది. ప్రజలతో సంబంధాలు ఉన్న శాఖలలోనే బదిలీలు జరుగుతుండడంతో ప్రజా ప్రతినిధులు వీటిలో కూడా తమ మార్క్ ఉండేలా కసరత్తులు చేస్తున్నారు. ఇదే అదనుగా అనుకూలమైన స్థానాలలో చేరితే రానున్న ఐదేళ్ళు కొనసాగిపోవచ్చని కొందరు ఉద్యోగులు ప్రయత్నాలను ముమ్మరం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వేర్వేరు శాఖల నుంచి జిల్లా అధికారులుగా డిప్యుటేషన్ లతో కొనసాగుతున్న వారు వాటిలో ఉండేందుకు తప్పి వేరే జిల్లా స్థాయి పోస్టులలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. జిల్లాలోని పాతపట్నం నియోజకవర్గం నుంచి



తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికైన మామిడి గోవిందరావు దూకుడును ప్రదర్శిస్తున్నారు. ఈ మూడు నెలలోనే ఆయన తన మార్క్ ను సొంతం చేసుకున్నారు. వినూత్న రీతిలో ఆయన ముందుకు సాగుతున్నారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం బదిలీల జీఓను విడుదల చేయగా తెలుగు తమ్ముళ్ళ అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఏకంగా పాతపట్నం ఎమ్మెల్యే ప్రత్యేక చర్చా కార్యక్రమాన్ని నిర్వహించడం హాట్ టాపిక్ గా మారింది. బదిలీల జిఓపై నాయకులు, కార్యకర్తలకి సందేహాలు ఉంటే వాటి నివృత్తి కోసం క్యాంపు కార్యాలయానికి వచ్చి ఎమ్మెల్యేతో నేరుగా చర్చించవచ్చని పిలుపునిచ్చారు. పాతపట్నం నియోజకవర్గ పరిధిలోని ఉన్న గ్రూపులలో ఈ మేరకు శాసనసభ్యుల నియోజకవర్గ కార్యాలయం పేరుతో వర్తమానం అందరికి పంపించారు. ఇది సోషల్ మీడియా గ్రూపులలో హల్ చల్ అవుతుంది. ఉద్యోగుల బదిలీలపై నాయకులకి, కార్యకర్తలకు ఉన్న సందేహాలు ఏంటి ...వారితో ఎమ్మెల్యే చర్చించడం ఏంటని పలువురు విమర్శిస్తున్నారు. గ్రామాలలోను ఎవరిని ఉంచాలని... ఎవరిని సాగనంపాలని అన్న విషయంపై ఎమ్మెల్యే చోటా నేతలతో మాట్లాడేందుకే ఈ తరహా చర్చా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లుగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉద్యోగుల బదిలీలు పారదర్శకంగా నిర్వహిస్తామని ఒక వైపు ప్రభుత్వం ప్రకటిస్తూ మార్గదర్శకాలు కూడా జారీ చేయగా క్షేత్ర స్థాయిలోఅందుకు భిన్నమైన పరిస్థితులు ఉన్న విషయం స్పష్టమవుతుంది.

# హైదరాబాద్ లో ఈవెన్ ఆడ్ నెంబర్



**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరం అంటే అందరికీ ఇష్టమే. మంచి వాతావరణం. అన్ని మతాలు, కులాలు, రాష్ట్రాలకు చెందిన ప్రజలు ఇక్కడ స్థిర నివాసం ఏర్పరుచుకుని ఉపాధి అవకాశాలు పొందుతున్నారు. హైదరాబాద్‌కు వచ్చామంటే బతకడం పెద్ద కష?టం కాదు. పేదల నుంచి ధనవంతుల వరకూ అనువైన నగరంగా హైదరాబాద్ కు పేరుంది. 1990 దశకం నుంచి హైదరాబాద్ నగరానికి ప్రజల తాకిడి పెరిగింది. అప్పటి వరకూ పెద్దగా హైదారాబాద్ రాని వాళ్లంతా ఉపాధి అవకాశాల కోసం ఈ సిటీకి చేరి ఎక్కడో ఒక చోట బతుకీడుస్తున్నారు. తమ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అధికారిక లెక్కల ప్రకారం ఇప్పుడున్న హైదరాబాద్ నగరం విస్తీర్ణం మొత్తం 650 చదరపు కిలోమీటర్లుగా ఉంది. కానీ హైదరాబాద్ జనాభా ఇప్పటికే కోటి దాటింది. కోటి మందికి ఆశ్రయమిస్తున్న ఈ నగరంలో అన్ని రకాలు, వర్గాల వారికి అనువైన ప్రదేశంగా భావిస్తుంటారు. నెలకు ఐదు వేల రూపాయలు వచ్చే వారి నుంచి నెలకు ఐదు లక్షలు సంపాదించే వాళ్లు సయితం తమ స్టయిల్ లో బతికేందుకు అవసరమైన సిటీగా పేరుంది. పూరి గుడెసె నుంచి అధునాత భవంతుల్లో నివాసముంటున్న వారు ఇక్కడ ఉన్నారు. అన్ని రాష్ట్రాలకు చెందిన ఆహారం ఇక్కడ అందుబాటులో ఉంటుంది. అందుకే హైదరాబాద్ లో ఒకసారి ఉపాధి కోసం వచ్చిన వారు ఇక నగరాన్ని వదిలిపెట్టరనేది అంతే వాస్తవం. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రవాణా వ్యవస్థను రూపొందించారు. మెట్రో రైలు మార్గాన్ని నిర్మించారు. ఎంఎంటీఎస్ రైళ్లు ఉన్నాయి. కానీ నిత్యం ట్రాఫిక్ సమస్యలే. వర్షం పడినా.. పడకపోయినా.. ట్రాఫిక్ తిప్పలు మామూలు కావు. హైదరాబాద్ లో ఒకచోట నుంచి మరొకచోటకు ప్రయాణమంటే నరకాన్ని చవిచూడాల్సి వస్తుంది. రోడ్లు వెడల్పు చేసినా ఫలితం లేదు. ఫ్లై ఓవర్లు దాదాపు ఇరవై నుంచి ముప్ఫయి వరకూ ట్రాఫిక్ రద్దీ ఉన్న ప్రాంతాల్లో నిర్మించినా అంతే. గతంలో సోమవారం నుంచి శుక్రవారం వరకూ హైదరాబాద్ లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తేవి. కానీ ఇప్పుడు శని, ఆదివారాలు సెలవు దినాల్లో సయితం ట్రాఫిక్ సమస్య తలెత్తుతూనే ఉంది.సరి – బేసి విధానం... ట్రాఫిక్ పోలీసులు అనేక చర్యలు తీసుకున్నారు. ప్రత్యామ్నాయ మార్గాలు పెడుతూ ట్రాఫిక్ ను కంట్రోల్ చేయడానికి సిబ్బంది పడుతున్న కష్టం మాత్రం సత్ఫలితాలనివ్వడం లేదు. ఇన్ని సదుపాయాలున్నా ఎక్కువ మంది ప్రజలుసొంత వాహనాలను రోడ్లపైకి తెస్తుండటంతోనే ఈ సమస్య తలెత్తుతుందంటున్నారు. అందుబాటులో ఉన్న రవాణా సౌకర్యాన్ని కూడా ప్రజలు ఉపయోగ పడటం లేదని ట్రాఫిక్ పోలీసులు చెబుతున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే భవిష్యత్ లో హైదరాబాద్ నగరంలో ప్రయాణం నరకంగా మారే అవకాశముందన్న ఆందోళన వ్యక్తమవుతుంది. ఢిల్లీ తరహాలోనే ట్రాఫిక్ ను నియంత్రించేందుక సరి – బేసి విధానాన్ని పాటిస్తే మంచిదన్న సూచనలు వినపడుతున్నాయి. వర్షాకాలం హైదరాబాద్ లో సాఫ్ట్‌వేర్ కంపెనీలు పనిచేయకుండా వర్క్ ఫ్రం హోం చేసుకుంటే మంచిదన్న సలహాలు వినవస్తున్నాయి. లేకపోతే కిలోమీటరు ప్రయాణించాలంటే గంటపట్టే అవకాశముంది.

# ఆగని విగ్రహ వివాదం

**హైదరాబాద్ :** తెలంగాణలో మరో రాజకీయ వివాదం రాజుకుంటోంది. అధికార, విపక్షాల మధ్య సవాళ్లు ప్రతిసవాళ్లతో రోజురోజుకూ వేడెక్కుతోన్న రాజకీయంలో ఇప్పుడు రాజీవ్ గాంధీ ఎంటరయ్యారు. తెలంగాణలో బీఆర్ఎస్ పాలన గుర్తులు చేరిపేసేలా కాంగ్రెస్ కుట్ర చేస్తోందని బీఆర్ఎస్ ఆరోపిస్తుండగా, రేవంత్ సర్కార్ మాత్రం తాను చెప్పిందే శాసనం అన్నట్లు దూకుడుగా వ్యవహరిస్తోంది. ఇంతకీ కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య తాజా వివాదమేంటి? ఈ వివాదానికి రాజీవ్ గాంధీకి సంబంధం ఏంటి?తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రాజకీయం వాడివేడిగా సాగుతోంది. నిత్యం ఏదో అంశంపై ఇరుపార్టీలు ఢీ అంటే ఢీ అన్నట్లు తలపడుతున్నాయి. రైతు రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణంపై కొద్దిరోజులుగా మాటల యుద్ధం జరుగుతుండగా, ఇప్పుడు మరో కొత్త అంశం తెరపైకి వచ్చిందిసెక్రటేరియట్ ఎదుట మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ప్రతిష్టించాలనే కాంగ్రెస్ ప్రతిపాదనే ఇప్పుడు ఇరు పార్టీల మధ్య చిచ్చు రాజేసింది. సచివాలయంలో తెలంగాణా తల్లి విగ్రహం ఏర్పాటు కోసం అప్పటి బీఆర్ఎస్ సర్కార్ స్థలం కేటాయించింది. అయితే ఇప్పుడు అదే స్థలంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహం ప్రతిష్టించేందుకు కాంగ్రెస్ సిద్దం అవుతుండటం అగ్గి రాజేస్తోంది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చిన్నచిన్న అంశాలపైనా పెద్ద వివాదం కొనసాగుతోందంటున్నారు పరిశీలకులు. తెలంగాణలో బీఆర్ఎస్ పాలన గుర్తులను చెరిపేసేలా కాంగ్రెస్ అడుగులు వేయడం వల్లే ఇలాంటి వివాదాలు వస్తున్నాయని గులాబీదళం గుర్రుగా ఉంది. సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణం చేసిన తర్వాత రాష్ట్రం పేరును సూచించే టీఎస్‌ను? టీజీగా మార్చారు. దీనిపై ఇటు కాంగ్రెస్; అటు బీఆర్ఎస్లో విస్తృత చర్చ జరిగింది.చివరికి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి పట్టుదలే నెగ్గింది. ఇక ఆ తర్వాత రాష్ట్ర చిహ్నం మార్పుపైనా విస్తృత చర్చ జరిగింది. కాకతీయ కళాతోరణం, చార్మినార్‌ను రాష్ట్ర చిహ్నంలో తొలగిస్తామని స్వయంగా సీఎం రేవంతే




ప్రకటించారు. అయితే కాకతీయ తోరణం తొలిగించడంపై వరంగల్ జిల్లా నేతల నుంచి? చార్మినార్‌ను తీసేయడంపై ఎంఐఎం నుంచి ఒత్తిడి వచ్చింది. అటు బీఆర్ఎస్ కూడా ఈ అంశాన్ని కోర్టులోనే తేల్చుకుంటామంటూ ప్రకటించింది.దీంతో వెనక్కి తగ్గిన సర్కార్ ఈ అంశంపై అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ప్రకటించింది. ఇక ఇప్పుడు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని నిర్ణయించడం, ఇందుకోసం గతంలో కేసీఆర్ సర్కార్ తెలంగాణ తల్లి విగ్రహానికి కేటాయించిన స్థలాన్ని ఎంచుకోవడమే వివాదమవుతోంది. తెలంగాణ ఆత్మగౌరవానికి సంబంధించిన భావోద్వేగాన్ని రగిల్చితే ఫలితం ఎలా ఉంటుందోనని టెన్షన్ కాంగ్రెస్‌లోనూ కనిపిస్తోంది. కానీ, ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి మాత్రం ఎలాగైనా రాజీవ్ విగ్రహ ప్రతిష్ఠించాలనే నిర్ణయానికే కట్టుబడినట్లు చెబుతున్నారుఐతే మాజీ ప్రధాని విగ్రహం ఏర్పాటుపై రాష్ట్రంలో ఇతర పార్టీలతో సంప్రదించి.. ఏకాభిప్రాయం వచ్చాక రాజీవ్ విగ్రహాన్ని ప్రతిష్టిస్తే బాగుండేదని వాదన వినిపిస్తోంది. కానీ, ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడంతోనే బీఆర్ఎస్ ఆందోళన చేస్తోంది. తాము అధికారంలోకి వచ్చాక రాజీవ్ విగ్రహాన్ని తొలగించి.. తెలంగాణా తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ప్రకటన కాక పుట్టిస్తోంది.

# నకిలీ రేషన్ కార్డులపై సర్కార్ గురి

**వరంగల్ :** తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ప్రతి స్కీమ్ కు తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డు లింక్ పెట్టడంతో రేషన్ కార్డు లేని వారు సమస్యలు ఎదుర్కొంటున్నారు. లబ్ధిదారులుగా గుర్తింపు పొందక అయోమయంలో ఆందోళన చెందుతున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం రేషన్ కార్డు ప్రామాణికం కాదంటూనే కొత్త రేషన్ కార్డులు త్వరలో ఇస్తామని ప్రకటిస్తుంది. అయితే ఆ రేషన్ కార్డుల ప్రక్రియ ఒక ప్రహసంగా మారే పరిస్థితి కనిపిస్తుంది. బోగస్ యూనిట్లు, కార్డులు తొలగించి నిర్దిష్టమైన కార్డులను కొనసాగిస్తూ కొత్త కార్డులు జారీ చేయనున్నారు.రేషన్ దుకాణం వారీగా ఏరివేత ప్రారంభం కానుండగా నేడో రేపో పౌరసరఫరాల అధికారులు డీలర్లతో సమావేశం నిర్వహించి మార్గదర్శకాలను వివరించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సెప్టెంబర్ లో నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఆ సమయంలోగా ఏరివేతను పూర్తి చేసి కొత్త కార్డులు జారీ చేసే అవకాశముంది. యుద్ధ ప్రతిపాదికన చర్యలుంటేనే సాధ్యమవుతుండగా తదనుగుణంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.కరీంనగర్ జిల్లాలో 566 రేషన్ దుకాణాలు, 2.74లక్షల కార్డు దారులు, 8.17లక్షల యూనిట్లున్నాయి. గతంలో 487 రేషన్ దుకాణాలుండగా కొత్తగా 79 ఏర్పాటు చేశారు. కార్డులు, యూనిట్ల ఏరివేతను రేషన్ డీలర్ పరిధిలో చేపట్టనున్నారు. రేషన్ డీలర్లు ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్(ఇ-పాస్) ద్వారా రేషన్ సరుకులను ప్రస్తుతం పంపిణీ చేస్తున్నారు.డూప్లికేట్ ప్రక్రియలో ఎలక్ట్రానిక్ నో యువర్ కస్టమర్ (ఈకేవైసీ) చేపట్టనున్నారు. అందుకు ఇ-పాస్ మిషన్లోనే ప్రత్యేక సాఫ్ట్ వేర్ అనుసంధానించనున్నారు. ప్రస్తుతం రేషన్ బియ్యం తీసుకోవాలంటే వేలిముద్ర వేస్తున్నట్లుగానే, రేషన్ దుకాణానికి వెళ్లి వేలిముద్ర వేయాలి.కార్డులో ఎంత మంది ఉంటే అంతమంది వేలిముద్ర వేయాల్సిందే. ఒకవేళ వేలిముద్ర పడకుంటే ఐరిస్ ద్వారా నిర్ధారించనున్నారు. సదరు ప్రక్రియలో పాల్గొనకుంటే కార్డును రద్దు చేయనున్నారు. కుటుంబసభ్యులు



వేలిముద్ర వేయకుంటే వారి పేరును కార్డు నుంచి తొలగించనున్నారని సమాచారం.ప్రభుత్వం పలుమార్లు బోగస్ కార్డుల ఏరివేత చేపట్టింది. 2018లో రెవెన్యూ, రేషన్ డీలర్లు సంయుక్తంగా ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించారు. అనంతరం 2020లో రేషన్ కార్డుకు ఆధార్ కార్డు అనుసంధానం చేపట్టడంతో బోగస్ కార్డులను తొలగించారు. ఇందులో ఉద్యోగులూ ఉండటం విశేషం. 2016లోనూ 777 మంది ఉద్యోగుల కార్డులను తొలగించారు.సాంకేతిక పరిజ్ఞానం అనర్హులను పట్టిస్తుండగా తాజాగా ఇ-పాస్తో వేలిముద్రల ద్వారా నిర్ధారణ చేయనున్నారు. డి డూప్లికేట్ తరువాతే కొత్త కార్డులు ఈ నెలలోనే కొత్త రేషన్ కార్డుల జారీ ఉంటుందని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతుండగా అదంతా తప్పుడు ప్రచారమని అధికారులు కొట్టి పారేశారు. కాగా డి డూప్లికేట్ పూర్తయ్యాకే కొత్త రేషన్ కార్డుల జారీ ఉంటుందని సమాచారం. పెళ్లయిన వారితో పాటు ఇతర ప్రాంతాల్లో స్థిరపడినవారు, నూతనంగా జన్మించిన పిల్లలను కార్డులో చేర్చుకునేలా వెసులుబాటు కల్పించే అవకాశముంది.

# మళ్లీ చేరికలు




**వరంగల్ :** దాదాపు పక్షం రోజుల పాటు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన ముగించుకుని తిరిగి వచ్చారు. ఢిల్లీకి వెళ్లి వచ్చారు. ఆయన హైదరాబాద్ కు చేరుకుని వెంటనే అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. మొన్నటి వరకూ చేరికలు నిలిచిపోయాయి. ఆషాఢమాసం కావడంతో చేరదామనుకున్న వారు కూడా మంచి ముహూర్తం కోసం ఎదురు చూస్తున్నారు. ఇక శ్రావణ మాసం వచ్చేసింది. మంచి ముహూర్తాలున్నాయి. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా విదేశాల నుంచి రావడంతో తిరిగి కండువాలు కప్పుకోవడం మొదలవుతుందన్న ప్రచారం కాంగ్రెస్ పార్టీలో జోరుగా సాగుతుంది. అనేక మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఇప్పటికే కాంగ్రెస్ అగ్రనేతలతో ట్ లోకి వెళ్లారని తెలిసింది. ఇప్పటికే బీఆర్ఎస్ కు చెందిన ఎనిమిది మంది ఎమ్మెల్సీలు, పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కేసీఆర్ కు అత్యంత సన్నిహితులైన పోచారం శ్రీనివాసరెడ్డి లాంటి వారు కూడా పార్టీని వదలి పెట్టారు. దీంతో మరికొందరు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లు చేరేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది. ఈ మేరకు రేవంత్ రెడ్డి సమక్షంలో వారు పార్టీలో చేరడానికి సిద్ధమవుతున్నారని పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. మరో ఎనిమిది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ నేతలకు టచ్ లో ఉన్నారని చెబుతున్నారు. వీరంతా విడతల వారీగా ఈ నెల 22వ తేదీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరతారన్న టాక్ వినపడుతుంది. బీఆర్ఎస్ లో గెలిచిన ఎమ్మెల్యేలు వరసపెట్టి కాంగ్రెస్ లోకి వెళుతుండటం కొంత గులాబీ పార్టీలో ఆందోళన రేకెత్తిస్తుంది. సిట్టింగ్ ఎమ్మెల్యేలకే తిరిగి టిక్కెట్లు ఇచ్చినా కేసీఆర్ కు వెన్నుపోటు పొడిచి మరీ గెలిచిన ఎమ్మెల్యేలు జంప్ చేయడమేంటని ఆ పార్టీ నేతలు ప్రశ్నిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో వారికి టిక్కెట్లు కూడా రావని, టిక్కెట్ కోసం ఢిల్లీ చుట్టూ ప్రదిక్షిణలు చేయాలని కారు పార్టీ అగ్రనేతలు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అయినా రేవంత్ రెడ్డి మాటలను ఎమ్మెల్యేలు లెక్క చేయడం లేదు. మరో నాలుగేళ్లు అధికార పార్టీలో ఉండటమే మేలన్న అభిప్రాయానికి ఎక్కువ మంది వచ్చినట్లు సమాచారం. అందుకోసమే పెద్దగా పదవులపై హామీలు ఇవ్వకున్నా జంప్ చేయడానికి సిద్ధపడుతున్నారు. నిజానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో నేరుగా కేసీఆర్ మాట్లాడుతున్నారు. పార్టీని వీడతారని అనుమానం వచ్చిన ఎమ్మెల్యేలతో నేరుగా సమావేశమై వచ్చే ఎన్నికల్లో విజయం తమదేనని, పార్టీ మారి ఇబ్బందులు పడవద్దని సుతిమెత్తంగా హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అయినా కేసీఆర్ మాటలు వారి చెవికెక్కడం లేదు. ఎమ్మెల్యేలు ఎక్కువ మంది పార్టీని వీడితే తమను మానసికంగా దెబ్బకొట్టాలని రేవంత్ రెడ్డి ఆలోచిస్తున్నారని కేసీఆర్ భావిస్తున్నారు. అందుకే బయటకు కనిపించకుండా వెళ్లేవారిని మనం ఆపలేమని, కొత్త నాయకత్వంపై దృష్టి సారించాలని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు కేసీఆర్ చెప్పినట్లు తెలిసింది. ఎంతకాలం ఆపుతామని ఆయన అన్నట్లు తెలిసింది. మొత్తం మీద మళ్లీ తెలంగాణలో చేరికలు ఊపందుకోనున్నాయి.

# అట్టుడుకున్న మహారాష్ట్ర




**ముంబై :** కోల్ కతాలో ట్రైనీ డాక్టర్ పై హత్యాచార ఘటన మరువక ముందే మహారాష్ట్రలో నాలుగేళ్ల చిన్నారులపై లైంగిక దాడి ఘటన సంచలనంగా మారింది. మహారాష్ట్ర లోని థానే జిల్లా బద్లాపూర్ పట్టణంలోని ఓ ప్రముఖ పాఠశాలలో ఇద్దరు నాలుగేళ్ల చిన్నారులపై స్వీపర్ లైంగికదాడి ఘటన సంచలనం సృష్టించింది. రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు మిన్నంటాయి. పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్ చిన్నారులపై అఘాయిత్యం చేశాడు. ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడు. ఇటీవల పిల్లలు తీవ్ర నొప్పితో బాధపడుతుండగా, తల్లిదండ్రులు దవాఖానకు తీసుకెళ్లారు. దీంతో అసలు విషయం బయటకు వచ్చింది. దీంతో తల్లిదండ్రులు, బంధువులు పాఠశాలకు చేరుకొని యాజమాన్యాన్ని నిలదీశారు. వారు తమకేమి తెలువదని బుకాయించారు. ఇక విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు రంగంలోకి దిగాయి. ఆందోళనలు చేపట్టారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు స్వీపర్ ను అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు దారితీసింది. పాఠశాల యాజమాన్యం కేవలం క్షమాపణలు చెప్పి, తమ బాధ్యత కాదన్నట్లు ప్రవర్తించడంపై నిరసన కారులు మండిపడ్డారు. ప్రస్తుతం నిరసనకారుల ఆందోళనలతో బద్లాపూర్ అట్టుడుకుతున్నది. ఆందోళనకారులు రోడ్లపైకి వచ్చి బైఠాయించారు. పాఠశాలపై విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘా నేతలు దాడికి దిగారు. ఇక బద్లాపూర్ రైల్వే స్టేషన్ పట్టాలపై ఆందోళనకారులు బైఠాయించారు. దీంతో రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. స్థానిక రైళ్లు పూర్తిగా నిలిచిపోయాయి. ప్రస్తుతం 5 వరకు రైళ్లు స్టేషన్ లోనే వేచిచూస్తున్నాయి. మరికొన్నింటిని దారి మళ్లించారు. ఇక పట్టణంలో పరిస్థితిని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నారు. స్వయంగా సీఎం ఏక్ నాథ్ షిండే ఈ ఘటన పై ఆరా తీశారు. పోలీస్ , ఇతర శాఖల అధికారుల ద్వారా వివరాలు తెప్పించుకున్నారు. బద్లాపూర్ లో ఉన్న ఉన్నతాధికారులతో మంత్రులు పలుమార్లు మాట్లాడారు. అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 12, 13 తేదీల్లో ఈ ఘటన జరిగినట్లుగా తెలుస్తున్నది. పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నదని ఆందోళనకారులు మండిపడుతున్నారు. ఒక్కసారిగా స్థానిక ప్రజలు ఆగ్రహానికి లోనై, పాఠశాలపై దాడికి యత్నించారు. యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అన్ని వర్గాల పిలుపు మేరకు బద్లాపూర్ లో మంగళవారం బంద్ పాటించారు. పెద్ద సంఖ్యలో వ్యాపారులు, రాజకీయ నాయకులు ఇందులో పాల్గొన్నారు.కోల్ కతా వైద్యురాలి ఘటన మరువక ముందే దేశవ్యాప్తంగా ఈ ఘటన పెను సంచలనమైంది. ఆందోళనకారులు పెద్ద ఎత్తున రోడ్లపై కి చేరారు. థానే రోడ్లు, రైల్వే స్టేషన్ జన దిగ్బంధంలో ఉండిపోయింది. పెద్ద ఎత్తున పోలీస్ బలగాలను బద్లాపూర్ వ్యాప్తంగా మోహరించారు. అదనపు బలగాలను రప్పించారు. నిరసనకారులు హింసాత్మక ఘటనలకు పాల్పడకుండా చర్యలు తీసుకుంటున్నారు.ఇక బద్లాపూర్ ఘటనపై సీఎం ఏక్ నాథ్ షిండే స్పందించారు వెంటనే విచారణకు సిట్ ను ఏర్పాటు చేశారు. దోషులను కఠినంగా శిక్షిస్తామని ప్రకటించారు. పాఠశాల ఘటనపై సిట్ ను ఏర్పాటు చేస్తూ డిప్యూటీ సీఎం ఫడ్నవీస్ ఆదేశాలు జారీ చేశారు. ఐజీ ర్యాంక్ సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్ ఆర్తి సింగ్ సారథ్యంలోని బృందం వెంటనే రంగంలోకి దిగింది. బద్లాపూర్ కు చేరుకుంది. కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టు ముందు ఉంచాలని థానే పోలీస్ కమిషనర్ ను ఆదేశించారు. దోషులకు త్వరగా శిక్ష పడేలా చూడాలని ఆదేశించారు.

# ఎమ్మెల్యేలకు రుణమాఫీలు..సోషల్ మీడియాలో వైరల్

**హైదరాబాద్ :** వడ్డించేవాడు మనోడైతే బంతిలో ఎక్కడ కూర్చున్నా మనకు కావాల్సినవి వస్తాయి అంటారు. ఇప్పుడు రుణమాఫీ సంగతి కూడా అలాగే ఉంది. అనర్హులంటూ రైతులకు రుణ మాఫీని దూరం చేస్తున్న రేవంత్ సర్కార్.. అయిన వారికి మాత్రం పైసా నష్టం లేకుండా చేస్తుంది. రుణమాఫీలో పేదోడి పొట్టగొడుతూ పెద్దోళ్ల గల్లాలు నింపుతోంది. ఇప్పటికే రాష్ట్ర రైతాంగం రుణమాఫీ కాలేదని రోడ్డెక్కి ఆందోళనలు చేస్తుంటే, పార్టీ ఎమ్మెల్యేలకు రుణమాఫీ చేసి తన విశాల హృదయాన్ని చాటుకుంది రేవంత్ సర్కార్. పేదల పక్షం అని చెప్పుకోవడం తప్ప చేతల్లో మాత్రం ఏం లేదన్న విమర్శలకు నిదర్శనంగా నిలుస్తోంది. బడా బాబులకు రుణమాఫీ చేస్తూ.. చిన్న సన్నకారు రైతులకు మొండి చేయి చూపిస్తోంది. పెద్ద పెద్ద బంగళాల్లో, మందీమార్బలం ఉండే ఎమ్మెల్యేలకు రుణ మాఫీ చేసిన ప్రభుత్వం సాదాసీదా రైతాంగాన్ని మాత్రం బ్యాంకుల చుట్టూ తిప్పిస్తోంది. సాక్షాత్తు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు రుణమాఫీ అయ్యిందన్న వార్త సరికొత్త చర్చకు దారితీస్తుంది. ఈ జాబితాలో చాలా మంది అధికార ఎమ్మెల్యేలు ఉండటం విశేషం. దీంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డబ్బున్నోళ్లకు రుణమాఫీ చేస్తూ, పేద, దిగువ మధ్యతరగతి రైతులకు అన్యాయం చేసిందని మండిపడుతున్నారు.తెలంగాణలో చాలా మంది రైతులు తమకు రుణమాఫీ కాలేదని ఆందోళన చెందుతున్నారు. రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నారు. బ్యాంకులు, వ్యవసాయాధికారుల చుట్టూ తిరుగుతున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేలకు, నేతలకు మాత్రం రుణమాఫీ కావడం సర్వత్రా చర్చనీయాంశమవుతోంది. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ లాంటినేతలు ఈ జాబితాలో ఉండటం ఆశ్చర్యం కలిగిస్తోంది. తాండూరు డీసీసీబీ బ్యాంకులో ఆయనకు రూ.1.50



లక్షల రుణం మాఫీ అయ్యింది. ఇక ఈ జాబితాలో ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం(రూ.4,00,000), కవ్వంపల్లి సత్యనారాయణ(రూ.1,27, 119), వేముల వీరేశం(రూ.1,20,000), గండ్ర సత్య నారాయణ (రూ.1,50,000), రాందాస్ మాలోత్ (రూ.2,64,292), (రూ.1,31,368), కోరం కనకయ్య(రూ.2,12,780) కూడా ఉన్నారు. వీరికి సంబంధించిన డాక్యుమెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.ఎమ్మెల్యేలకు రుణమాఫీ నేపథ్యంలో రేవంత్ సర్కార్ రుణమాఫీ చేసింది రైతుల కోసమా, లేక కాంగ్రెస్ ఎమ్మెల్యేల కోసమా అన్న ప్రచారం జరుగుతోంది. రాజకీయ పలుకుబడి ఉన్న ఆసాములకు కూడా రుణమాఫీ అవుతోంది కానీ, తమకు మాత్రం కావడం లేదని రైతులు వాపోతున్నారు. అనర్హులుగా తమను జాబితాలో తొలగించిన ప్రభుత్వం? ట్యాక్సులు కట్టగల, డబ్బు, దస్కమున్న ఈ పెద్దలకు ఎలా రుణమాఫీ చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. తమను మాత్రం బ్యాంకుల చుట్టూ తిప్పుతూ, వ్యవసాయ అధికారుల దగ్గరకు వెళ్లమనే చెప్పే ప్రభుత్వం వాళ్లకు ఎలా చేస్తుందని నిలదీస్తున్నారు.

# కిడ్నీలు శాశ్వతంగా డ్యామేజ్ అవడానికి కారణమయ్యే అలవాట్లు..!!



మన శరీరంలోని వ్యర్థాలను, హానికర మలినాలను బయటకు పంపడానికి పనిచేసే అవయవం కిడ్నీలు. వ్యర్థాలను బయటకు పంపడం ద్వారా మనం హెల్తీగా ఉంటాం. మీరు మద్యం సేవించేవాళ్లు లేదా స్మోక్ చేసే వాళ్లు మాత్రమే కావాల్సిన అవసరం లేదు.. కిడ్నీలు డ్యామేజ్ అవడానికి ఇలాంటి అలవాట్లు లేకపోయినా.. మరికొన్ని హ్యాబిట్స్ కారణమవుతాయి. స్మోకింగ్ నుంచి యూరిన్ పాస్ చేయకుండా ఆపడం వరకు.. చాలా అలవాట్లు.. కిడ్నీలు ముందుగానే డ్యామేజ్ అవడానికి కారణమవుతాయి. ఎలాంటి పొరపాట్లు, అలవాట్ల వల్ల.. కిడ్నీలు.. శాశ్వతంగా డ్యామేజ్ అవుతాయో తెలుసుకుందాం.. ఎక్కువ సాల్ట్ ఒకవేళ మీకు చాలా ఎక్కువ ఉప్పు తినే అలవాటు ఉంటే.. ఇప్పుడే మానేయండి. ఉప్పులో ఉండే సోడియం.. బ్లడ్ ప్రెజర్ ని పెంచి.. కిడ్నీలపై దుష్ప్రభావం చూపుతుంది. యూరిన్ కి వెళ్లకుండా ఆపుకోవడం యూరిన్ కి వెళ్లాల్సి ఉన్నా కూడా.. కొంతమంది మళ్లీ వెళ్దాం



అనుకుంటూ.. అలాగే ఉండిపోతారు. కానీ.. ఇలా చేయడం వల్ల.. బ్లాడర్ ఫుల్ అయిపోయి.. యూరిన్ రిఫ్లక్స్ కి కారణమవుతుంది. అలాగే యూరిన్ మళ్లీ.. కిడ్నీల్లోకి వెళ్లిపోవడం వల్ల.. కిడ్నీ ఇన్ఫెక్షన్ సమస్య వస్తుంది. ఎక్కువ మెడిసిన్స్ చాలా ఎక్కువ మెడిసిన్స్ తీసుకునే అలవాటు ఉంటే.. వెంటనే మానేయండి. యాంటీ బయోటిక్స్, పెయిన్ కిల్లర్స్ ని ఎక్కువగా ఉపయోగించడం వల్ల.. చిన్న చిన్న సమస్యలు తీసుకొస్తాయి. ఈ మందులు కిడ్నీలపై కూడా దుష్ప్రభావం చూపుతాయి. సిగరెట్స్, టొబాకో సిగరెట్స్ తాగడం, ఎక్కువ పొగాకు నమలడం వల్ల.. శరీరంలో క్రిములు ఏర్పడటానికి కారణమవుతాయి. దీనివల్ల కిడ్నీలు శాశ్వతంగా డ్యామేజ్ అవుతాయి. అలాగే స్మోకింగ్, పొగాకు వంటివి.. బ్లడ్ ప్రెజర్ పై కూడా దుష్ప్రభావం చూపుతాయి. మాంసం ఎక్కువగా మాంసాహారంలో ఎక్కువ ప్రొటీన్ ఉంటుంది. కాబట్టి పరిమితి మించి.. ఎక్కువ నాన్ వెజిటేరియన్ ఫుడ్స్ తీసుకోవడం వల్ల.. కిడ్నీలపై మెటబాలిజం ఒత్తిడి పెరిగి.. కిడ్నీ స్టోన్స్ ఏర్పడతాయి. సరిగా నిద్రపోకపోవడం సరిపడా నిద్రపోకపోయినా.. కిడ్నీలు డ్యామేజ్ అవడానికి



కారణమవుతాయి. ఇది బ్లడ్ ప్రెజర్ కూడా పెరగడానికి కారణమై.. గుండె వ్యాధులు వచ్చే రిస్క్ ఎక్కువగా ఉంటుంది. ఇన్ఫెక్షన్స్ జలుబు, దగ్గు, టాన్సిల్స్ వంటి ఇన్ఫెక్షన్స్ ని నిర్లక్ష్యం చేస్తే.. వాటి ద్వారా ఉత్పత్తి అయ్యే బ్యాక్టీరియా.. కిడ్నీల్లో వాపు రావడానికి కారణమవుతాయి. కూల్ డ్రింక్స్ జపాన్ అధ్యయనాల ప్రకారం కూల్ డ్రింక్స్ లో ఆర్థోఫోస్ఫోరిక్ యాసిడ్ ఉంటుంది. ఇది.. కిడ్నీలను డ్యామేజ్ చేస్తుంది. కాబట్టి.. అప్పుడప్పుడు కూల్ డ్రింక్స్ తీసుకోవచ్చు కానీ.. చాలా ఎక్కువగా తీసుకోవడం మంచిది కాదు. ఎక్కువగా లేదా తక్కువగా నీళ్లు తాగడం శరీరంలో నుంచి మలినాలను బయటకు పంపడానికి నీళ్లు సహాయపడతాయి. అయితే తక్కువ నీళ్లు తాగితే.. శరీరంలో మలినాలు అలాగే పేరుకుపోయి.. కిడ్నీ పనితీరుపై దుష్ప్రభావం చూపుతుంది. మరీ ఎక్కువగా నీళ్లు తాగితే.. కిడ్నీలపై ఒత్తిడి పెరుగుతుంది. ఎక్కువగా తినడం ఎక్కువగా తినడం వల్ల.. బరువు పెరగడానికి, కిడ్నీ డ్యామేజ్ అవడానికి ఎక్కువ అవకాశాలుంటాయి. ఎక్కువ ఆహారం తీసుకుంటే.. కిడ్నీలు సాధారణంగా కంటే.. ఎక్కువగా పనిచేయాల్సి వస్తుంది.

# బెల్లీ ఫ్యాట్ కరిగించుకోవాలంటే ఈ కామన్ హ్యాబిట్స్ ను స్టాప్ చేయండి..!?

బెల్లీ ఫ్యాట్ ను కరిగించుకోవడం కొంచెం కష్టమే. పొట్ట ఉదరంలో ఫ్యాట్ చేరడం చాలా సులభమే. అయితే దీన్ని కరిగించుకోవడమే చాలా కష్టం. కష్టమైనా పర్వాలేదు కష్టపడి పొట్ట కరిగిస్తే, అనారోగ్య సమస్యలను నివారించుకోవడ మధ్య కాలంలో ప్రజల్లో హెల్తీ మీద మాత్రమే కాదు, హెల్త్ తో పాటు, బ్యూటీ కాన్షియస్ నెస్ కూడా ఎక్కువగా పెరుగుతోంది. ఇంతకు ముందు ఎలా ఉన్నా, ఈ మోడ్రన్ యుగంలో మాత్రం నాజూగ్గా, హెల్తీగా ఉండాలని కోరుకునే వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్నది. ఇక్కడ గుర్తుంచుకోవల్సి ఒక ముఖ్య విషయమేంటంటే..? మోడ్రన్ యుగంలో అన్ని మోడ్రన్ గా..ఇన్ స్టాంట్ గా అందుబాటులో ఉన్నాయి. ఆహారాలతో సహాయ ఇన్ స్టాంట్ ఫుడ్స్ బయట దొరుకుతుండటంతో ఇంటి ఫుడ్స్ కంటే బయట ఫుడ్స్ కు ఎక్కువగా అలవాటు పడుతున్నారు. దాంతో ఆరోగ్య సమస్యలతో పాటు, క్రమంగా బరువు కూడా పెరుగుతున్నారు. బరువు పెరిగితే ఒకే కానీ, బరువుతో పాటు చిరు బొజ్జ పెరిగితే ఇక అంతే సంగతులు..? అమ్మాయిలైనా, అబ్బాయిలైన చిరుబొజ్జ కనబడనివ్వకుండా చేసుకుంటే, అందంగా, ఆకర్షనీయంగా కనబడుతారు. అలా అయితే చిరుబొజ్జ (బెల్లీ ఫ్యాట్)ను కరిగించుకోవడం ఎలా? మునపటిలా అందంగా...నాజుగ్గా మారడం ఎలా...? బెల్లీ ఫ్యాట్ ను కరిగించుకోవడం కొంచెం కష్టమే. పొట్ట ఉదరంలో ఫ్యాట్ చేరడం చాలా సులభమే. అయితే దీన్ని కరిగించుకోవడమే చాలా కష్టం. కష్టమైనా పర్వాలేదు కష్టపడి పొట్ట కరిగిస్తే, అనారోగ్య సమస్యలను నివారించుకోవడంతో పాటు, అందంగా..నాజుగ్గా కనబడుతారు. బిజీ లైఫ్ స్టైల్, డెస్క్ జాబ్ చేసే వారిలో బెల్లీ ఫ్యాట్ సమస్యలను మరింత అధ్వాన్నంగా మార్చుతాయి..! ఇటు వంటి అన్ అట్రాక్టివ్ బెల్లీని ఎవ్వరూ ఇష్టపడరు. స్త్రీ, పురుషులతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ బరువు సమస్యల్లో ఒకటిగా బెల్లీ ఫ్యాట్ సమస్యను చాలా మంది, ఎక్కువగా ఫేస్ చేస్తున్నారు. బెల్లీ ఫ్యాట్ ను కరిగించుకోవడం కోసం చాలా సందర్భాల్లో డైట్ , వ్యాయామాలు చేసినా ఫలితం మాత్రం ఎఫెక్టివ్ గా కనబడదు. ఇటువంటి సమయంలో ఏం చేయాలి? బెల్లీ ఫ్యాట్ సమస్యలు మరింత అధ్వాన్నంగా మారక ముందే కొన్ని కామన్ హ్యాబిట్స్ ను స్టాప్ చేయాలి. ఈ హ్యాబిట్స్ ను కంట్రోల్ చేయడం వల్ల బెల్లీ ఫ్యాట్ సమస్యను తగ్గించుకోవచ్చు.. సోషియల్ మీడియా అడిక్షన్ : సోషియల్ మీడియాలో ఎవరైతే యాక్టివ్ గా ఎక్కువ సమయం గడుపుతుంటారో వారిలో హంగర్ బెల్లీ పెరుగుతుంది. ఎక్కువ గంటలు కూర్చొనే ఉండటం వల్ల బెల్లీ ఎక్కువగా పెరుగుతుంది. దీన్ని నివారించుకోవాలంటే, లాంగ్ సిట్టింగ్ అవర్స్ ను తగ్గించాలి. అరకగంటకొకసారి లేచి తిరిగుతుండాలి. స్ట్రెచ్ అవ్వాలి. ఫ్రూట్ జ్యూస్ లు తాగడం మానేయాలి: బెల్లీ ఫ్యాట్ కరిగించుకోవాలంటే, రెగ్యులర్ గా ఫ్రూ జ్యూస్ లు తాగడం మానేయాలి. ఇంకా కొన్ని క్యాలరీలు, స్వీట్స్ వంటి బెల్లీ ఫ్యాట్ కు కారణమవుతాయి. కాబట్టి, కొన్ని హైక్యాలరీ ఫ్రూట్స్ కు దూరంగా ఉండాలి. ప్రొబయోటిక్స్ లోపం పెరుగు, యోగర్ట్ వంటి ప్రొబయోటిక్ ఫుడ్స్ ను తినకపోవడం రెగ్యులర్ గా తినకపోవడం వల్ల పొట్ట పెద్దగా పెరుగుతుంది. ప్రొబయోటిక్స్ ను రెగ్యులర్ డైట్ లో చేర్చుకోవడం వల్ల హెల్తీ గౌట్ బ్యాక్టీరియాను పొట్టలో పెంచుతుంది. దాంతో తిన్న ఆహారాలు త్వరగా జీర్ణమయ్యేలా చేసి, బెల్లీ ఫ్యాట్ పెరగడకుండా హెల్తీ బ్యాక్టీరియా సహాయపడుతాయి! డైల్ ప్లాన్ ఫాలో అవ్వకపోవడం నేచురల్ గా బెల్లీ ఫ్యాట్ కరిగించుకోవాలంటే, డైట్ ప్లాన్ తప్పనిసరిగా ఫాలో అవ్వాలి. స్ట్రిక్ట్ గా డైట్ ను ఫాలో అవ్వకపోతే, బయట ఆహారాలకు ఎక్కువగా అలవాటు పడుతారు. జంక్ ఫుడ్స్, స్వీట్స్ వంటి ఎక్స్ ట్రా క్యాలరీలున్న ఆహారాలను తినడం వల్ల బెల్లీ ఫ్యాట్ పెరుగుతుంది. స్ట్రెస్ తో ఎక్కువ తినడం మానేయాలి స్ట్రెస్ లో ఉన్నప్పుడు ఎక్కువ ఆహారాలను తినడం ఆరోగ్యానికి చాలా హానికరం, అదే విధంగా బెల్లీ ఫ్యాట్ కూడా వేగంగా పెరుగుతు?ంది. కాబట్టి స్ట్రెస్ ను తగ్గించుకోవడానికి ఇతర మార్గాలు చూసుకోవాలి. క్రమంగా బెల్లీ తగ్గించాలి.! భోజనం స్కిప్ చేయడం బెల్లీ ఫ్యాట్ ను మరింత అధ్వాన్నంగా మార్చడంలో టైమ్ టు టైమ్ భోజనం తినకపోవడం. మీల్స్ ను స్కిప్ చేయడం వల్ల మెటబాలిజం రేటు తగ్గుతుంది. ఇలా చేడయం వల్ల తర్వాత భోజనంలో ఎక్కువ ఆహారాలను తీసుకోవడం వల్ల బెల్లీ ఫ్యాట్ క్రమంగా పెరుగుతుంది.! టెలివిజన్ మీల్స్: టీవీ ముందు కూర్చొని భోజనం చేయడం వల్ల మీరు ఎంత క్వాంటిటీ తింటున్నారో మీకే తెలియదు. మోతాదకు మించి తినడం వల్ల బెల్లీ ఫ్యాట్ ఎక్కువ అవుతుంది.

# "కంటి చూపు" మెరుగ్గా ఉంచే 8 హెల్తీ సూపర్ ఫుడ్స్ ..!!




వయసైన తర్వాత కంటి సమస్యలు రావడం సహజం.కానీ, ఇలా చిన్నవయస్కుల్లో,మధ్యవయస్సు వారిలో కంటి సమస్యలు ఇబ్బంది పెడుతుంటే మాత్రం ప్రారంభ దశలోనే తగిన జాగ్రత్తలు తీసుకుని కంటి చూపును మెరుగుపరుచుకోవడం మంచిది. "ఐ"సైట్ ఈ మధ్య కాలంలో పిల్లల్లో ఎక్కువగా కనిపిస్తున్న సమస్య. కుటుంబంలో చిన్న పిల్లలున్నప్పుడు, వారు చిన్న వయస్సు నుండే కళ్ళ అద్దాలు పెట్టుకుంటే ఎలా ఉంటుంది.? చాలా బాధ గా అనిపిస్తుంది. ఈ వయస్సుకే కళ్ళ అద్దాల వాడటమా అని ప్రశ్న మనస్సులో వేదన కలిగిస్తుంది? ప్రస్తుత మోడ్రన్ ప్రపంచంలో కంప్యూటర్స్, మొబైల్ ఫోన్స్ ఇతర గాడ్జెట్స్ ను ఎక్కువగా వాడటం వల్ల కంటి సమస్యలను వెంటాడుతున్నాయి. నిద్రలేచినప్పటి నుండి తిరిగి రాత్రి పడుకొనే వరకు ఏదో ఒక రకంగా ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ ను ఎక్కువగా ఉపయోగించడం వల్ల కంటి చూపు దెబ్బతుంటుంది. చిన్న పిల్లల్లోనే కాదు, పెద్దవారిలో కూడా ఐసైట్ పెరుగుతున్నది. ఫేస్ బుక్స్, ట్విట్టర్, బ్లాగ్స్, మొబైల్స్ ను లేట్ నైట్ వరకూ సోషియల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ, గాడ్జెట్స్ ను ఎక్కువగా వాడటం వల్ల ఆలస్యంగా అయినా సరే కంటి చూపు మందగిస్తున్నాయి. కంటి సమస్యలను దూరం చేసుకోవడానికి కొన్ని ప్రత్యేకమైన ఆహారాలు అందుబాటులో ఉన్నాయి. హెల్తీ ఐసైట్ పొందడానికి మీ డైలీ డైట్ లో వీటిని తప్పనిసరిగా చేర్చుకోవాలి. వీటిని రెగ్యులర్ గా తినడం వల్ల కంటికి సంబంధించిన సమస్యలను తగ్గించుకోవచ్చు . వయస్సైన తర్వాత కంటి సమస్యలు రావడం సహజం. కానీ, ఇలా చిన్న వయస్కుల్లో మరియు మధ్యవయస్సు వారిలో కంటి సమస్యలు ఇబ్బంది పెడుతుంటే మాత్రం ప్రారంభ దశలోనే తగిన జాగ్రత్తలు తీసుకుని కంటి చూపును మెరుగుపరుచుకోవడం చాలా అవసరం. కళ్ళు మంటలు, కళ్ళలో దురద, చీకాకు , కళ్ళలో డ్రైనెస్ వంటి లక్షణాలన్నీ కళ్ళ సమస్యలకు సంబంధించిన ప్రారంభ లక్షణాలు. ఈ సమస్యలను నివారించుకోవడానికి ఐడ్రాప్స్, ఐ జెల్స్ ను అప్లై చేసుకుంటుంటాము. అయితే, వీటికంటే నేచురల్ రెమెడీస్ ను ఉపయోగించడం కంటి ఆరోగ్యానికి చాలా మంచిది. కంటి చూపు ఆరోగ్యంగా ఉండాలంటే ఈక్రింది సూచించిన ఆహారాలను రెగ్యులర్ డైట్ లో చేర్చుకోవడం ఉత్తమం..కివి ఫ్రూట్స్ : కివి ఫ్రూట్స్ లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది ఇమ్యూనిటి లెవల్స్ ను పెంచుతుంది. అలాగే స్ట్రెస్ తో పోరాడుతుంది, ఐస్ట్రెయిన్ తగ్గిస్తుంది. ఐసైట్ ను మెరుగుపరుస్తుంది. ఆరెంజెస్ : ఆరెంజెస్ లో కూడా విటమిన్ సి ఎక్కువ, రెగ్యులర్ గా ఆరెంజెస్ తినడం వల్ల కంటి సమస్యలను నివారించడంలో గ్రేట్ గా సహాయపడుతుంది. మంచి కంటి చూపును అందిస్తుంది. క్యారెట్ జ్యూస్ : క్యారెట్స్ లో విటమిన్ ఎ, కెరోటినాయిడ్ కంటెంట్ అధికంగా ఉంటుంది. హెల్తీ ఐసైట్ మెరుగుపరచడానికి ఇది బెస్ట్ జ్యూస్ . పసుపు : పురాతన కాలం నుండి వాడుకలో, ఆయుర్వేదంలో ఉండే ఔషధ దినుసు పసుపు, ఇందులో విటమిన్ ఎ, బి, మరియు ఇలు పుష్కలంగా ఉన్నాయి. ఇంకా ఇందులో యాంటీఆక్సిడెంట్స్ అధికంగా ఉన్నాయి. ఇవి కాంటరాక్ట్స్ ను నివారిస్తుంది. టమోటోలు: టమోటోల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. టమోటో ఒక బెస్ట్ ఫుడ్ .ఇది కంటిచూపును మెరుగుపరుస్తుంది. కళ్ళను ఆరోగ్యంగా ఉంచుతుంది ఆలివ్ ఆయిల్ : ఆలివ్ ఆయిల్లో విటమిన్స్, యాంటీఆక్సిడెంట్స్ అధికంగా ఉంటాయి. కంటి చూపును ఆరోగ్యంగా ఉంచడంలో ఆలివ్ ఆయిల్ గ్రేట్ గా సహాయపడుతుంది. అవొకాడో : కంటి ఆరోగ్యానికి తినాల్సిన ఫుడ్స్ లో అవొకాడో ఒకటి, అవొకాడో కంటి ఆరోగ్యాన్ని మెరుగువరచడానికి గొప్పగా సహాయపడుతుంది. నట్స్ : డ్రై నట్స్ లో ముఖ్యంగా బాదం, హాజల్ నట్స్, పీనట్స్, విటమిన్ ఇలు గ్రేట్ గా ఉన్నాయి. కళ్ళ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి ఇది గ్రేట్ రెమెడీ. ఇవే కాకుండా కొన్ని కంటికి సంబంధించిన వ్యాయామాలు చేయడం వల్ల కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి .

# నిజమా....? 100 % జుట్టు రాలడం తగ్గించే జామ, జామ ఆకులు..!



పతి ఒక్కరిలో జుట్టు రాలడం సహజం. జుట్టు రాలడం వందశాతం అరికట్టగలమో లేదో తెలియదు కానీ, జుట్టు రాలడం అరకట్టడంలో జామ ఆకులు ఎఫెక్టివ్ గా సహాయపడుతాయి. జుట్టు రాలడం అరికట్టడం మన చేతుల్లోనే ఉంటుంది. ఎన్నో హోం రెమెడీస్ ను ప్రయత్నించి ఉంటాము. జుట్టు రాలడం తగ్గించడంలో జామ ఆకులు కూడా ఎఫెక్టివ్ గా పనిచేస్తాయి. జామ ఆకుల్లో ఉండే విటమిన్ బి3, బి5 మరియు బి6 హెయిర్ డ్యామేజ్ కాకుండా నివారిస్తుంది. జుట్టు రాలడం అరికడుతుంది. ఇంకా విటమిన్ ఎ మరియు సి లు కొత్తగా హెయిర్ ఫాలీసెల్స్ ను ప్రోత్సహిస్తుంది. ఇంకా చెప్పాలంటే జామ ఆకుల్లో 9% పొటాషియం, 2%జింక్ , మరియు 2% ప్రోటీన్లు ఉంటాయి. ఇది తలలో చీకాకు, దురద, చుండ్రు నివారించి, హెయిర్ ఎలాసిటిని పెంచుతుంది. జుట్టును స్మూత్ గా మార్చుతుంది. ఇంకా జామ ఆకుల్లో ఉండే లైకోపిన్ ఫ్రీరాడికల్ కు వ్యతిరేకంగా రక్షణ కల్పిస్తూ మరో స్కిన్ లేయర్ ఏర్పడుటకు సహాయపడుతుంది. క్యూటికల్స్ మూసుకునేలా చేసి, మొత్తం హెయిర్ హెల్త్ ను ప్రోత్సహిస్తుంది. జామ ఆకుల్లో అనేక ప్రయోజనాలు దాగున్నాయి, అంతే కాదు ఇది చాలాప్రభావితంగా పనిచేస్తుంది .అందువల్ల రోటీన్ గా ఉపయోగించకపోవడమే మంచిది. కొన్ని పరిశోధనలు జరిపిన తర్వాత జుట్టు పెరుగుదలకు జామ ఆకులను ఎలా ఉపయోగించాలి అని సింపుల్ టిప్స్ ను సూచించడం జరిగింది. జామ ఆకులు: గుప్పెడు జామ ఆకులను ఒక కప్పు నీటిలో వేసి మరిగించాలి. 15 నుండి 20 నిముషాల వరకూ ఉడికించిన తర్వాత , స్టౌ ఆఫ్ చేసి, గది ఉష్ణోగ్రతలో ద్రవాన్ని చల్లార్చి వడగట్టాలి. ఈ నీటిని తలకు మొత్తం అప్లై చేయాలి. ఒక గంట తర్వాత తలను శుభ్రం చేసుకోవాలి. ఎఎఆఇా : ఊనీలి బినీ ణవబి శ్రీనీనిణ ష్ట్రజీతితీ ఎఎ బీబతినిణ ణతినిణవతీ తీబీతిఇవ ఖనీలివతీవట ఎఎ జామ, తేనె, నిమ్మరసం: బాగా పండిన జామకాయను తీసుకుని, మెత్తగా చేయాలి. తర్వాత అందులో ఒక టేబుల్ స్పూన్ తేనె మరియు 10 చుక్కల నిమ్మరసం మిక్స్ చేయాలి. ఈ పదార్థాలన్నీ కలగలిసే వరకూ మిక్స్ చేయాలి. తర్వాత జుట్టును తడిచేసి, పాయలుగా విడదీసి, ఈ మాస్క్ ను అప్లై చేయాలి. ఈ జామకాయ మాస్క్ ను జుట్టు పొడవునా అప్లై చేసిన, 40 నిముషాల తర్వాత షాంపు, కండీషన్ తో శుభ్రం చేసుకోవాలి. ు విటమిన్ ఇ, కొబ్బరి నూనె, జామ అరకప్పు కొబ్బరి నూనెను తక్కువ మంట మీద వేడిచేయాలి. విటమిన్ ఇ క్యాప్స్యూల్స్ ను బ్రేక్ చేసి, రెండుగా విడగొట్టి అందులోని నూనెను కొబ్బరి నూనెలో వేయాలి. దీనితోపాటు జామకాయ జ్యూస్ కూడా వేసి మిక్స్ చేయాలి. 15 నిముషాలు సిమ్ లో పెట్టి. తర్వాత జుట్టుపొడవునా, తలకు అప్లై చేయాలి. షవర్ క్యాప్ పెట్టుకుని, 1గంట తర్వాత షాంపు, కండీషనర్ తో తలస్నానం చేయాలి. గుడ్డు, జామ: జామకాయ హెర్బల్ హెయిర్ మాస్క్ వల్ల జుట్టు పెరుగుదలకు , హెయిర్ రూట్స్ బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. చిన్న బౌల్ తీసుకుని, అందులో బాగా పండిన జామ కాయను మెత్తగా చేసి వేయాలి. తర్వాత అందులో ఒక ఎగ్ వైట్ వేసి మొత్తం మిశ్రమం మిక్స్ చేయాలి. దీన్ని తలకు జుట్టు పొడవునా అప్లై చేయాలి. 40 నిముషాల తర్వాత తలకు మసాజ్ చేసి, షాంపుతో తలస్నానం చేయాలి. జామ , కోకనట్: జామ ఆకులను ఒక కప్పునీటిలో వేసి 10 నిముషాలు మీడియం మంట మీద ఉడికించాలి. తర్వాత క్రిందికి దింపి, ఆకులను మెత్తగా పేస్ట్ చేసుకోవాలి. తర్వాత ఇందులో కొబ్బరి నూనెను మిక్స్ చేయాలి. ఈ పేస్ట్ ను తలకు జుట్టు పొడవున అప్లై చేయాలి. 15 నిముషాలు మసాజ్ చేసి, అలాగే ఉంచి, ఒక గంట తర్వాత షాంపుతో శుభ్రం చేసుకోవాలి. శీకాయ, జామ, బాదం ఆయిల్ : జామ ఆకులను ఎండలో ఎండబెట్టి, తర్వాత మెత్తగా పౌడర్ చేసుకోవాలి.తర్వాత శీకాకాయ పొడి, జామఆకుల పొడిని సమంగా తీసుకుని, అందులో 10 చుక్కల బాదం నూనెను మిక్స్ చేయాలి. కొద్దిగా నీళ్ళు కలుపుకుని, మెత్తగాపేస్ట్ చేసుకోవాలి. దీన్ని తడి జుట్టుకు అప్లై చేయాలి. ఒక గంట తర్వాత తలస్నానం చేయాలి. ఈ హెర్బల్ మాస్క్ ను వారానికొకసారి వేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. జామ టీ: జామ ఆకుల టీబ్యాగ్స్ ఉపయోగించి గోవా టీని తాగొచ్చు. టీబ్యాగ్స్ ను వేడినీటిలో డిప్ చేసి తీసి, అందులో కొద్దిగా తేనె మిక్స్ చేసి తాగాలి. అలాగే గోరువెచ్చాగా ఉన్న నీటిని తలకు కూడా పోసుకోవచ్చు. అవొకాడో, జామ, రోజ్మేరీ ఆయిల్ : బాగా పండిన అవొకాడోను , జామకాయను స్మూత్ గా పేస్ట్ చేసుకోవాలి. ఒక టేబుల్ స్పూన్ రోజ్మెరీ ఆయిల్ ను మిక్స్ చేసి, తర్వాత తడి జుట్టుకు అప్లై చేయాలి. షవర్ క్యాప్ పెట్టుకుని, ఒక గంట తర్వాత షాంపుతో తలస్నానం చేయాలి. కొబ్బరి పాలు, జామ ఆకులు: జుట్టు రాలడం నివారించడంలో జామ ఆకులు గ్రేట్ గా సహాయపడుతాయి. ఒక కప్పు కొబ్బరి పాలు , అందులో ఎండిన జామ ఆకుల పొడి మిక్స్ చేయాలి. కాటన్ సహాయంతో తల మొత్తానికి అప్లై చేయాలి. మొత్తం అప్లై చేసిన తర్వాత మసాజ్ చేయాలి. ఒక గంట తర్వాత షాంపుతో తలస్నానం చేయాలి. జామకాయ: జామకాయలో గ్రేట్ బెనిఫిట్స్ దాగున్నాయి, కాబట్టి, దీన్ని రెగ్యులర్ డైట్ లో చేర్చుకోవడం మంచిది.

# ఆ రంగాల్లో పెట్టుబడితో లాభాల పంట.. దీర్ఘకాలిక పెట్టుబడితో రాబడికి హామీ



ప్రపంచంలో టెక్నాలజీ రంగం కొత్త పుంతలు తొక్కుతుంది. ముఖ్యంగా పెరిగిన టెక్నాలజీ కారణంగా కొత్త అవకాశాలు కూడా అందుబాటులోకి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో పెట్టుబడిదారుల ఆలోచనా విధానలు కూడా మారుతున్నాయి. ముఖ్యంగా కొత్త, అభివృద్ధి చెందుతున్న రంగాలలో పెట్టుబడి పెట్టడం లాభదాయకంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో భవిష్యత్‌లో మంచి రాబడినిచ్చే రంగాలపై పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతున్నారు. ప్రపంచంలో టెక్నాలజీ రంగం కొత్త పుంతలు తొక్కుతుంది. ముఖ్యంగా పెరిగిన టెక్నాలజీ కారణంగా కొత్త అవకాశాలు కూడా అందుబాటులోకి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో పెట్టుబడిదారుల ఆలోచనా విధానలు కూడా మారుతున్నాయి. ముఖ్యంగా కొత్త, అభివృద్ధి చెందుతున్న రంగాలలో పెట్టుబడి పెట్టడం లాభదాయకంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో భవిష్యత్‌లో మంచి రాబడినిచ్చే రంగాలపై పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతున్నారు. కాబట్టి పెరుగుతున్న టెక్నాలజీ నేపథ్యంలో ఏయే రంగాల్లో పెట్టుబడితో అధిక రాబడి ఆర్జించవచ్చో? ఓ సారి తెలుసుకుందాం. ఆర్టిఫిషియల్ టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్నందున ఈ రంగం అభివృద్ధికి పెట్టే పెట్టుబడి రాబోయే సంవత్సరాల్లో గణనీయమైన రాబడిని అందిస్తుంది. 2024 ప్రైవేట్ పెన్షన్ బేరోమీటర్ నివేదికలో క్యాపిటల్ గ్రూప్ విశ్లేషకులు పేర్కొన్న అనేక ప్రాంతాలలో ఏఐ ఒకటిగా. కొలంబియా థ్రెడ్‌నీడిల్, క్యాపిటల్ గ్రూప్‌ల సహకారంతో రూపొందించిన నివేదికలో కృత్రిమ మేధస్సు, ఆరోగ్య సంరక్షణ సేవలు, ప్రపంచ వాణిజ్య మార్పులు, వ్యవసాయంలో భవిష్యత్తు పెట్టుబడి ఎంపికలు ఉన్నాయి. రాబోయే సంవత్సరాల్లో ఏఐ అన్ని రంగాల్లో విస్తరిస్తుందని నిపుణులు భావిస్తున్నారు. తయారీ లేదా ఆరోగ్య సంరక్షణలో అయినా ఏఐ ప్రతిచోటా ప్రత్యేక ముద్రను వేస్తుందని వివరిస్తున్నారు. అమెజాన్ వంటి పెద్ద కంపెనీలు ఏఐ పవర్డ్ రోబోట్‌లను తయారు చేస్తున్నాయి. ఇవి పనిని చాలా వేగంగా, సులభంగా చేస్తాయి. ఏఐ వల్ల ఉద్యోగాల్లోనూ పెద్ద సంక్షోభం ఏర్పడుతుందనేది వేరే విషయం. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, టాటా ఎల్క్సీ వంటి భారతదేశంలో ఏఐపై పని చేస్తున్నాయి. ఆరోగ్య సంరక్షణ సేవల రంగం కూడా వేగంగా మారుతోంది. ఒక కొత్త సాంకేతికత సెల్ థెరపీ, దీనిలో కణాలు శరీరం వెలుపల మారుస్తారు. ముఖ్యంగా వ్యాధిని నయం చేయడానికి సెల్ థెరపీ కీలక పాత్ర పోషిస్తుంది. క్యాన్సర్, మధుమేహం వంటి వ్యాధుల చికిత్సను సులభతరం చేసే జీన్ సైలెన్సింగ్ వంటి సాంకేతికతలపై పరిశోధనలు జరుగుతున్నాయి. పెద్ద పెద్ద ఫార్మాస్యూటికల్ కంపెనీలు ఈ దిశగా పెద్దఎత్తున పెట్టుబడి పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ కంపెనీలలో పెట్టుబడి పెట్టడం దీర్ఘకాలికంగా మెరుగ్గా ఉంటుంది. కరోనా కాలం నుండి ప్రపంచవ్యాప్తంగా వస్తువుల సరఫరా పెద్ద మార్పులు వచ్చాయి. ప్రస్తుతం కంపెనీలు చైనాకు దూరంగా ఇతర దేశాలలో వస్తువులను తయారు చేయడం ప్రారంభించాయి. ఆగ్నేయాసియా, లాటిన్ అమెరికా దేశాలు దీని వల్ల లబ్ధి పొందుతున్నాయి. ఈ విషయంలో మెక్సికో ముందంజలో ఉంది. ముఖ్యంగా మంచి మౌలిక సదుపాయాల కారణంగా చైనాకు చెందిన కొన్ని కంపెనీలు భారతదేశంలో పెట్టుబడులు పెట్టడం ప్రారంభించాయి. అలాగే వ్యవసాయ రంగంలో కొత్త టెక్నాలజీల సాయంతో రైతులు మరింత దిగుబడి సాధిస్తున్నారు.

# ఇలా చేస్తే మీ క్రెడిట్ స్కోర్‌ను పరుగులు పెడుతుంది.. చిన్న చిట్కాలే కానీ రిజల్ట్ పక్కా..




క్రెడిట్ స్కోర్ పెంచుకోవడానికి చిన్న టికెట్ రుణాలు చాలా ఉపయోగపడతాయి. వాటిని తీసుకోవడాన్ని ప్రారంభించాలి. చిన్న టికెట్ రుణాలు అంటే చెల్లించడానికి చాలా సులభంగా ఉండే చిన్న రుణాలు. వీటిని తీసుకున్న తర్వాత ప్రతినెలా వాయిదాలు సక్రమంగా చెల్లించాలి. చిన్న రుణాలే కాబట్టి ఆర్థిక భారం ఉండదు. జీవితంతో ఉన్నత స్థానానికి చేరుకోవాలని, ఆర్థికంగా విజయం సాధించాలని ప్రతి ఒక్కరూ కోరుకొంటారు. అందుకోసం చాలా రకాలుగా శ్రమిస్తారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి అనేక ప్రణాళికలు వేసుకుంటారు. వాటిలో బలమైన క్రెడిట్ స్కోర్‌ను నిర్మించుకోవడం కూడా ఒకటి. ఆర్థిక స్థిరత్వం, భవిష్యత్తులో మెరుగైన ఆర్థిక అవకాశాలను పొందేందుకు అది చాలా అవసరం. మెరుగైన క్రెడిట్ స్కోర్ కారణంగా అనుకూలమైన రుణ నిబంధనలు, తక్కువ వడ్డీ రేట్లు తదితర ప్రయోజనాలు కలుగుతాయి. అయితే క్రెడిట్ స్కోర్‌ను ఎలా పెంచుకోవాలో చాలామందికి తెలియదు. ముఖ్యంగా యువతకు ఈ విషయంపై అవగాహన ఉండదు. ఈ ఐదు చిట్కాలను పాటించి క్రెడిట్ స్కోర్ ను మెరుగుపర్చుకోవచ్చు.

చిన్న రుణాలు..

క్రెడిట్ స్కోర్ పెంచుకోవడానికి చిన్న టికెట్ రుణాలు చాలా ఉపయోగపడతాయి. వాటిని తీసుకోవడాన్ని ప్రారంభించాలి. చిన్న టికెట్ రుణాలు అంటే చెల్లించడానికి చాలా సులభంగా ఉండే చిన్న రుణాలు. వీటిని తీసుకున్న తర్వాత ప్రతినెలా వాయిదాలు సక్రమంగా చెల్లించాలి. చిన్న రుణాలే కాబట్టి ఆర్థిక భారం ఉండదు. వీటి వాయిదాలను విజయవంతంగా చెల్లిస్తున్నప్పుడు మీ క్రెడిట్ స్కోర్ పెరుగుతూ ఉంటుంది.

సకాలంలో క్రెడిట్ చెల్లింపులు..

సకాలంలో క్రెడిట్ చెల్లింపులు చేయడ వల్ల క్రెడిట్ స్కోర్ పెరుగుతుంది. కాబట్టి ఈ విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. మీరు చెల్లింపు కోసం సముచితంగా లేరని భావిస్తే, రుణంగా పరిగణించండి. దీనికి తక్కువ వడ్డీతో పాటు సులభ వాయిదాలు ఉంటాయి. మీరు సక్రమంగా క్రెడిట్ చెల్లింపులు చేయకపోతే ఆ ప్రభావం క్రెడిట్ స్కోర్ పై పడుతుంది. అది తగ్గిపోయే ప్రమాదం కూడా ఉంది.

క్రెడిట్ కార్డులు..

చాలా మంది ఎక్కువ కార్డులను తీసుకుంటారు. దీనివల్ల నెలవారీ చెల్లింపులను ట్రాక్ చేయడం కష్టంగా మారుతుంది. ఒక్కోసారి మర్చిపోయే అవకాశం కూడా ఉంటుంది. ఆర్థికంగా భారంగా కూడా మారవచ్చు. మీరు ఇలాంటి పరిస్థితిలో ఉంటే అన్ని చెల్లింపులను మూసివేయడానికి వ్యక్తిగత రుణంగా మార్చుకోవచ్చు. ఈ విధంగా మీరు బిల్డింగ్ క్రెడిట్‌ను మరింత సులభతరం చేసే ఒక చెల్లింపును ఎంపిక చేసుకోవచ్చు.

క్రెడిట్ నివేదిక..

మీ క్రెడిట్ నివేదికను క్రమం తప్పకుండా అర్థం చేసుకోవాలి. ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి. మీరు ఆర్థికంగా ఎంత బాధ్యతగా ఉంటున్నారో క్రెడిట్ స్కోర్ తెలియజేస్తుంది. దాన్ని మరింతపెంచుకోవడానికి మీ క్రెడిట్ నివేదికను క్రమం తప్పకుండా సమీక్షించాలి.

పెట్టుబడులు..

జీవితంతో ముందుకు వెళ్లడానికి రుణాలు తీసుకోవడం కూడా చాలా అవసరం. అయితే వాటిని ఎందుకు ఉపయోగిస్తున్నారో తెలుసుకోవాలి. వ్యాపారం తదితర వాటిలో పెట్టుబడి పెట్టడం వల్ల మీ ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవచ్చు. క్రెడిట్ స్కోర్ ఎక్కువగా ఉంటే మీకు తక్కువ వడ్డీకే రుణాలు లభిస్తాయి. మీ ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవడానికి, మీ జీవనశైలిని పెంచుకోవడానికి రుణాలను ఉపయోగించండి.

# ఈ ఫండ్‌లో ఇన్వెస్ట్ చేస్తే కనకవర్షమే.. పెట్టుబడిదారులూ ఓ లుక్కేయండి..



ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ అసెట్ అలోకేటర్ ఫండ్ కొంతకాలంగా స్థిరమైన మెరుగుదలను కనబరుస్తోంది. దీర్ఘకాలంలో సంపద సృష్టించాలనుకునే వారికి చాలా మంచి ఎంపికగా మారింది. ఉదాహరణకు ఈ ఫండ్ లో 2003లో రూ. 1 లక్ష పెట్టుబడి పెట్టి ఉంటే, ఈ రోజు ఆ డబ్బు రూ.11.13 లక్షలు అవుతుంది. దీని ద్వారా దాదాపు 12.39 శాతం వార్షిక రాబడి అందుతోంది. దీర్ఘకాలంలో అధిక రాబడి పొందటానికి సమర్థవంతమైన, నమ్మకమైన పెట్టుబడి మార్గాలను ఎంపిక చేసుకోవడం చాలా ముఖ్యం. చాలామంది బ్యాంకుల్లోని ఫిక్స్ డ్ డిపాజిట్ పథకాలలో డబ్బులను పెట్టుబడి పెడతారు. నిర్ణీత కాలానికి వడ్డీతో పాటు అసలు తీసుకునే అవకాశం ఉంటుంది. వీటితో పాటు ఇటీవల మ్యూచువల్ ఫండ్స్ పై ప్రజలకు అవగాహన పెరిగింది. దీర్ఘకాలంలో అధిక రాబడి వచ్చే అవకాశం ఉండడమే దీనికి కారణం. అయితే వీటిలో పెట్టుబడి పెట్టే ముందు అనేక అంశాలను జాగ్రత్తగా పరిశీలించాలి. మెరుగైన రాబడి ఇస్తున్న ఫండ్ ను ఎంపిక చేసుకోవాలి. అప్పుడు మీ పెట్టుబడికి తగిన రాబడిని అందుకోగలుగుతారు. అలాంటి వాటిలో ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ అసెట్ అలోకేటర్ ఫండ్ ఒకటి. దీని ద్వారా మీరు ఎలా సంపదను పెంచుకోవచ్చో తెలుసుకుందాం.

స్థిరమైన పెరుగుదల..

ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ అసెట్ అలోకేటర్ ఫండ్ కొంతకాలంగా స్థిరమైన మెరుగుదలను కనబరుస్తోంది. దీర్ఘకాలంలో సంపద సృష్టించాలనుకునే వారికి చాలా మంచి ఎంపికగా మారింది. ఉదాహరణకు ఈ ఫండ్ లో 2003లో రూ. 1 లక్ష పెట్టుబడి పెట్టి ఉంటే, ఈ రోజు ఆ డబ్బు రూ.11.13 లక్షలు అవుతుంది. దీని ద్వారా దాదాపు 12.39 శాతం వార్షిక రాబడి అందుతోంది. ఈ ఫండ్ గతేడాది కూడా లాభాలలో నడిచింది. రూ. 10 వేల పెట్టుబడిని రూ.14,819 చేసింది. ఐదేళ్లలో అదే మొత్తం రూ.19,971కి పెరుగుతుంది. అంటే మీ పెట్టుబడిని దాదాపు రెట్టింపు చేస్తుంది.

ఫండ్ కేటాయింపులు..

ఈ ఫండ్ ప్రధానంగా స్టాక్ మార్కెట్, బంగారం, ఆస్తిలో మీ డబ్బును పెట్టుబడి పెడుతుంది. ఈ మూడు మార్గాల ద్వారా మీ రాబడి గణనీయంగా పెరుగుతుంది. తద్వారా ధీర్ఘకాలంలో రాబడికి దోహదపడుతుంది. ఈ ఫండ్ తన పెట్టుబడులలో 35 నుంచి వంద శాతం వరకూ రుణ రహిత ఎంపికలకు కేటాయిస్తుంది. పెట్టుబడిదారులు లాభాలను పెంచుకుంటూ పన్నులపై ఆదా చేయడానికి వీలు కల్పిస్తుంది. 2024 బడ్జెట్లో ప్రవేశపెట్టిన మార్పుల కారణంగా దీర్ఘకాలిక మూలధన లాభాలపై 12.5 శాతం ఫ్లాట్ రేటుతో పన్ను విధిస్తున్నారు. దీని నుంచి పెట్టుబడిదారులు కనీసం 24 నెలల పాటు ఫండ్‌లో పెట్టుబడి పెట్టాలి.

వడ్డీపై కూడా రాబడి..

మరో విషయం ఏమిటంటే కొనుగోలు చేసిన, మరొక పథకం నుంచి మారిన యూనిట్లను రీడీమ్ చేసినా, అలాట్‌మెంట్ చేసిన ఒక సంవత్సరంలోపు స్విచ్ చేసినా ఎటువంటి రుసుము లేకుండా 30 శాతం యూనిట్లను విత్‌డ్రా చేసుకోవచ్చు. ఈ ఫీచర్ కారణంగా చాలా ఫ్లెక్సిబిలిటీ లభిస్తుంది. పెట్టుబడిదారులు అత్యవసర పరిస్థితుల్లో ఛార్జీలు లేకుండా తమ పెట్టుబడిలో కొంత భాగాన్ని యాక్సెస్ చేయడానికి వీలు కలుగుతుంది. ప్రధానంగా సమ్మేళనం వడ్డీ అనేది మునుపటి కాలాల నుంచి ప్రధాన, సేకరించిన వడ్డీ రెండింటిపై లెక్కిస్తారు. అంటే వడ్డీ అదనపు వడ్డీని సృష్టించడం మొదలు పెడుతుంది దీని వల్ల మీ పెట్టుబడి విపరీతంగా పెరిగే అవకాశం కలుగుతుంది.

ఎంపికే కీలకం..

మార్కెట్లో వివిధ రకాల పెట్టుబడి మార్గాలు, అవకాశాలు ఉంటాయి. వాటిలో మీ ఆర్థిక లక్ష్యాలు, రిస్క్ టాలరెన్స్ కు అనుగుణంగా ఉండే వాటిని ఎంపిక చేసుకోవడం చాలా అవసరం. అదే మీ విజయానికి పునాది అని చెప్పవచ్చు. బలమైన రాబడిని అందించే ట్రాక్ రికార్డ్ ఉన్న మ్యూచువల్ ఫండ్‌లను అన్వేషించడం చాలా కీలకం.

# ప్రపంచంలోనే అత్యుత్తమ సెంట్రల్ బ్యాంక్ గవర్నర్‌గా శక్తికాంత దాస్



ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వరుసగా రెండోసారి ప్రపంచంలోనే అత్యుత్తమ సెంట్రల్ బ్యాంకర్‌గా వరుసగా రెండోసారి ఎన్నికయ్యారు. యూఎస్‌కు చెందిన గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్ ఇచ్చిన ర్యాంకుల్లో ఆయనకు నెంబర్ వన్ ప్లేస్‌లో నిలిచారు. గ్లోబల్ ఫైనాన్స్ సెంట్రల్ బ్యాంకర్ రిపోర్ట్ కార్డ్ ప్రకారం.. ఈ ఏడాది శక్తికాంత దాస్‌కు ఏ ప్లస్ రేటింగ్ లభించిందని ఆర్‌బీఐ సోషల్ మీడియా వేదికగా తెలిపింది. ఏ ప్లస్ రేటింగ్‌ను ముగ్గురు సెంట్రల్ బ్యాంక్ గవర్నర్‌లకు ఇవ్వగా.. అందులో దాస్ అగ్రస్థానం పొందారని పేర్కొంది. ద్రవ్యోల్బణం, ఆర్థికాభివృద్ధి లక్ష్యాలు, ఆర్థిక స్థిరత్వం, వడ్డీరేట్ల నిర్వహణ ఆధారంగా సెంట్రల్ బ్యాంకుల గవర్నర్‌లకు ఏ నుంచి ఎఫ్ వరకు గ్రేడ్‌లను కేటాయించగా.. అద్భుతమైన పనితీరుకు ఏ, అధ్వాన్న పనితీరు కనబరిచిన వారికి ఎఫ్ రేటింగ్ ఇచ్చారు. శక్తికాంత దాస్‌తో పాటు డెన్మార్క్‌కు చెందిన క్రిస్టియన్ కెటెల్ థామ్సన్?, స్విట్జర్లాండ్ గవర్నర్ థామస్ జే జోర్డాన్ ఏ ప్లస్ రేటింగ్‌ను సాధించిన వారిలో ఉన్నారు. గ్లోబల్ ఫైనాన్స్ వార్షిక సెంట్రల్ బ్యాంకర్ రిపోర్ట్ కార్డ్ బ్యాంకర్లను గౌరవిస్తుంది. వ్యూహాలు వాస్తవికత, సృజనాత్మకత, పట్టుదల ఆధారంగా రేటింగ్స్ ఇస్తుంది. ఆయా గవర్నర్ల ద్వారా సమిష్టి కృషితో ప్రపంచవ్యాప్తంగా దేశాల్లో ద్రవ్యోల్బణ రేటును గణనీయంగా తగ్గించడంలో సహాయపడిందని పేర్కొంది. గ్లోబల్ ఫైనాన్స్ 1994 నుంచి ఏటా సెంట్రల్ బ్యాంకర్ రిపోర్ట్ కార్డ్ ప్రచురిస్తుంది. యూరోపియన్ యూనియన్, ఈస్టర్న్ కరేబియన్ సెంట్రల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ సెంట్రల్ ఆఫ్రికన్ స్టేట్స్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ వెస్ట్ ఆఫ్రికన్ స్టేట్‌తో సహా దాదాపు 100 దేశాలు సెంట్రల్ బ్యాంక్ గవర్నర్‌లను గ్రేడ్ చేస్తుంది.

# తక్కువ వడ్డీపై కార్ల రుణాలు.. ఇవీ డీటైల్స్..!



ప్రస్తుతం ప్రతి ఒక్కరూ పర్సనల్ మొబిలిటీకి ప్రాధాన్యం ఇస్తున్నారు. స్పేసియస్ గా ఉండే ఎస్ యూవీలు, ఎంపీవీలు, హ్యాచ్ బ్యాక్ మోడల్ కార్లపై మోజు పెంచుకుంటున్నారు. అయితే, అత్యధికులు బ్యాంకు రుణాలు తీసుకుని కార్లు కొనుగోలు చేస్తున్నారు. సేఫ్టీ, సెక్యూరిటీతోపాటు రోజువారీ ప్రయాణానికి అనువుగా తమకు కంఫర్టబుల్ గా ఉండే కార్లు కొనుగోలు చేస్తున్నారు. కార్ల కొనుగోలుదారులకు బ్యాంకులు తక్కువ వడ్డీరేట్లకే రుణాలిస్తున్నాయి. భారతీయ పౌరుడై ఉండి 18 ఏండ్ల పై వయస్సు గల వారు కారు లోన్ తీసుకోవచ్చు. నెలకు రూ.26 వేల ఆదాయం గల వేతన జీవి అయినా, స్వయం ఉపాధిపై జీవించే ప్రొఫెషనల్, వ్యాపారులు కార్ల రుణాలు తీసుకోవచ్చు. ఆధార్ బేస్డ్ ఈ-కేవైసీ లేదా వీడియో కేవైసీ పూర్తి చేయాలి. మంచి సిబిల్ స్కోర్ ఉన్న వారికి రుణ పరపతి లభిస్తుంది. కారు కొనుగోలుకు అవసరమైన పత్రాలు పూరించి డౌన్ పేమెంట్ చేస్తే.. మీ అర్హతను బట్టి రుణం మంజూరు అవుతుంది. బ్యాంకులు గరిష్టంగా ఐదేండ్ల గడువుతో రూ.5 లక్షల వరకూ రుణాలిస్తాయి. తదనుగుణంగా రుణం చెల్లింపునకు నెలవారీ ఈఎంఐ ఖరారు చేస్తాయి. ఇంటి రుణ గ్రహీతలకు, కార్పొరేట్ వేతన జీవులకు 0.25 శాతం వడ్డీ రేటు రాయితీ లభిస్తుంది. 800లకు పైగా సిబిల్ స్కోర్ గల వారికి 0.50 శాతం వడ్డీ రాయితీ. 750-799 మధ్య సిబిల్ స్కోర్ ఉన్న వారికి 0.25 శాతం వడ్డీ రాయితీ లభిస్తుంది. పీఎస్బీ అప్నా వాహన్ సుగం గల వారికి ప్రాసెసింగ్ ఫీజులో 50 శాతం వరకూ చార్జీ రాయితీ. ఈ నెల 14న వివిధ బ్యాంకుల నుంచి లభించిన సమాచారం మేరకు కార్ల రుణాలపై వడ్డీ, ప్రాసెసింగ్ ఫీజు, ఈఎంఐ వివరాలు తెలుసుకుందామా..!

# భారత్‌లో ఐఫోన్ 16 ప్రొ తయారీకి యాపిల్ సన్నాహాలు




ఐఫోన్ ఎస్ఈతో భారత్‌లో ఐఫోన్ల తయారీని 2017లో యాపిల్ ప్రారంభించింది. అప్పటినుంచి యాపిల్ భారత్‌లో ఐఫోన్ 12, ఐఫోన్ 13. ఐఫోన్ 14, ఐఫోన్ 14 ప్లస్, ఐఫోన్ 15 తయారీని చేపట్టింది. కానీ యాపిల్ ఇప్పటివరకూ భారత్‌లో ప్రొ వేరియంట్స్ తయారీ చేపట్టలేదు. ఇక భారత్‌లో తొలిసారిగా ప్రొ మోడల్స్ తయారీ ప్రారంభించేందుకు యాపిల్ సంసిద్ధమైంది. వచ్చే నెలలో లాంఛ్ కానున్న ఐఫోన్ 16 ప్రొతో యాపిల్ భారత్‌లో ప్రొ మోడల్స్ తయారీని ప్రారంభించనుందని బ్లూమ్‌బర్గ్ వెల్లడించింది. ఐఫోన్ 16 ప్రొ, ఐఫోన్ 16 ప్రొ మ్యాక్స్ మోడల్స్‌ను భారత్‌లో తయారుచేసేందుకు యాపిల్ ప్రణాళికలు రూపొందిస్తున్నదనే వార్తలు వచ్చాయి. 2021-22లో దేశంలో ఐఫోన్ 14 మోడల్స్ అసెంబ్లింగ్‌ను కంపెనీ ప్రారంభించింది. 2023 నాటికి భారత్‌లో తయారైన ఐఫోన్ 15 యూనిట్స్‌ను గ్లోబల్ సేల్స్ తొలి రోజుకే అందుబాటులోకి తీసుకొచ్చింది. తొలుత బేస్ మోడల్స్‌కే ప్రొడక్షన్ పరిమితమైంది. ఇక రాబోయే మూడు, నాలుగేండ్లలో ప్రపంచవ్యాప్తంగా తయారయ్యే ఐఫోన్లలో 25 శాతం వాటా భారత్ నుంచి సమకూరాలని యాపిల్ యోచిస్తోంది. మరోవైపు యాపిల్ కీలక భాగస్వామి ఫాక్స్‌కాన్ ఐఫోన్ 16 ప్రొ, ప్రొ మ్యాక్స్ మోడల్స్ అసెంబ్లింగ్‌ను గ్లోబల్ లాంఛ్ అనంతరం కొద్దివారాలకే అసెంబ్లింగ్ చేయాలని కసరత్తు సాగిస్తోంది. తమిళనాడులోని తన ప్లాంట్‌లో వేలాది కార్మికులకు ఈ దిశగా ఫాక్స్‌కాన్ ఇప్పటికే శిక్షణను ప్రారంభించిందని, ప్రపంచవ్యాప్తంగా ఐఫోన్ 16 లాంఛ్‌కు అనుగుణంగా స్థానిక ఉత్పత్తిని అనుసంధానించేలా ఫాక్స్‌కాన్ ప్రణాళికలు రూపొందించింది.

# బంగారం ధరలు భారీగా పెరిగాయి



న్యూఢిల్లీ, ఆగస్టు 20: బంగారం ధరలు భారీగా పెరిగాయి. మంగళవారం ఒక్కరోజే తులం 24 క్యారెట్ గోల్డ్ రేటు ఏకంగా రూ.1,400 ఎగిసింది. గడిచిన నెల రోజుల్లో ఇదే అత్యధికం కావడం గమనార్హం. దీంతో ఢిల్లీ మార్కెట్‌లో 99.9 స్వచ్ఛత కలిగిన పుత్తడి రూ.74,150 పలికింది. సోమవారం ఇది రూ.72,750గా ఉన్నది. ఇక 22 క్యారెట్ పసిడి విలువ కూడా ఇంతే స్థాయిలో పుంజుకున్నది. ఫలితంగా 99.5 స్వచ్ఛత కలిగినది 10 గ్రాములు రూ.73,800గా ఉన్నది. మార్కెట్‌లో బంగారానికి స్థానిక నగల వ్యాపారుల నుంచి డిమాండ్ ఉండటం, అంతర్జాతీయంగా కూడా ఆదరణ పెరగడం.. ధరల్ని పరుగులు పెట్టిస్తున్నదని ట్రేడర్లు తాజా ట్రెండ్‌ను విశ్లేషిస్తున్నారు. ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బంగారంపై దిగుమతి. సుంకాన్ని తగ్గించిన విషయం తెలిసిందే. దీంతో అదే రోజున రూ.3,350 క్షీణించింది. ఆ తర్వాత కూడా కొద్ది రోజులు పతనం దిశగానే పయనించింది. కానీ మళ్లీ ఇటీవలి కాలంలో ధరలు పుంజుకుంటున్నాయి. హైదరాబాద్ మార్కెట్‌లోనూ గోల్డ్ సేల్స్ జోష్ మీదనే కనిపిస్తున్నాయి. అయినప్పటికీ 22 క్యారెట్ 10 గ్రాములు రూ.66,600, 24 క్యారెట్ రూ.72,650గానే ఉన్నాయి.

# బాలీవుడ్ తో దేశ సంస్కృతి నాశనం – రిషబ్ శెట్టి



ఇండియన్ సినిమా అంటే మొదట వరల్డ్ వైడ్ గా వినిపించిన పేరు బాలీవుడ్. చాలా వరకు బాలీవుడ్ సినిమానే భారతీయ సినిమా అనే విధంగా అంతర్జాతీయ వేదికలపై ఇంతకాలం ప్రొజెక్ట్ చేశారు. అయితే ఇండియన్ సినీ పరిశ్రమలో ప్రాంతీయ భాషల నుంచి ఎన్నో అద్భుతమైన సినిమాలు వస్తున్నాయనే విషయం బాహుబలి సిరీస్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా తెలిసింది. అలాగే ఆర్ఆర్ఆర్ అంతర్జాతీయ వేదికల మీద అవార్డులు అందుకొని సౌత్ సినిమాల గొప్పతనం ప్రపంచ వ్యాప్తంగా తెలిసేలా చేసింది. ప్రస్తుతం సినిమాల బిజినెస్ పరంగా, బడ్జెట్ ల పరంగా చూసుకుంటే సౌత్ సినిమాలు డామినేటింగ్ గా ఉన్నాయి. సౌత్ దర్శకులు భారీ కథలని తెరపై ఆవిష్కరించడానికి ప్రయత్నం చేస్తున్నారు. అలాగే భారతీయ సంస్కృతి, నాగరికతని రిప్రజెంట్ చేసే కథలని తెరపై చూపిస్తున్నారు. బాలీవుడ్ ఇండస్ట్రీలో ఇలాంటి ప్రయత్నం అస్సలు జరగడం లేదనేది చాలా మంది సినీ విశ్లేషకులు అంటున్న మాట. ఇదిలా ఉంటే కాంతారాతో అందరి దృష్టిని ఆకర్షించి నేషనల్ అవార్డు అందుకున్న రిషబ్ శెట్టి బాలీవుడ్ ఇండస్ట్రీ గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. మన చిత్రాలని గ్లోబల్ ఈవెంట్ లకి ఆహ్వానిస్తూ ఉంటారు. రెడ్ కార్పెట్ వేస్తారు. అయితే బాలీవుడ్ సినిమాలు కొన్ని భారతదేశాన్ని తక్కువ చేసి చూపిస్తాయి. మన నాగరికతని, సంస్కృతి అవమానించే విధంగా బాలీవుడ్ లో కొన్ని సినిమా కథలు ఉంటాయంటూ రిషబ్ శెట్టి ఓ ఇంటర్వ్యూలో కామెంట్స్ చేశారు. నేను మాత్రం నా దేశం, నా రాష్ట్రం, నా భాష గురించి గొప్పగా చెప్పాలని అనుకుంటున్నాను. నా దేశం గురించి ప్రతి ఒక్కరు గర్వంగా మాట్లాడేలా చేయాలని అనుకుంటున్నాను. అందుకే అలాంటి కథలనే సినిమాలుగా చేస్తాను అంటూ ఇంటర్వ్యూలో రిషబ్ శెట్టి వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు సౌత్ ఇండస్ట్రీకి చెందిన సినీ అభిమానులు సమర్థిస్తున్నారు. అయితే బాలీవుడ్ సినిమాలు ఇష్టపడేవారు మాత్రం రిషబ్ శెట్టిపై విమర్శలు చేస్తున్నారు. బాలీవుడ్ స్టార్స్ అందరూ సౌత్ సినిమాల గురించి గొప్పగా చెబితే వారు బాలీవుడ్ సినిమాలని అవమానిస్తూ మాట్లాడుతున్నారంటూ కామెంట్స్ చేస్తున్నారు. రిషబ్ శెట్టి కాంతారా సినిమాలో హీరోయిన్ తో ఎంత అసభ్యంగా బిహేవ్ చేసాడో అని హైలెట్ చేస్తూ ఇందులో గొప్పతనం ఎక్కడ ఉందంటూ ప్రశ్నిస్తున్నారు. అయితే రిషబ్ శెట్టి వ్యాఖ్యలపైన సోషల్ మీడియాతో పాటు మెయిన్ స్ట్రీమ్ లో కూడా భిన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

# దీపావళి కానుకగా అక్టోబర్ 31న "లక్కీ భాస్కర్" చిత్రం విడుదల

వివిధ భాషలలో సినిమాలు చేస్తూ, దేశవ్యాప్తంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్. తెలుగులోనూ "మహానటి", "సీతారామం" వంటి ఘన విజయాలను సొంతం చేసుకున్న ఆయన, ఇప్పుడు "లక్కీ భాస్కర్" అనే మరో వైవిధ్యమైన చిత్రంతో అలరించడానికి సిద్ధమవుతున్నారు. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని, ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ భారీ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది.

దుల్కర్ సల్మాన్ అభిమానులు మాత్రమే కాకుండా సినీ ప్రేమికులు సైతం "లక్కీ భాస్కర్" విడుదల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దానికి తోడు ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన "శ్రీమతి గారు" గీతం, టైటిల్ ట్రాక్ తో పాటు, టీజర్ విశేషంగా ఆకట్టుకోవడంతో ప్రేక్షకులలో సినిమా మీద అంచనాలు మరింత పెరిగాయి. ఇక ఈ చిత్రాన్ని మొదట సెప్టెంబర్ 7 వ తేదీన విడుదల చేయాలని నిర్మాతలు భావించారు. అయితే ఇప్పుడు దీపావళి పండుగ కానుకగా విడుదల చేయాలని నిర్ణయించారు. దీపావళి సందర్భంగా ఈ చిత్రం అక్టోబర్ 31న థియేటర్లలోకి వస్తుందని నిర్మాతలు ప్రకటించారు. "లక్కీ భాస్కర్" కోసం ఇంతలా ఎదురు చూస్తున్న అభిమానులకు, ప్రేక్షకులకు ధన్యవాదాలు చెబుతూనే.. నిర్మాణాంతర కార్యక్రమాలు పూర్తి చేయడానికి అదనపు సమయం పడుతుందని, అందుకే విడుదల తేదీ మారిందని నిర్మాణ సంస్థ వివరించింది. వెండితెరపై ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని అందించడం కోసం, డబ్బింగ్ సహా అన్ని సాంకేతిక విభాగాల విషయంలో ఎక్కడా రాజీ పడకుండా పని చేస్తున్నట్లు తెలిపింది. పాన్ ఇండియా స్థాయిలో విడుదలవుతున్న ఈ చిత్రాన్ని, ప్రతి భాషలో మాతృ భాష అనుభూతిని అందించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. చిత్ర విడుదలను వాయిదా వేయడం కష్టమైనప్పటికీ, ఈ నిర్ణయం సినిమాకు మేలు చేస్తుందని నిర్మాతలు భావిస్తున్నారు. "లక్కీ భాస్కర్" చిత్రానికి అత్యుత్తమ సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. ప్రముఖ కళా దర్శకుడు బంగ్లాన్ ఈ చిత్రం కోసం 80ల నాటి ముంబైని పునర్నిర్మించారు. ఈ చిత్రంలో ఆయన అద్భుత పనికి అవార్డులు అందుతాయని నిర్మాతలు నమ్మకంగా ఉన్నారు. ఛాయాగ్రాహకుడు నిమిష్ రవి కెమెరా పనితనం దర్శకుని ఊహకు ప్రాణం పోసింది. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఈ చిత్రానికి ఎడిటర్ గా వ్యవహరిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత జివి ప్రకాష్ కుమార్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ చిత్రంలో దుల్కర్ సల్మాన్ సరసన మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఒక సాధారణ వ్యక్తి యొక్క అసాధారణ కథగా తెరకెక్కిన ఈ "లక్కీ భాస్కర్" చిత్రం 2024, అక్టోబర్ 31వ తేదీన తెలుగు, మలయాళం, తమిళ మరియు హిందీ భాషలలో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# జన్మదినోత్సవానికి ముందు చిరు ఎక్కడకు వెళ్తున్నారో తెలుసా?



డ్యాన్స్ లకే డ్యాన్స్ నేర్పి.. ఫైట్ లంటే ఎలా ఉంటాయో చూపి.. తెలుగు సినిమా చరిత్రలో లెజెండ్ గా నిలిచారు మెగాస్టార్ చిరంజీవి. 45 ఏళ్ల నట ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని.. 70 వ ఏట అడుగు పెడుతున్న ఆయన జన్మదినోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అభిమానులు సిద్ధం అవుతున్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని చిరంజీవి బ్లడ్ బ్యాంక్ నుంచి చిత్తూరు జిల్లాలోని చివరాఖరి పల్లె వరకు మెగాస్టార్ పుట్టిన రోజును పండుగలా జరుపుకోవడానికి ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. అయితే, ఈ ఏడాది చిరంజీవి జన్మదినానికి మరింత ప్రత్యేకత ఉంది. ఆయన భారత దేశ రెండో అత్యున్నత పౌర పురస్కారం అయిన పద్మ విభూషణ్ కు ఎంపికయ్యారు.. చిన్న తమ్ముడు, జన సేన అధినేత పవన్ కల్యాణ్ ఆంధ్రప్రదేశ్ కు ఉప ముఖ్యమంత్రి అయ్యారు. పెద తమ్ముడు నాగబాబు కుమార్తె నిహారిక 'కమిటీ కుర్రోళ్లు' సినిమా నిర్మాతగా హిట్ కొట్టారు. అందుకే 2024 సంవత్సరం చిరంజీవి అత్యంత అపురూపంగా మారిపోయింది. టూర్ లు చేయడంలోనూ మెగాస్టారే కుటుంబానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చే చిరంజీవి తరచూ టూర్లు చేస్తుంటారు. 2004 నుంచి ఆయన క్రమం తప్పకుండా ఒలింపిక్స్ కు హాజరవుతున్నారు. ఇటీవల పారిస్ ఒలింపిక్స్ కు కూడా వెళ్లొచ్చారు. ఇక అదే సమయంలో లండన్ కూడా వెళ్లారు. భార్య సురేఖ, కుమారుడు, మెగా పవర్ స్టార్ రాంచరణ్, కోడలు ఉపాసన, మనవరాలు క్లీంకారాతో కలిసి ఆయన లండన్ లో కనిపించారు. సినిమా షూటింగ్ లలో భాగంగా విదేశాలకు వెళ్లడమే కాక.. వ్యక్తిగతంగా కుటుంబంతోనూ వెళ్లిన సందర్భాలు చాలానే ఉన్నాయి. కాగా, ఇప్పుడు జన్మదినోత్సవాన ఆయన శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో గడపనున్నారు. తనను గెలిపించిన చోటకు.. గురువారం మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టిన రోజు. ఏ వ్యక్తికైనా జన్మదినం అంటే ప్రత్యేకమే. మరి అలాంటి మెగాస్టార్ కు మరింత ప్రత్యేకం కాకుండా ఎందుకు ఉంటుంది. ఈ నేపథ్యంలోనే 70వ పడిలోకి అడుగుపెడుతున్న చిరంజీవి ఆ రోజు ఎక్కడకు వెళ్తారన్నది ఆసక్తికరంగా మారింది. దీనికి సమాధానం తిరుపతి. అవును బుధవారం చిరంజీవి కుటుంబ సమేతంగా ప్రసిద్ధ పుణ్య క్షేత్రం తిరుపతికి వెళ్లారు. గురువారం తిరుమల శ్రీవేంకటేశ్వరుడిని దర్శించుకోనున్నారు. కాగా, 2009 ఎన్నికల్లో చిరంజీవి తిరుపతి నుంచే ఎమ్మెల్యేగా గెలిచిన సంగతి తెలిసిందే. చిరు పుట్టిన జిల్లా పశ్చిమ గోదావరిలోని పాలకొల్లులో ఓటమి పాలైనప్పటికీ తిరుపతి ప్రజలు ఆయనను గెలిపించారు.

# మరో సినీజంట విడాకులకు దరఖాస్తు



సెలబ్రిటీ ప్రపంచంలో వరసగా విడాకుల వార్తలు వినాల్సి వస్తోంది. ఇప్పుడు మరో సినీజంట విడిపోతున్నట్టు సమాచారం. ప్రముఖ పాప్ గాయని జెన్నిఫర్ లోపెజ్ తన భర్త నుంచి విడాకుల కోసం దరఖాస్తు చేసారు. ఈ విషయాన్ని పలు అంతర్జాతీయ మీడియాలు ధృవీకరించాయి. %ూణఎజు=×ూజువీజుచీ% నిజానికి ఈ జంట మధ్య కలతలు ఉన్నాయి. ఈ సంవత్సరం ప్రారంభంలో విడిపోయారనే పుకార్లు మొదలయ్యాయి. వివాహ ఉంగరాలు లేకుండా కనిపించడం.. తమ ఇండ్లను విక్రయించడం.. ఒకరికొకరు దూరంగా వెళ్లడం .. విడాకుల పుకార్లకు కారణమయ్యాయి. పాపులర్ మీడియా ఇప్పుడు ఈ పుకార్లు నిజమని ధృవీకరించింది. ఈ జంట విడిపోతున్నారు. అయితే జెన్నిఫర్ లోపేజ్ చివరకు విడాకుల కోసం దరఖాస్తు చేయడానికి అసలు కారణం కూడా ఉందని తాజాగా కథనాలొస్తున్నాయి. పీపుల్ మ్యాగజైన్ వివరాల ప్రకారం.. జెన్నిఫర్ లోపెజ్ వైవాహిక బంధాన్ని కొనసాగించాలనుకుంటున్నారు. కానీ అఫ్లెక్ నుండి దానికి ఎటువంటి సంకేతం రాలేదు. వేచి చూసి విసిగిపోయిన జెన్నిఫర్ లోపేజ్ విడాకుల కోసం దాఖలు చేయాలని నిర్ణయించుకుంది. జెన్నిఫర్ ఇప్పటికే చాలా నిరాశగా విచారంగా ఉంది. కానీ బెన్ తమ బంధాన్ని కొనసాగించాలనుకుంటున్నట్లు ఆమెకు ఎటువంటి సంకేతాలు ఇవ్వలేదు! అని సన్నిహిత వ్యక్తి ఒకరు పేర్కొన్నారు. కలిసి ఉండేందుకు జెన్నిఫర్ చాలా ప్రయత్నించింది. కానీ పరిస్థితులు అధ్వాన్నంగా మారాయి. అయితే విడిపోయినా కానీ ఎప్పటిలానే తమ పిల్లలకు వారు అత్యంత ప్రాధాన్యతనిస్తారు. జెన్నిఫర్ విడాకులకు సిద్ధమైంది. కానీ తాజా కథనాలపై ఇంకా స్పందించలేదు. చివరకు ఈ జంట రెండవ వివాహ వార్షికోత్సవం వేళ విడిపోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. 2022 ఆగస్టు 20న జార్జియాలో ఈ జంటకు వివాహం జరిగింది. కాబట్టి జెన్నిఫర్ అదే రోజున విడాకుల కోసం దాఖలు చేయడం యాధృచ్ఛికంగా అనిపించడం లేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. టిఎంజెడ్ వివరాల ప్రకారం.. జెన్నిఫర్ లోపెజ్ విడాకుల పత్రాలను దాఖలు చేసింది. దీనర్థం ఆమె స్వయంగా వాటిని కోర్టులో దాఖలు చేసింది... న్యాయవాది ద్వారా కాదు. డాక్యుమెంట్‌లలో విడిపోయిన తేదీ 26 ఏప్రిల్ 2024గా పేర్కొన్నారు. బెన్ –జెన్నిఫర్ వారి హాస్య చిత్రం గిగ్లీ సెట్స్‌లో మొదటిసారి కలుసుకున్న 20 సంవత్సరాల తర్వాత వివాహం చేసుకున్నారు.

# త్వరలోనే.. మార్పు వస్తుందని ఆకాంక్షిస్తున్నా



టాలీవుడ్ నటి సమంత గత కొంతకాలంగా విశ్రాంతి తీసుకుంటుంది. చివరగా గత సంవత్సరం ఖుషి, శాకుంతలం సినిమాల్లో కనిపించిన ఆమె తాజాగానటించిన సిటాడెల్ అనే వెబ్ సిరీస్ రిలీజ్ కావాల్సి ఉంది. తనకున్న మయోటైటిస్ వ్యాధికి చికిత్స తీసుకుంటున్న ఆమె ప్రస్తుతం సినిమాలను తగ్గించుకుని కొన్ని ప్రైవేట్ బిజినెస్‌లలో పెట్టుబడులు పెడుతోంది. ఆ మధ్య సాకి అనే బ్రాండ్‌తో ఆన్‌లైన్‌లో ఓ దుస్తుల బిజినెస్ ప్రారంభించిన ఆమె ఇప్పటికే హైదరాబాద్‌లో ఒక కాన్సెప్ట్ స్కూల్‌లో, ఫ్యాషన్, హొటల్స్ వంటి పలు బిజినెస్‌లలో పెట్టుబడులు పెట్టగా తాజాగా మరో కొత్త బిజినెస్ లో పెట్టుబడులు పెట్టినట్లు తెలుస్తోంది. అయితే ఈ సారి ఏకంగా స్పోర్ట్స్ బిజినెస్ లోకి దిగింది. మాజీ టెన్నిస్ క్రీడాకారుడు గౌరవ్ నటేకర్‌తో కలిసి వరల్డ్ పికెల్ బాల్ లీగ్ లో పార్ట్నర్‌గా చెన్నై ఫ్రాంఛైజ్ ని తీసుకుంది. ఈ విషయాన్ని సమంత అధికారికంగా ప్రకటించింది. ఈ ఫ్రాంచైజ్ తీసుకున్నందుకు థ్రిల్ ఫీలవుతున్నాను అంటూ గౌరవ్ తో కలిసి దిగిన ఫొటోని సమంత షేర్ చేసింది. కాగా కొద్ది రోజుల క్రితం 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' పేరుతో ఆమె తన సొంత ప్రొడక్షన్ హౌస్‌ను కూడా ప్రారంభించింది. ఇదిలాఉండగా.. ఇటీవల కోల్‌కతాలో ఆర్జీ కార్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో జూ. డాక్టర్‌పై జరిగిన హత్యాచార ఘటన యావత్ దేశాన్ని కుదిపేస్తోన్న సంగతి తెలిసిందే.

# తమిళ చిత్ర పరిశ్రమలోనూ క్యాస్టింగ్ కౌచ్.. ఆఫర్ల కోసం శరీరాన్ని అమ్ముకోను



తమిళ సినీ పరిశ్రమలోనూ క్యాస్టింగ్ కౌచ్ ఉందని, నేను స్వయంగా ఆ పరిస్థితులు ఎదుర్కొన్నానని ప్రముఖ నటి, బిగ్ బాస్ బ్యూటీ సనమ్ షెట్టి పేర్కొంది. ఇప్పుడు ఈ న్యూస్ సామాజిక మాధ్యమాల్లో బాగా వైరల్ అవుతోంది. తాజాగా మలయాళ చిత్రసీమలో మరోమారు క్యాస్టింగ్ కౌచ్ అంశం తెరమీదకు రావటంతో సౌత్ ఇండియా వ్యాప్తంగా మరలా ఈ విషయం ప్రాధాన్యతను సంతరించుకుని హాట్ టాపిక్‌గా మారింది.గతంలో ఓ నటిపై నాడు కారులో జరిగిన ఘటనపై కేరళ ప్రభుత్వంఅప్పట్లోనే విచారణకు ఓకమిటీని ఏర్పాటు చేయగా ఇప్పుడు అ కమిటీ నివేదిక ప్రహుత్వానికి వచ్చింది. దీంతో ఈ క్యాస్టింగ్ కౌచ్ అంశం వెలుగులోకి వచ్చి బాగా చర్చనీయాంశం అవుతుంది. తాజాగా ఇప్పుడు తమిళ నటి, బిగ్ బాస్ బ్యూటీ సనమ్ శెట్టి కోలీవుడ్‌లోనూ క్యస్టింగ్ కౌచ్ ఉందంటూ తీవ్ర ఆరోపణలు చేసింది. దర్శక నిర్మాతల నుంచి సమస్యలు ఎదురవుతున్నాయని ప్రెస్‌మీట్ పెట్టి మరీ వాపోయింది. టెక్నికల్‌గా సమాజం ఎంత మారినా, మహిళలు ఎన్ని ఉన్నత చదువులు చదివినా అన్ని రంగాల్లోనూ మహిళలకు వేధింపులు తప్పట్లేవన్నారు. ఇటీవలే మలయాళ పరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్‌పై జస్టిస్ హేమ కమిటీ ఇచ్చిన నివేదిక గురించి తెలిసి నేను షాకయ్యానని.. అక్కడ ఉన్న అదేవిధమైన పరిస్థితులు తమిళ చిత్ర పరిశ్రమలోనూ ఉన్నాయని పేర్కొంది. ఇక్కడ జరుగుతున్న అకృత్యాలను బయటపెట్టడానికి ఎవరూ ముందుకురారని.. నేనూ ఇలాంటి చేదు సంఘటనలు ఎదుర్కొన్నా అన్నారు. ఇలాంటి సందర్భాలు ఎదురైనప్పుడు.. ఎందుకు మాట్లాడారని చాలామంది అడుగుతున్నారన్నారు. దీంతో అప్పటి పరిస్థితుల రీత్యా కొన్నిసార్లు బయటకువచ్చి మాట్లాడలేక పోతున్నామని సనమ్ తెలిపింది. అయితే.. కొద్ది రోజుల క్రితం కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన అత్యాచారం, హత్య ఉదంతం అనంతరం సనమ్ షెట్టి తన సోషల్ మీడియా వేదికగా వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఓ వివాదాస్పద వీడియోను షేర్ చేసింది. మహాలక్ష్మి దేవి పూజను అందరూ జరుపుకుంటున్నామని.. కానీ మన మధ్య నడిచే దేవతలు అత్యాచారానికి, హత్యలకు గురవుతారని, ప్రాణాలు కాపాడే దేవదూత లాంటి ఓ డాక్టర్‌ను అనాగరికంగా హత్య చేస్తే.. కోల్‌కతాలో రీక్లెయిమ్ ది నైట్ అనే ఉద్యమాన్ని ప్రారంభించారు. నేను దానిని చెన్నైలో క్లెయిమ్ ది నైట్‌గా ప్రారంభించాలనుకుంటున్నా అన్నారు. ఈ నిరసనలో నాతో కలిసి బాధితురాలికి న్యాయం చేయడంలో సాయం చేయాలని కోరుతున్నానని శెట్టి ఈ సందర్భంగా తెలిపారు. అంతేకాక ఓ ఆడపిల్ల అనుమతి లేకుండా తాకడానికి ఎవరికీ అధికారం లేదన్నారు.

# అందమైన చూపు తిప్పనివ్వని ప్రతిబింబం!



'యే మేరీ లైఫ్ హై' టీవీ సిరీస్ తో ఉత్తరాది బుల్లితెర ప్రేక్షకులకు చేరువ అయిన ముద్దుగుమ్మ షామా సికిందర్. చాలా తక్కువ సమయంలోనే బుల్లి తెరపై స్టార్ గా మంచి గుర్తింపును సొంతం చేసుకుంది. ఆకట్టుకునే అందమైన రూపం ఉన్న షామా సికిందర్ వెండి తెర స్టార్ స్థాయి ఇమేజ్ ను తెచ్చుకోవడం జరిగింది. అప్పుడప్పుడు వెండి తెరపై కూడా సందడి చేయడం ద్వారా ఉత్తరాన మంచి పాపులారిటీ ఉన్న స్టార్స్ లో ఈమె ఒకరుగా నిలవడం జరిగింది. ఇప్పుడు సోషల్ మీడియా ద్వారా మొత్తం పాన్ ఇండియా స్థాయిలో తన అందమైన ఫోటోలతో కన్నుల విందు చేస్తుంది. ఎన్నో అవార్డులతో పాటు, గౌరవాలు, రివార్డులు దక్కించుకున్న షామా సికిందర్ పలు టీవీ షో ల్లో నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రల్లో కూడా నటించి నటిగా తనను తాను ప్రేక్షకులకు చూపించే ప్రయత్నం చేసింది. బుల్లి తెర ద్వారా ఎన్నో పాత్రల్లో కనిపించిన షామా సికిందర్ సినిమాల్లో నటించాలని భావించినా కూడా వచ్చిన ఆఫర్లు ఆమెను సక్సెస్ చేయలేక పోయాయి. అయినా కూడా ఆమె సోషల్ మీడియాలో ప్రస్తుతం స్టార్ ఇమేజ్ తో దూసుకు పోతుంది. ఆమె షేర్ చేసే ప్రతి ఫోటో కూడా లక్షల లైక్స్ ను సొంతం చేసుకుంటూ, మిలియన్ వ్యూస్ ను పొందుతూ ఉన్నాయి. తాజాగా సోషల్ మీడియా ద్వారా నాకు ఇష్టమైన ప్రతిబింబం తో చెక్ ఇన్ చేస్తున్నాను అంటూ కామెంట్ పెట్టి ఈ ఫోటోలను షేర్ చేసింది. అద్దంలో సెల్ఫీ తీసుకుంటూ ఇచ్చిన ఫోజ్ లు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ప్రతిబింబం అసలు రూపం కంటే ఇంకాస్త ఎక్కువ అందంగా ఉందని కొందరు కామెంట్స్ చేస్తే, వావ్ ఇంతటి అందం కేవలం ఈ అమ్మడికే సొంతం అన్నట్లుగా సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. ఇంతటి అందానికి సిల్వర్ స్క్రీన్ పై దక్కాల్సిన గుర్తింపు, పొందాల్సిన గౌరవం దక్కిందా అంటూ నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. 1998 లో ఫిరోజ్ ఖాన్ స్వీయ దర్శకత్వంలో నిర్మించిన హిందీ చిత్రం ప్రేమ్ అగ్గన్ తో 16 ఏళ్ల వయసు లో షామా సికిందర్ ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. ఆడిషన్స్ లో పాల్గొని ఫిరోజ్ ఖాన్ ను మెప్పించి అవకాశం దక్కించుకుంది. అప్పటి నుంచి షామా సికిందర్ సినీ కెరీర్ కొనసాగుతూ ఉంది. నాలుగు పదుల వయసు దాటిన తర్వాత కూడా సోషల్ మీడియాలో ఇలాంటి ఫోటోలను షేర్ చేయడం ద్వారా కుర్రకారు కూడా ఈమెకు అభిమానులుగా మారుతున్నారు. ఈమె మళ్లీ సినిమాలు, సిరీస్ లు చేయాలని కోరుకుంటున్న నెటిజన్స్ మరియు ఫ్యాన్స్ చాలా మంది ఉన్నారు.

# రాజకీయ లబ్ధి కోసమే రుణమాఫీ పై ధర్నాలు

## తండ్రి చాటు బిడ్డగా, మామ చాటు బిడ్డగా రాజకీయాల్లోకి రాలేదు



ఎమ్మెల్యే పదవికి వన్నె తెచ్చే విధంగా పనిచేస్తున్నానని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు..బుధవారం వేములవాడ పట్టణంలోని 27వ వార్డు కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి ప్రభుత్వ విప్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కార్యాలయాలు సమస్యల పరిష్కారానికి వేదికలుగా నిలవాలని అన్నారు. పార్టీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాలన్నారు. 10 సంవత్సరాల ప్రజా వ్యతిరేక నియంతృత్వ పాలనకు చరమగీతం పాడి ప్రజాపాలన కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే వస్తుంది అని ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి అవకాశం ఇచ్చారన్నారు. అన్ని గ్రామాల్లో ప్రజా సమస్యలపై అర్జీలు తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తూ ముందుకు పోతున్నాం.. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు పోతున్నాం అన్నారు. ఇప్పటికే గృహజ్యోతి కింద 200 వరకు ఉచిత కరెంట్ అందిస్తున్నాం, రైతులకు ఉచిత విద్యుత్ , ఆనాడు రైతులకు కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ కల్పించిందని గుర్తు చేశారు.. గతంలో రెండు లక్షల రాజు ఆరోగ్యశ్రీ ఏర్పాటు చేసింది కాంగ్రెస్ పార్టీ అని నేడు దాని 10 లక్షలకు పెంచామన్నారు. దేశ చరిత్రలోనే ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని రైతులందరికీ ఏక కాలంలో రుణమాఫీ చేశామన్నారు.. రెండు లక్షల రుణమాఫీకి చేసి రైతులందరికీ మళ్ళీ పాస్ పుస్తకాలు విడుదల అయ్యేలా చేశాం. జూలై 15 న రుణమాఫీ జీవో తీసుకువచ్చి కేవలం 27 రోజుల్లోనే దాదాపు 22.37 లక్షల మంది రైతుల కుటుంబాలకు దాదాపు రూ.18 వేల కోట్ల రుణమాఫీ నిధులు జమ చేయటం తెలంగాణ చరిత్రలో ఇదే మొదటిసారని అన్నారు.. ఇల్లు లేని పేదవారికి ఇల్లు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టబోతున్నమ్మన్నారు. అనాడు ధనిక రాష్ట్రమని చెప్పి అధికారంలోకి వచ్చాక రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి ఏకకాలంలో చేసిన దాఖలాలు లేవన్నారు.. మొదటి సారి 2014 లో వారు ఇచ్చినది 16 వేల కోట్లు మాత్రమే అని రెండోసారి అధికారంలోకి వచ్చినప్పుడు లక్షలు రుణమాఫీ చేస్తానని చెప్పి 2018,2019,2020, లో సున్నా మాఫీ చేశారని తర్వాత ఎలక్షన్ల ముందు 16 వేల కోట్లు అందులో రెండు లక్షల 26 వేల మంది రైతుల 1446 కోట్లు బ్యాంకు ఖాతాలు సరిగా లేవని చెప్తే ఆ మొద్దు ప్రభుత్వం తిరిగి రైతులకు ఇవ్వలేదన్నారు. లెక్కల ప్రకారం చూస్తే 23 వేల కోట్లు ఇవ్వాలి కానీ 11 వేల కోట్ల ఇచ్చి రైతులకు 8579 కోట్లు ఎగ్గొట్టిందన్నారు.. వారు 10 సంవత్సరాలలో మొత్తం రైతు రుణమాఫీ 27 వేల కోట్లు చేస్తే కేవలం ఎనిమిది నెలలోనే 31 వేల కోట్ల రైతు రుణమాఫీ చేశామన్నారు. దీన్ని చూసి ఓర్వలేక బిఆర్ఎస్ పార్టీ నాయకులు రోడ్లకి ధర్నా చేస్తున్నారు.. రోడ్లోకి ధర్నా చేస్తున్న నాయకులు రుణమాఫీ పొందారని సాటి రైతులే చెప్తున్నారు.. సాంకేతిక కారణాలతో ఆగిపోయిన రైతుల రుణమాఫీలను చేసే బాధ్యత మాదన్నారు.

# డయాలసిస్ కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

## – రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



మంథని, ఆగస్టు – 21: డయాలసిస్ కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఇన్ ఫేక్షన్ వచ్చే ప్రమాదం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉంటూ పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సూచించారు. బుధవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథని ఆసుపత్రిలో 5 పడకల డయాలసిస్ కేంద్రాన్ని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ప్రారంభించారు. ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రంలో అమర్చిన పరికరాలు, రోగులకు అందించే సేవలు తదితర వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మంథని ప్రాంతంలో డయాలసిస్ కేంద్రాన్ని మంజూరు చేసి ఏర్పాటుచేసిన రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం, సీఎంలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డయాలసిస్ కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇక్కడ పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా ఉండేలా వైద్యులు సంబంధిత అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని మంత్రి ఆదేశించారు. డయాలసిస్ కోసం ప్రజలు దూరప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా మంథనిలోనే అందుబాటులోకి రావడం చాలా సంతోషకరమని, అదేవిధంగా మహాదేవపూర్ ఆసుపత్రిలో కూడా ఐదు పడకల డయాలసిస్ కేంద్రం రోగులకు సేవలు అందిస్తుందని మంత్రి తెలిపారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా మన తెలంగాణలో సింగిల్ యూసెజ్ ఫిల్టర్ ద్వారా రోగులకు డయాలసిస్ సేవలు అందిస్తున్నామని అన్నారు. డయాలసిస్ సేవలు అందుకుంటున్న రోగుల సంఖ్య ఆధారంగా అవసరమైన పరికరాల స్టాక్ ముందస్తుగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. గుంజపడుగు గ్రామంలో వైరల్ జ్వరాల కేసులు అధికంగా ఉన్నాయని మంత్రి తెలుసుకున్నారు. గుంజపడుగు గ్రామంలో ప్రత్యేక హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయాలని ఇంటింటికి సర్వే చేపట్టి అవసరమైన పరీక్షలు నిర్వహించాలని మంత్రి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. ఎంపి గడ్డం వంశీ కృష్ణ మాట్లాడుతూ మంథని ప్రాంతంలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు కావడం చాలా సంతోషకరమని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో తన వంతు సంపూర్ణ సహకారం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ రమ, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, మంథని ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రుణమాఫీ అందలేదా




**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు రుణమాఫీ పథకంలో తలెత్తుతున్న సమస్యలను పరిష్కరిచేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తోంది. రుణమాఫీపై నిర్వహించే స్పెషల్ డ్రైవ్‌లో రైతుల సందేహాలను నివృత్తి చేయడంతో పాటు ఫిర్యాదులను పరిష్కరిస్తారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లోని వ్యవసాయ శాఖాధికారుల కార్యాలయాల్లో ఏవోలు వాఅన్న దాతలకు అందుబాటులో ఉంటారు. మండలంలో ఉన్న అన్ని బ్యాంకు శాఖలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు మండల వ్యవసాయ అధికారులే బాధ్యత వహిస్తారు.రైతుల నునంచి ఫిర్యాదులను తీసుకుని వాటిని క్రాప్ లోన్ వీవర్స్ పోర్టల్‌లో ఉన్న సమాచారంతో సరిపోలుస్తారు. అందులో ఉన్న వివరాలను రైతులకు అందచేస్తారు. దీని ద్వారా రైతుకు ఎందుకు రుణమాఫీ కాలేదో తెలిసిపోతుంది. సాంకేతిక కారణాలు కూడా తెలిసిపోతాయి.రైతులు ఎప్పుడు, ఎంత లోన్ తీసుకున్నారు, ఏ బ్యాంకు బ్రాం చిలో తీసుకున్నారనే వివరాలు అందులో ఉంటాయి. రైతు ఆధార్ కార్డు వివరాలు తప్పుగా ఉంటే రైతుల నుంచి ఆధార్ కార్డులను తీసుకుంటారు. వాటిని ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేస్తారు. ప్రత్యామ్నాయ గుర్తింపు పత్రాలైన ఓటరు కార్డు, వాహన లైసెన్స్, రైతు రేషన్ కార్డు వంటివి కూడా అప్లోడ్ చేస్తారు.కుటుంబానికి ప్రత్యేకంగా రేషన్ కార్డు లేకపోతే రైతు కుటుంబం ఆధార్ కార్డులు తీసుకుంటారు. రైతుకు పాస్‌బుక్ లేకపోతే పట్టాదారు పాసుపుస్తకం వచ్చినా అప్లోడ్ చేయాలి. ఆధార్ కార్డులో ఉన్న పేరు, బ్యాంకు లోన్ ఖాతాలో ఉన్న పేరు ఒకేలా ఉండేలా చూసుకోవాలి. సవరణలు ఉంటే చేయాల్సి ఉంటుంది. రుణం తీసుకున్న వారి ఆధార్ కార్డును పోర్టల్లో నమోదు చేయాల్సి ఉంటుంది. అసలు, వడ్డీ మొత్తంతో సరిపోలకపోతే రైతు నుంచి దరఖాస్తును తీసుకుని వివరాలను నమోదు చేయాలి. వీటి నిర్ధారణ కోసం ఆ వివరాలను బ్యాంకులకు పంపుతారు. రుణమాఫీ నిలిచిపోవడానికి కారణాలు ఇలా?.దరఖాస్తు తలెత్తే సమస్యలకు వ్యవసాయ శాఖ పలు పరిష్కారాలను సూచించింది.జీ. మీరు తీసుకున్న రుణ వివరాలు మరియు లావా దేవీల పత్రంఎ. 2 లక్షల పైన ఉన్న రుణ మొత్తం జమ చేసిన పత్రం

జీ. మీ కుటుంబ సభ్యుల ఆధార్ నంబర్ నకలుఎ. బ్యాంకు రుణ అకౌంట్ నకలుఇ. మీకు సంబంధించిన ధృవీకరణ పత్రం అయిన ఓటర్ ఐడి లేదా పాన్ కార్డు లేదా ఏదైనా సంబంధిత పత్రం3.నో డేటా ఫౌండ్‌జీ.కుటుంబ సభ్యులు అయిన భార్య భర్త మరియు పిల్లల ఆధార్ జిరాక్స్ కాపీలుఎ. సంబంధిత బ్యాంక్ అకౌంట్ యొక్క మొదటి పేజీ మరియు జరిపిన లావాదేవీలు 12-12-2018 నుండి 11-12-20234. రెమిటెడ్‌జీ. బ్యాంకు రుణ అకౌంట్ మరియు ఆధార్ నకలు5. ఆధార్ లోని పేరు మరియు రుణ ఖాతా లోని పేరు వేరుగా ఉన్నదిజీ.బ్యాంక్ అకౌంట్ మొదటి పేజీ, ఆధార్ కార్డు మరియు దానికి అనుగుణంగా పేరు ఉన్న ఓటర్ గుర్తింపు కార్డు కానీ పాన్ కార్డు కాని మరియు వేరే ధృవ పత్రాలు జత చేయాల్సి ఉంటుంది.6. కుటుంబ సభ్యులను నిర్ధారణ చేయవలసి వుందిజీ. కుటుంబం అనగా భార్య భర్త మరియు పిల్లల కు సంబంధించి ఆధార్ కార్డులుఎ. బ్యాంకు రుణ అకౌంట్ మొదటి పేజీఇ. ఏదైనా ప్రభుత్వ ఉద్యోగం చేసి పదవి విరమణ చేసి వుంటే సంబంధించిన వివరాలు7. కుటుంబ సభ్యుల నిర్ధారణ చేయ వలసి ఉన్నది ఆధార్ లోని పేరు మరియు రుణ ఖాతా లోని పేరు వేరుగా ఉన్నదిజీ. కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు నకలుఎ. రుణ ఖాతా మొదటి పేజీ మరియు బ్యాంకు అకౌంట్ నందు ఉన్న పేరు కు సంబంధించిన ఓటర్ ఐడి లేదా పాన్ కార్డు లేదా ఏదైనా గుర్తింపు కార్డు నకలు8. కుటుంబ సభ్యుల నిర్ధారణ చేయవలసి ఉన్నది మరియు కుటుంబం లో మినహాయింపు లేని ప్రభుత్వ ఉద్యోగి ఉన్నారుజీ. కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులుఎ. కుటుంబం నందు ప్రభుత్వ ఉద్యోగి వివరాలు మరియు రుణ మాఫీ బ్యాంకు అకౌంట్9. కుటుంబ సభ్యులను నిర్ధారణ చేయ వలసి ఉన్నది, కుటుంబంలో సర్వీసు పించన్ దారు ఉన్నారు.

# జాతీయ రహదారుల భూ సేకరణ త్వరితగతిన పూర్తి - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



పెద్దపల్లి, ఆగస్టు-21: రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్ తో కలిసి జాతీయ రహదారుల భూ సేకరణ పై మంచిర్యాల, వరంగల్, హనుమకొండ ,పెద్దపల్లి ,రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్ , ఖమ్మం జిల్లాల కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, రాష్ట్రంలో చేపట్టిన జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి సదరు భూమిని జాతీయ రహదారుల అథారిటీ అప్పగించాలని సీఎస్ ఆదేశించారు. మంచిర్యాల వరంగల్ గ్రీన్ ఫీల్డ్ 4 లైన్ల రహదారి నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని, ఆర్బిట్రేషన్ క్రింద వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ లు త్వరితగతిన పూర్తి చేసి రైతులకు చెల్లింపులు చేయాలని సీఎస్ సూచించారు. భూ సేకరణ రైతులకు ఆర్బిట్రేషన్ ద్వారా మెరుగైన పరిహారం అందించి , భూములను త్వరగా జాతీయ రహదారి అథారిటీ బదలాయించాలని అన్నారు. ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి హనుమా నాయక్, తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి:: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా




ముస్తాబాద్, ఆగస్టు 21 : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనీ, దవాఖానకు వచ్చే రోగులకు సంబంధించిన అన్ని వైద్య పరీక్షలు.. వైద్యం ఇక్కడే అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ముస్తాబాద్ మండలం పోత్గల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ( పీహెచ్ సీ)ను బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రక్త పరీక్షలు చేసే ల్యాబ్, ఫార్మసీ, వాక్సినేషన్ రూం, ఓపీ చెక్ చేసే గదిని, ఓపీ రిజిస్టర్ ను పరిశీలించి, రోజు ఎంత మంది రోగులు హాస్పిటల్ కు వస్తున్నారో డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదము ఉందని, వైద్యులు, సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అన్ని రకాల సీజనల్ జ్వరాలకు సంబంధించిన రక్తం పరీక్షలు ఇక్కడే చేయాలని, కావాల్సిన కిట్లు, పరికరాలు అందజేస్తామని తెలిపారు. కుక్క, కోతి దాడులతో వచ్చే వారి వివరాలు ఎప్పటికప్పుడు పంపించాలని ఆదేశించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. ఇంకా ఏమైనా అవసరం ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గూడెంలోని ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఓపీ రిజిస్టర్ తనిఖీ చేసి, రోజు ఎందరు రోగులు వస్తున్నారని సీజనల్ వ్యాధుల వ్యాప్తి పై అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచి సమీపంలోని అంగన్వాడీ కేంద్రానికి చేరుకొని, పిల్లల హాజరు రిజిస్టర్ ను, వారికి అందిస్తున్న ఆహార పదార్థాలు పరిశీలించారు. ఇక్కడ పోత్గల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు గీతాంజలి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎండీఏలో కొత్త జోన్లు




**హైదరాబాద్ :** హైదరాబాద్ మహానగరం శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రపంచ నగరాలతో పోటీపడుతూ దూసుకువెళ్లుతోంది. సీఎం రేవంత్‌రెడ్డి సైతం తన పోటీ పక్క రాష్ట్రాలతో కాదని, ప్రపంచంతోనే పోటీ పడుతున్నట్లు స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ విస్తరణ, అభివృద్ధిపై కాంగ్రెస్ సర్కార్ ప్రత్యేక ఫోకస్ పెట్టింది. భవిష్యత్ అవసరాలు, పరిపాలన దృష్ట్యా నగరాన్ని విస్తరించాలని భావిస్తోంది. హెచ్ఎండీఏలో కొత్త జోన్లను ఏర్పాటు చేసింది. గతంలో నాలుగు జోన్లు ఉండగా ఇప్పుడు వాటిని ఆరుకు పెంచింది.ప్రస్తుతం ఏడు జిల్లాల పరిధిలో హెచ్ఎండీఏ ప్రాంతం 7,200 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉండగా, త్వరలోనే రిజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) మొత్తం హెచ్ఎండీఏ పరిధిలోకి తెచ్చేందుకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేస్తోంది. హెచ్ఎండీఏలో గతంలో నాలుగు జోన్‌లు ఉండగా, నగరవాసులకు సేవలు అందించే విషయంలో ఇబ్బందులు తలేత్తేవి. తగినంత సిబ్బంది కూడా లేకపోవడంతో అప్లికేషన్ల పరిశీలనలో తీవ్ర జాప్యం చోటు చేసుకునేది. తాజాగా జోన్లను విభజించడంతో పాటు అదనపు సిబ్బంది నియామకానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. శంషాబాద్, ఘట్‌కేసర్ జోన్లను యథాతథంగా ఉంచి, శంకర్‌పల్లి, మేడ్చల్ జోన్లను రెండేసి జోన్లుగా విభజించనున్నారు.ప్లానింగ్ ప్రక్షాళన..ప్లానింగ్ విభాగాన్ని ప్రక్షాళ చేసేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఏళ్ల తరబడి ఒకే చోట ఉన్న అధికారులను బదిలీ చేస్తూ గతవారం ఉత్తర్వులు జారీ చేసింది. నాలుగేళ్లు అంతకు మించి ఉన్న వారిని బదిలీ చేశారు. డిప్యూటేషన్లపై ఉన్న వారికి స్థాన చలనం కల్పించారు. కొత్తగా ఏర్పడిన మేడ్చల్ జోన్-1 ప్లానింగ్ అధికారిగా గోపిక రమ్య, మేడ్చల్ జోన్-2 ప్లానింగ్ అధికారిగా కే.శాలినిని నియమించగా, మేడ్చల్ చీఫ్ ప్లానింగ్ అధికారిగా పనిచేసిన యశ్వంత్ రావును ఘట్‌కేసర్ జోన్‌కు బదిలీ చేశారు. శంకర్‌పల్లి జోన్ పీవో యాదగిరిరావును మాస్టర్ ప్లాన్ యూనిట్‌కు బదిలీచేశారు.



# జన్వాడ ఫాంహౌస్.. రేపటి వరకు నిర్మాణాలు కూల్చొద్దన్న కోర్టు

హైదరాబాద్ ఆగస్టు 21 తెలంగాణ నుండి ఫోకస్ ప్రతినిధి : జన్వాడ ఫాంహౌస్.. గురువారం వరకు నిర్మాణాలు కూల్చొద్దన్న కోర్టు హైదరాబాద్ జన్వాడ ఫాంహౌస్ లోని నిర్మాణాలను రేపటి వరకు కూల్చొద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. ఈ కేసు విచారణను మధ్యాహ్నం 2.15 గంటలకు వాయిదా వేసింది. హైడ్రాకు ఉన్న లీగల్ స్టేటస్ వివరిస్తామని ప్రభుత్వం తరపు లాయర్ కోర్టుకు తెలిపారు. లీగల్ స్టేటస్ వివరాలు వెల్లడించకుంటే విచారణ రేపటికి వాయిదా వేస్తామని కోర్టు తెలిపింది.

# విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది



జగిత్యాల ఆగస్టు 21 తెలంగాణ నుండి ఫోకస్ ప్రతినిధి : జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో శ్రీ లక్ష్మీదేవి, విశ్వక్సేన, ఆంజనేయ నూతన ఉపాలయాల, ద్వారపాలక, రాజగోపుర శిఖర మరియు విమాన వెంకటేశ్వర స్వామివారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆలయ అర్చకులు మంగళ వాయిద్యాలు, బాజాభజంత్రీలు, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.. ప్రభుత్వ విప్ స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

Edited, Printed, Published and Owned by B. Narsingh, Printed at Vijetha Graphics & Offset Printers, H.No. 19-6-109, Godavarkhani,Karimnagar, Telangana State.
Published at H.No. 15-4-76/4, Jawaharnagar, Godavarikhani, Karimnagar, Telangana State,. Editor B. Narsingh, Email : kranthi995@gmail.com, tnfocus5@gmail.com
Website : telangananundifocus.com Cell : 7995282199, 9959954795.